సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14 వెల: ₹ 5.50
సంపుటి: 16 సంచిక: 350
సోమవారం 11-3-2024
SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు పాడిపంటలతో పులకించాలి'

సాత్విక్-చిరాగ్ జోడీదే టైటిల్



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత జోడీ పురుషుల డబుల్స్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. పారిస్‌లో ఆదివారం జరిగిన ఫైనల్లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం 21-11, 21-17తో లీ జె హుయ్-పోసువాన్ యాంగ్ (చైనీస్ తైపీ) జంటపై గెలిచింది. -12లో



తృణమూల్ ఒంటరి పోరు

పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు అధికార తృణమూల్ కాంగ్రెస్ ఆదివారం తమ అభ్యర్థులను ప్రకటించింది.
వివరాలు 6లో ▸



నేను డిఫరెంట్

తాను భిన్నమైన వ్యక్తినని... సాధారణ రాజకీయ నాయకుల్లా హామీలిచ్చి అమలు చేయకుండా తప్పించుకోనని మోదీ అన్నారు.
వివరాలు 6లో ▸



15కల్లా ఈసీల నియామకం!

కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీగా ఉన్న 2 కమిషనర్ పోస్టులను ఈ నెల 15 నాటికి భర్తీ చేయొచ్చని అధికార వర్గాలు చెప్పాయి.
వివరాలు 6లో ▸



హస్త లా విస్తా.. బేబీ!

46 ఏళ్ల ప్రస్థానంలో 2,440 కోట్ల కి.మీ. దూరం ప్రయాణించిన అమెరికా వ్యోమనౌక వోయేజర్-1 అవసాన దశకు చేరుకుంది.
వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుపై క్రిమినల్ కేసు



అక్రమ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై సస్పెండైన ఎస్ఐబీ మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావుపై హైదరాబాద్‌లోని పంజగుట్ట పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు.
- వివరాలు 5లో▶

షరతులు నచ్చితేనే రుణం



రుణ దరఖాస్తుదారులకు షరతులు, నియమ, నిబంధనలు, ఫీజుల గురించి తెలియజేసే కీ ఫ్యాక్ట్ స్టేట్‌మెంట్‌ను తప్పకుండా అందించాలని ఆర్‌బీఐ తన నియంత్రణ పరిధిలోని అన్ని ఆర్థిక సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది.
- వివరాలు 13లో▶

బీజేపీలోకి బీఆర్ఎస్ మాజీ ఎంపీలు నగేశ్, సీతారాంనాయక్



బీజేపీలోకి బీఆర్ఎస్ మాజీ ఎంపీలు గొడెం నగేశ్, సీతారాం నాయక్‌లు ఢిల్లీలో తరుణ్ చుగ్ సమక్షంలో చేరారు. వారితోపాటు జలగం వెంకటరావు, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, గోమత శ్రీనివాసులు కూడా పార్టీలో చేరారు.
- వివరాలు 5లో▶

14న వైఎస్సార్‌సీపీలో చేరుతున్నా: ముద్రగడ



ఏపీ సీఎం జగన్ ఆహ్వానం మేరకు 14న వైఎస్సార్‌సీపీలో చేరుతున్నానని కాపు రిజర్వేషన్ ఉద్యమ పోరాట సమితి నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రకటించారు.
- వివరాలు 10లో▶



బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల సమీపంలో జరిగిన సిద్ధం సభకు తరలివచ్చిన అశేష జనసందోహంలో ఓ భాగం



ఓటును సంధించండి

మేదరమెట్ల సిద్ధం సభలో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- జమ్మిచెట్టుపై దాచిన ఈ అస్త్రాన్ని బయటకు తీయండి.. పేదల అభ్యున్నతికి అడ్డు పడుతున్న పెత్తందారులపై ప్రయోగించండి
- చంద్రబాబు సైకిల్‌కు తుప్పు పట్టింది.. దాన్ని తోయడానికి వేరే పార్టీలు కావాలి
- త్వరలో మేనిఫెస్టో.. చేయగలిగిందే చెప్తాం
- మీ బిడ్డ మాట ఇచ్చాడంటే చేస్తాడంతే
- ప్రతి గడప నుంచి స్టార్ క్యాంపైనర్లు బయటకు రావాలని పిలుపు

10లో

రాజకీయ కుంభమేళా!

సార్వత్రిక ఎన్నికలకు ముందే వైఎస్సార్‌సీపీ సునామీ

- మేదరమెట్ల సభకు దక్షిణ కోస్తాలో 44 నియోజకవర్గాల నుంచి పోటెత్తిన జనప్రవాహం
- భీమిలి, దెందులూరు, రాప్తాడుకు మించి 4వ సభ విజయవంతం కావడంపై శ్రేణుల్లో జోష్

10లో

'ధరణి' పరిష్కారం పేపర్‌పైనే!

పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్‌లో కొత్త ట్విస్ట్

- 76 వేలకుపైగా దరఖాస్తులను పరిష్కరించామన్న ప్రభుత్వం
- ఆన్‌లైన్‌లో మాత్రం అప్‌డేట్ కాని వివరాలు
- అధీకృత లాగిన్‌లు ఇవ్వని పోర్టల్ నిర్వహణ కంపెనీ
- ప్రస్తుతం కలెక్టర్ల చేతిలో మాత్రమే అప్‌డేట్ చేసే అవకాశం.. అక్కడి నుంచే అన్ని దరఖాస్తుల పరిష్కార వివరాలు నమోదు చేయలేని పరిస్థితి
- ఇంకా పరిష్కరించాల్సిన పెండింగ్ దరఖాస్తులు భారీగానే..
- ఈనెల 1 నుంచి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ ఉద్దేశం నెరవేరలేదనే అభిప్రాయాలు..
- అసలు ముఖ్య అధికారి అభ్యంతరం చెప్పినా స్పెషల్ డ్రైవ్ చేపట్టిన సర్కారు?



సాక్షి, హైదరాబాద్: ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ భూముల సమస్యలకు పరిష్కారం కాగితాలకే పరిమితం అవుతోంది. ఈ నెల 1 నుంచి 9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్‌లో 76 వేలకుపైగా దరఖాస్తులను పరిష్కరించినట్టు ప్రభుత్వం చెప్తున్నా.. ఆ వివరాలేవీ పోర్టల్‌లో అప్‌డేట్ కాలేదు. అంతే కాదు పోర్టల్‌లోని సమస్యలన్నీ పరిష్కరిస్తామంటూ పెట్టుకున్న గడువు కూడా ముగిసింది. అయినా ఇంకా పెద్ద సంఖ్యలో పెండింగ్ దరఖాస్తులు మిగిలిపోయాయి. దీనితో డ్రైవ్‌ను పొడిగించాలని ప్రభుత్వం భావిస్తున్నా క్షేత్రస్థాయి అధికారుల్లో మాత్రం గందరగోళం కనిపిస్తోంది. ధరణి పోర్టల్‌ను నిర్వహిస్తున్న ప్రైవేట్ కంపెనీ అవసరమైన లాగిన్‌లు ఇవ్వకపోవడంతోనే దరఖాస్తుల పరిష్కార వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేకపోతున్నట్టు రెవెన్యూ వర్గాలు చెప్తున్నాయి. దీనితో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ధరణి' స్పెషల్ డ్రైవ్
మిగతా 5వ పేజీలో ▶



డీఏపై కేబినెట్‌లో నిర్ణయం
ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో భేటీలో సీఎం రేవంత్ 2లో

ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్



యాదాద్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ముస్తాబవుతున్న ఆలయ ముఖ మండపం 3లో

మా అయ్య పేరు కేసీఆర్.. తెలంగాణ జాతి పిత



- నీ లెక్క రాంగ్ రూట్లో రాలేదు.. ఉద్యమం నుంచి ఎదిగి వచ్చిన
- రాహుల్ అయ్య, అవ్వ పేర్లు చెప్పుకుని రాలేదా?
- మీ మంత్రుల్లో చాలా మంది ఎట్ల వచ్చింద్రు.. దమ్ముంటే ఎన్నికల కోడ్ రాకముందే రుణమాఫీ చేయి
- వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించు
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్

2లో

ఎస్‌హెచ్‌జీ మహిళలకు రూ.5 లక్షల బీమా!

వడ్డీ లేని రుణాలు పునః ప్రారంభించనున్న ప్రభుత్వం

- స్వయం సహాయక సంఘాల మహిళలు మరణిస్తే వారి రుణాలు మాఫీ
- మహిళల కోసం ప్రతి నియోజకవర్గంలో ఓ మినీ ఇండస్ట్రియల్ పార్క్
- స్కూల్, పోలీస్ యూనిఫామ్‌లు కుట్టే బాధ్యత మహిళా గ్రూపులకే
- ప్రభుత్వ బడుల్లోని బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్కిన్ల పంపిణీ
- 12న మంత్రివర్గ భేటీలో తుది నిర్ణయం
- సాయంత్రం పరేడ్ గ్రౌండ్‌లో లక్ష మంది మహిళలతో సభ
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించనున్న సీఎం రేవంత్‌రెడ్డి!

సాక్షి, హైదరాబాద్: ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) కింద స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలకు రూ.5 లక్షల జీవిత బీమా సదుపాయం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. అలాగే ఎస్‌హెచ్‌జీ మహిళలు మరణిస్తే వారికి సంబంధించిన రుణాలను సైతం మాఫీ చేయనుంది. మరణించిన ఎస్‌హెచ్‌జీ మహిళలకు సంబంధించిన రుణ బకాయిలను ప్రస్తుతం వారి కుటుంబ సభ్యుల నుంచి వసూలు చేస్తున్నారు. కానీ ఇకపై ఆ బకాయిలను పూర్తిగా మాఫీ చేయనున్నారు. ఎస్‌హెచ్‌జీ మహిళలను పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో ప్రోత్సహించడానికి ఐకేపీ ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఓ మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లు, పోలీసుల యూనిఫామ్‌లను కుట్టే బాధ్యతను సైతం ఎస్‌హెచ్‌జీ మహిళలకే అప్పగించనుంది. వీరి ద్వారానే ప్రభుత్వ బడుల్లోని బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్కిన్లను పంపిణీ చేయించాలని
మిగతా 2వ పేజీలో ▶

ఇంతేసంగతులు



అన్నీ వదులుకోవడానికి సిద్ధపడే మనతో పొత్తు పెట్టుకున్నార్సార్!

భార్యను చంపి.. చెత్త డబ్బాలో పెట్టి

ఆస్ట్రేలియాలో హైదరాబాదీ దారుణం

- కొడుకును నగరంలో వదిలి వెళ్లిన నిందితుడు.. విక్టోరియా పోలీసులకు లొంగిపోయిన వైనం
- మృతురాలి స్వస్థలం ఏఎస్‌రావు నగర్



హైదరాబాద్‌కు చెందిన వివాహిత శ్వేత ఆస్ట్రేలియాలో దారుణ హత్యకు గురైంది. పాయింట్ కుక్ ప్రాంతంలోని మిర్కా వేలో ఇటీవల ఈ దారుణం చోటు చేసుకుంది. విక్టోరియా బిక్లీలోని కచ్చా రోడ్డు పక్కన చెత్త డబ్బాలో ఉన్న మృత దేహాన్ని విక్టోరియా పోలీసులు గుర్తించారు. తర్వాత హతురాలి భర్తే వచ్చి లొంగిపోవడంతో అతన్ని అరెస్టు చేశారు.
- వివరాలు 5లో

12కిపైగా స్థానాలు మనవే

పార్టీ నుంచి వెళ్లే వారి కోసం ఆందోళన వద్దు: కేసీఆర్

నలభై ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో చూశా

రాష్ట్రానికి నష్టం జరిగేలా కాంగ్రెస్ నేతలు తప్పులు చేస్తున్నారు

జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ నేతలతో భేటీ



సాక్షి, హైదరాబాద్: త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ డజనుకు పైగా స్థానాల్లో పైచేయి సాధిస్తుందని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోలిస్తే బీఆర్ఎస్ మెరుగైన ఓట్లు సాధిస్తుందని, ఓట్ల శాతం కూడా చాలా మెరుగవుతుందన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో ఆదివారం జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. క్షేత్ర స్థాయిలో పార్టీ పట్ల ఉన్న సానుకూలతను ఓట్ల రూపంలో మలుచుకునేందుకు పార్టీ నేతలు, కేడర్ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

రాష్ట్రంలో పాలన ముందుకు సాగడం లేదు

'కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వంద రోజులు కావస్తున్నా పాలన ముందుకు
మిగతా 2వ పేజీలో ▶

ఇందిరమ్మ ఇళ్లకు నేడే శ్రీకారం

భద్రాచలంలో పథకం ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే రూ.5 లక్షల సాయం



సాక్షి, హైదరాబాద్, సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా.. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. భద్రాచలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ మైదానంలో సోమవారం మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద సొంత జాగా ఉన్న వారు ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షల ఆర్థిక సాయం, ఇళ్లు లేని నిరుపేదలకు స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ప్రజాపాలనలో దరఖాస్తులు నమోదు చేసుకున్న అర్హు లందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయను న్నారు. దశలవారీగా రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సొంత జాగాలో ఇళ్లు కట్టుకునే వారి కోసం వివిధ రకాల
మిగతా 5వ పేజీలో ▶

క్లుప్తంగా...

కాంగ్రెస్ వచ్చింది.. కరువొచ్చింది

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: 'కాంగ్రెస్ పార్టీ వచ్చింది.. కరువొచ్చింది'అని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మార్పు కోరి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి మూడు నెలలవుతోందని, మూడు నెలలనేది తక్కువ కాలం కాదని, ప్రజలు కోరుకున్న మార్పు రాకపోగా, రాష్ట్రం తిరోగమనంలో వెళుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లున్నా రైతులకు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల కావడం లేదన్నారు. కర్ణాటకలో ఎగువన నీళ్లుండీ, అక్కడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నా.. కిందకి నీళ్లు కావాలని కూడా అడగడంలేదని చెప్పారు. మేడిగడ్డ ప్రాజెక్టు కొట్టుకుపోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన బీఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. కాగా, రెండు రోజుల్లో నల్లగొండ, భువనగిరి ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.

మన్నె జీవన్‌రెడ్డికి బీఫారం

టీపీసీసీ చీఫ్ హోదాలో అందజేసిన సీఎం రేవంత్



సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న మన్నె జీవన్‌రెడ్డికి ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో పార్టీ తరఫున బీఫారం అందజేశారు. టీపీసీసీ చీఫ్ హోదాలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ బీఫారం అందించారు.

తెలంగాణ మట్టిబిడ్డను

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత ఈటల



సాక్షి, హైదరాబాద్: తాను ఒక కులానికో, ప్రాంతానికో, మతానికో సంబంధించిన వాడిని కాదని, తెలంగాణ మట్టిబిడ్డనని బీజేపీ జాతీయకార్యవర్గసభ్యుడు, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. 22 ఏళ్ల కాలంలో తెలంగాణ బిడ్డగా, రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. మల్కాజిగిరికి ఈటల రాజేందర్‌కు సంబంధం ఏమిటి అని సీఎం రేవంత్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై ఈటల ఆదివారం ఓ ప్రకటనలో స్పందించారు. రాష్ట్ర తొలి ఆర్థిక మంత్రిగా తాను నేడు ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమిటో, ఏం కాగలదో చెప్పగలనన్నారు. అధికారంలోకి వచ్చిన 3 నెలలకే ఎవరి మీదా విమర్శ చేయకూడదు కాబట్టి ఎవరినీ విమర్శించడంలేదని చెప్పారు. సంకుచితంగా ఉండేవారు నాయకులు కారని, రాజకీయ నేతలు ఉన్నతంగా ఉండాలని హిత బోధ చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలై ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు.

బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తుకు మాయావతి ఓకే

త్వరలోనే సీట్ల పంపిణీపై ప్రకటన: ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు తమ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి అనుమతిచ్చారని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆదివారం ఆయన పోస్ట్ చేశారు. ఈ మేరకు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని తేల్చి చెప్పారు. సీట్ల పంపిణీ పై త్వరలోనే ప్రకటన ఉంటుందని వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో జరిగే తదుపరి చర్చలకు బీఎస్పీ జాతీయ కమిటీ పక్షాన రాజ్యసభ సభ్యుడు, కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్ బెహన్‌జీ వస్తారన్నారు.

నారీశక్తిని నిరూపించాలి: డీకే అరుణ



సాక్షి, హైదరాబాద్: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని అఖండ మెజారిటీతో గెలిపించడం ద్వారా నారీశక్తిని నిరూపించాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మహిళలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బీజేపీ కార్యాలయంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో అరుణ మాట్లాడారు. మళ్లీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, తెలంగాణ బీజేపీ 12 ఎంపీ సీట్లు గెలుచుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. శిల్పారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 25లోగా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం మహిళలకు చేకూర్చిన ప్రయోజనాలను ప్రజంటేషన్ ద్వారా వివరిస్తామన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ చూపిన మహిళలను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

డీఏపై కేబినెట్‌లో నిర్ణయం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

- ఉద్యోగులకు సంబంధించిన ఇతర నిర్ణయాలపై కూడా..
- గవర్నర్‌తో మాట్లాడి కోదండరాంను మండలికి పంపిస్తాం
- ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సీఎం సమావేశం



సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, కోదండరాం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం (డీఏ) మంజూరుతో పాటు ఇతర అంశాలపై ఈ నెల 12న జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం ఉద్యోగ సంఘాలపై కక్ష గట్టి రద్దు చేస్తే, ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్నే రద్దు చేశారని ఎద్దేవా చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల వారీగా ఉద్యోగ సంఘాలు ఉండాల్సిందేనని, మంత్రివర్గ ఉప సంఘం శాఖల వారీగా సంఘాలతో సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ)లో ఆదివారం సాయంత్రం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

కొనసాగింపుపై త్వరలో నిర్ణయం

గత పదేళ్లుగా తమ సమస్యలను చెప్పుకోవడానికి ఉద్యోగులకు అవకాశం లభించలేదని, వారి ఆవేదన వినేవారు లేక ఇబ్బందులు పడ్డారని సీఎం అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే ఉద్దేశంతోనే తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చామని, ఆ మేరకు ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. ఇన్నాళ్లూ ఉద్యోగ సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా కేసీఆర్ కుటుంబ సభ్యులే వ్యవహరించారని విమర్శించారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న 1100 మంది రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గవర్నర్‌ను సంప్రదించి ప్రొఫెసర్ కోదండరాంను శాసనమండలికి పంపుతామని, ఆయన ఎమ్మెల్సీగా ఉంటే మండలికి గౌరవమన్నారు.

బడులు, కళాశాలలకు ఉచిత విద్యుత్!

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా బాధ్యత ప్రభుత్వానిదేనని, దీనిపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఉద్యోగుల తరఫున ప్రాతినిధ్యం ఉండాలన్నారు.

తెలంగాణ బాపు జయశంకరే..

తెలంగాణ రాష్ట్రాన్ని ఏ రాజకీయ పార్టీ తామే సాధించామని చెప్పుకున్నా అది అసంబద్ధమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామని కేసీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడతారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి రక్తం చిందలేదేమో కానీ, తెలంగాణ కోసం కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి వారు రక్తాన్ని చిందించారని, శ్రీకాంతాచారి లాంటి వారు మాంసపు ముద్దలయ్యారని తెలిపారు. తెలంగాణ బాపు తానే అని కేసీఆర్ చెప్పుకుంటున్నారని, అలా చెప్పుకోవడానికి కనీస పోలిక ఉండాలని విమర్శించారు. తెలంగాణ బాపు సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకరే అని, తెలంగాణ ఆత్మను గౌరవించకపోతే సమాజం మనల్ని క్షమించదని అన్నారు. రోజుకు 18 గంటలు పని చేస్తూ పాలనను గాడిలో పెడుతున్నామని, తాము పదేళ్లు అధికారంలో ఉండటం ఖాయమని సీఎం అన్నారు.

మా అయ్య పేరు కేసీఆర్.. తెలంగాణ జాతి పిత

నీ లెక్క రాంగ్ రూట్లో రాలేదు.. ఉద్యమం నుంచి ఎదిగి వచ్చిన

- రాహుల్ గాంధీ అయ్య, అవ్వ పేర్లు చెప్పుకుని రాలేదా?
- మీ మంత్రుల్లో చాలామంది ఎట్ల వచ్చిండ్రు
- దమ్ముంటే ఎన్నికల కోడ్ రాకముందే రుణమాఫీ చేయి
- చిల్లర మాటలు బంద్‌జేసి పాలన మీద దృష్టి పెట్టు
- వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించు
- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- రేవంత్ సగం కాంగ్రెస్, సగం బీజేపీ మనిషి అని ధ్వజం

సాక్షి, కామారెడ్డి, సిరిసిల్ల: ''అయ్య పేరు చెప్పుకుని రాలేదంటూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుండు. అవ్.. మా అయ్య పేరు కేసీఆర్. కొట్లాడి రాష్ట్రం తెచ్చిన తెలంగాణ జాతిపిత'' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు వ్యాఖ్యానించారు. ''రాహుల్ గాంధీ అయ్య, అవ్వ పేర్లు చెప్పుకుని రాలేదా? నీ పక్కన ఉన్న శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కలు ఎట్ల వచ్చిండ్రు'' అంటూ ప్రశ్నించారు. ''నేను నీలెక్క పార్టీలు మారి, ఆంధ్రోళ్ల బూట్లు నాకి, రాంగ్‌రూట్లో రాలేదు. నేను ఉద్యమంల నుంచి ఎదిగి వచ్చినోన్ని. ఐదుసార్లు సిరిసిల్ల ప్రజలు గెలిపించిండ్రు'' అని చెప్పుకొచ్చారు. ఆదివారం కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాల్లో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మూడు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనకు ఇంకో వారం గడిస్తే వంద రోజులవుతుందని, అప్పుడు ఆయన భరతం పట్టేందుకు కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్న రైతులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

కోడ్ పేరుతో తప్పించుకుంటే ఊరుకోం

సీఎం రేవంత్‌రెడ్డి మోసాల్లో దిట్ట అని కేటీఆర్ విమర్శించారు. డిసెంబర్ 9న రూ.2 లక్షలలోపు రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పాడన్నారు.



కామారెడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

వరికి క్వింటాలుకు రూ.5 వందల బోనస్ ఇస్తానన్నది కూడా రేవంత్‌రెడ్డియేనన్నారు. మహిళలకు రూ.2,500 ఇస్తానని, పింఛన్ రూ.4 వేలకు పెంచుతానని, కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల కోడ్ రాకముందే జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కోడ్ పేరుతో తప్పించుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బుడ్డర ఖాన్, చిల్లర మాటలు బంద్‌జేసి పాలన మీద దృష్టి పెట్టాలని హితవుపలికారు. లంకెబిందెలంటూ... బడే బాయ్ అంటూ.. కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడవాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల తరువాత రేవంత్‌రెడ్డి మరో ఏక్‌నాథ్ శిందే లాగా మారుతారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సగం కాంగ్రెస్, సగం బీజేపీ మనిషి అని విమర్శించారు.

తప్పుడు ప్రచారం వల్లే కామారెడ్డిలో ఓటమి..

కామారెడ్డిలో భూములు గుంజుకుంటరంటూ తప్పుడు ప్రచారం జరగడం వల్లే ఓటమి ఎదురయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. త్వరలోనే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని కామారెడ్డి నుంచే జైత్రయాత్ర మొదలుపెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఎస్‌హెచ్‌జీ మహిళలకు రూ.5 లక్షల బీమా!

▶ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం భావిస్తోంది. వారితో నాప్కిన్ల తయారీ యూనిట్లు ఏర్పాటు చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకు సంబంధించిన యంత్ర పరికరాలను కూడా పరిశీలించింది. మండలాన్ని ఒక క్లస్టర్‌గా తీసుకుని ఆ పరిధిలోని ఎస్‌హెచ్‌జీలకు యూనిఫామ్‌లు కుట్టడం, శానిటరీ నాప్కిన్ల తయారీలో శిక్షణ ఇప్పించాలని భావిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 12న మధ్యాహ్నం 12 గంటలకు సచివాలయంలో జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాలపై విస్తృతంగా చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అనంతరం అదే రోజు సాయంత్రం లక్ష మంది మహిళలతో పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఎస్‌హెచ్‌జీలకు సంబంధించిన నిర్ణయాలను ప్రకటించే అవకాశం ఉంది.

మహిళలకే సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చాన్స్

ఎస్‌హెచ్‌జీ మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ 2018 నుంచి నిలిచిపోగా, త్వరలో పునరుద్ధరిస్తామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. వడ్డీ లేని రుణాలతో ఎస్‌హెచ్‌జీ గ్రూపులను స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహిస్తే వారి ఆర్థిక, కుటుంబ స్థితిగతులు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే వడ్డీ లేని రుణాల పంపిణీ పునఃప్రారంభించడంతో పాటు అన్ని విధాలుగా ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే విద్యుత్ సబ్ స్టేషన్లలో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా మహిళలకు కల్పిస్తామని ఇప్పటికే ప్రకటించింది.

బీమా ప్రీమియం చెల్లించనున్న ప్రభుత్వం

ఎస్‌హెచ్‌జీ మహిళల కోసం రూ.5 లక్షల జీవిత బీమా పథకాన్ని రైతు బీమా పథకం తరహాలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి బీమా కంపెనీలతో త్వరలో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఏటా ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించనుంది. అన్ని తరహా మరణాలకు జీవిత బీమా వర్తించనుంది. మహిళ మరణించిన పక్షంలో నామినీ ఖాతాలో రూ.5 లక్షలను బీమా కంపెనీ జమ చేస్తుంది.

61 లక్షల మంది మహిళలకు బీమా

18–60 ఏళ్ల వయస్సు కలిగిన మహిళలు మాత్రమే ఎస్‌హెచ్‌జీ గ్రూపుల్లో సభ్యులుగా ఉండడానికి అర్హులు కాబట్టి వారికే ఈ పథకం వర్తించనుంది. రాష్ట్రంలో 6.1 లక్షల ఎస్‌హెచ్‌జీ గ్రూపులుండగా, ఒక్కో గ్రూపులో 10 మంది చొప్పున మొత్తం 61లక్షల మంది సభ్యులుగా ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లోని 1.74 లక్షల గ్రూపుల్లో 17.40 లక్షల మంది, గ్రామీణ ప్రాంతాల్లోని 4.36 లక్షల గ్రూపుల్లో 43.6 లక్షల మంది సభ్యులుగా ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు: డిప్యూటీ సీఎం భట్టి

చింతకాని: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకుముందు హామీ ఇవ్వని మరో బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నెల 12న హైదరాబాద్‌లో నిర్వహించే మహిళా సదస్సులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని చెప్పారు. ఏడాదికి రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలను వడ్డీ లేకుండా అందించనున్నట్లు..ఖమ్మం జిల్లా ప్రొద్దుటూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని పేదలు దశాబ్ద కాలానికి పైగా ఇళ్ల కోసం ఎదురుచూసి అలసిపోయారని, అయితే ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేకుండా ఏ ఒక్కరూ ఉండకూడదనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని భట్టి తెలిపారు.

కలిసి పనిచేస్తాం.. మెరుగైన పాలననిస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



దేవరకొండ: ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాసేవకే వాడుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగింటిని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. త్వరలోనే మరో రెండు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తామని తెలిపారు. పార్టీలో జూనియర్, సీనియర్ అనే తేడా లేకుండా కలిసి పనిచేస్తూ మెరుగైన పాలన అందిస్తామని చెప్పారు. లక్షల కోట్లు అవినీతికి పాల్పడిన కేసీఆర్‌కు అధికారం పోయేసరికి మైండ్ బ్లాక్ అయిందని ఎద్దేవా చేశారు. బావ, బావమరుదులకు ఏం తోయక ప్రభుత్వం పడిపోతదని ఏదేదో మాట్లాడుతున్నారంటూ విమర్శించారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పు చేసిందని...కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో పెరిగిన ఆదాయంతో అన్ని వర్గాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. నల్లగొండ, భువనగిరి ఎంపీ స్థానాలకు పోటీ చేసేందుకు బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేరని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మంత్రి వెంకట్‌రెడ్డి వెంట దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తదితరులున్నారు.

12కిపైగా స్థానాలు మనవే

▶ మొదటి పేజీ తరువాయి



సమావేశంలో మాట్లాడుతున్న కేసీఆర్. చిత్రంలో పోచారం, ప్రశాంత్‌రెడ్డి, గంప గోవర్ధన్

సాగడం లేదు. అవగాహన లేమితో అధికార పార్టీ నేతలు రాష్ట్రానికి నష్టం జరిగేలా వరుస తప్పులు చేస్తూనే ఉన్నారు. వారు చేస్తున్న తప్పులు, ఆగడాలను ప్రజల్లో ఎండగడుదాం. పార్టీ నుంచి బయటకు వెళ్లే వారి కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నా నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తు పల్లాలు ఎదుర్కొన్న ఘటనలు ఉన్నాయి. ప్రజా జీవితంలో ఉండే వారికి ఆత్మవిశ్వాసం అవసరం. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై పనిచేసే వారిని ఆశీర్వదిస్తూనే ఉంటారు.' అని కేసీఆర్ పేర్కొన్నారు.

జహీరాబాద్ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్?

జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ పేరు దాదాపు ఖరారైంది. ఒకటి రెండు రోజుల్లో అనిల్ పేరును కేసీఆర్ అధికారికంగా ప్రకటించే అవకాశముంది. ఈ మేరకు జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీఆర్ఎస్ కీలక నేతలతో జరిగిన భేటీలో కేసీఆర్ సూచన ప్రాయంగా వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికే లింగాయత్ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులను ఖరారు చేసిన నేపథ్యంలో మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన గాలి అనిల్ కుమార్ సరైన అభ్యర్థి అవుతారనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. 2019 ఎన్నికల్లో మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు.

హరీశ్‌కు సమన్వయకర్తల నియామకం బాధ్యతలు

జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమన్వయకర్తల నియామకం బాధ్యతను మాజీ మంత్రి హరీశ్‌రావుకు అప్పగించినట్లు సమాచారం. కాగా మెదక్ ఎంపీ టికెట్‌ను ఆశిస్తున్న సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ నేత బీరయ్య యాదవ్ ఆదివారం కేసీఆర్‌ను కలిశారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న తనకు పోటీ అవకాశం కల్పించాలని కోరారు. కేసీఆర్‌తో జరిగిన భేటీలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

2 లక్షల ఉద్యోగాలు గ్యారంటీ

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి. చిత్రంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 71రోజుల్లో ఇప్పటికే 31వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీలో సుమారు రూ.47కోట్లతో నిర్మించిన కె-హబ్‌తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీసీ ఆచార్య తాటికొండ రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో మంత్రులు ధనసరి అనసూయ(సీతక్క), కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కె.ఆర్.నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం కె-హబ్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లోనే నాలుగు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు యూనివర్సిటీల్లోని యువతను రెచ్చగొట్టి దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం వారికి ఉద్యోగాలు కల్పించకుండా విస్మరించిందని విమర్శించారు.

మెజారిటీ ఎంపీ సీట్లు గెలుస్తాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని అత్యధిక సీట్లను పార్టీ గెలుచుకోబోతోందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో జరిగిన అమిత్‌షా సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ గెలుపు కోసం రాష్ట్రంలోని అన్ని పోలింగ్ బూత్‌ల స్థాయిలో బూత్ కమిటీలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. 12న నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆపై మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భాగంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారిని అమిత్‌షా దర్శించుకుంటారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే...లోక్‌సభ ఎన్నికలకు రాష్ట్ర పార్టీని.. ముఖ్యంగా పోలింగ్ బూత్ కమిటీలను సమాయత్తం చేసేందుకు అమిత్‌షా పర్యటనను జాతీయ నాయకత్వం ఖరారు చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంపీరియల్ గార్డెన్స్‌లో సోషల్ మీడియా వారియర్స్‌తో అమిత్‌షా సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎల్‌బీ స్టేడియంలో బూత్ కమిటీలకు దిశానిర్దేశం చేశాక నాంపల్లిలోని పార్టీ కార్యాలయాన్ని కూడా ఆయన సందర్శించే అవకాశాలున్నట్టు సమాచారం.

భారత జాగృతి కమిటీల రద్దు: ఎమ్మెల్సీ కవిత



సాక్షి, హైదరాబాద్: భారత జాగృతి కమిటీలన్నింటినీ రద్దు చేస్తూ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్ణయం తీసుకున్నారు. జాగృతికి చెందిన విదేశీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలన్నీ రద్దు చేస్తున్నామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఇంకా ఐదురోజులే మిగిలింది

- ఆరు గ్యారంటీల అమలుపై ఎంపీ బండి సంజయ్
- జగిత్యాల జిల్లా మల్యాలలో ప్రజాహిత యాత్ర



కొడిమ్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బండి సంజయ్

మల్యాల (చొప్పదండి)/కొండగట్టు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు మిగిలింది ఇంకా ఐదు రోజులేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఊడ్చిపారేసినా ఆ పార్టీ గుణపాఠం నేర్చుకోలేదన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పార్టీ అని మండిపడ్డారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ఆదివారం ప్రజాహిత యాత్ర చేపట్టిన ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంజయ్ మల్యాల మండల కేంద్రంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలు మాట నిలబెట్టుకుంటుందో? లేదో మరో ఐదురోజుల్లో తేలిపోతుందన్నారు. గ్యారంటీల అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నారని, పార్లమెంట్ సమావేశాలకు తాను హాజరుకాలేదన్న విమర్శలు సరికాదని, లోక్‌సభ రికార్డులు పరిశీలిస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. మల్యాల మండలానికి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకోసం రూ.167 కోట్ల 42 లక్షలు, రోడ్ల నిర్మాణానికి రూ.72 కోట్ల 91 లక్షలు, మొక్కల పెంపకానికి రూ.88 కోట్ల 52 లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు.

పైసలిచ్చిన ఘనత బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది

బాంబులు పేల్చే పీఎఫ్ఐకి పైసలిచ్చిన ఘనత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదని బండి సంజయ్ అన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఆయన కొడిమ్యాల మండలం నాచుపెల్లి, కొడిమ్యాల గ్రామాల్లో మాట్లాడారు. రాముని పేరు వింటేనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు వణుకు పుడుతోందన్నారు. బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి బొడిగ శోభ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యోగులకు 'ఫేషియల్' హాజరు!

- రాష్ట్ర ప్రభుత్వ యోచన
- సచివాలయం నుంచి కిందిస్థాయి వరకు అమలు
- పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు గ్రీన్‌చానెల్ ద్వారా నిధులు: సీఎం
- మౌలిక సదుపాయాల ఏర్పాటు, పర్యవేక్షణ బాధ్యత ఎస్‌హెచ్‌జీలకు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర సచివాలయం నుంచి కింది స్థాయి వరకు ఉద్యోగుల హాజరు నమోదు కోసం ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్)ను ప్రవేశపెట్టే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం రాత్రి ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో నిర్వహించిన సమీక్షలో ఈ ఆలోచనపై చర్చించారు. కాగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్ర చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు మంజూరు చేయాలని చెప్పారు. విద్యార్థులకు యూనిఫామ్‌లతో పాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు, పర్యవేక్షణను స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీలకు) అప్పగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలను పరిశీలించి రాష్ట్రంలో అమలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయాలని, టీ-శాట్ ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో డిజిటల్ పాఠాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ ప్యానెల్ యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలల స్థితిగతులను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు.

జాతీయ విద్యా విధానంపై అధ్యయనం

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానంపై సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. విద్యావేత్తలు, మేధావులతో చర్చించాలని సూచించారు. స్కిల్ యూనివర్సిటీ కోసం ఐఎస్బీ తరహాలో గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

సాక్షి యాదాద్రి, యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు విశ్వక్సేన ఆరాధనతో బ్రహ్మోత్సవాలకు అర్చకులు శ్రీకారం చుట్టనున్నారు. బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు.

బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన ఘట్టాలు ఇలా..

సోమవారం ఉదయం ప్రారంభమై 21వ తేదీ ఉదయం అష్టోత్తర శతఘటాభిషేకం, రాత్రి శృంగార డోలోత్సవంతో బ్రహ్మోతవ్సాలు సమాప్తి కానున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి ఇష్టమైన అలంకార, వాహన సేవలను 13వ తేదీన ప్రారంభిస్తారు. 17న ఎదుర్కోలు మహోత్సవం తూర్పు మాడ వీధిలో, 18న తిరుకల్యాణం ఉత్తర మాడ వీధిలో నిర్వహించనున్నారు. 19న దివ్య విమాన రథాన్ని ఆలయ తిరు, మాఢ వీధిలో ఊరేగిస్తారు. 20న చక్ర తీర్థ స్నానం నిర్వహిస్తారు.



సీఎం సమర్పించనున్న పట్టు వస్త్రాలు ఇవే

ఆర్జిత సేవలు రద్దు

బ్రహ్మోత్సవాల సందర్భంగా 11 నుంచి 21వ తేదీ వరకు నిత్యకల్యాణం, శ్రీసుదర్శన నారసింహహోమం, బ్రహ్మోత్సవం, 17నుంచి 19వ తేదీ వరకు అర్చనలు, భోగములు, 20, 21 తేదీల్లో అభిషేకం, అర్చనలు రద్దు చేసినట్లు ఆలయ ఈఓ రామకృష్ణారావు ఆదివారం వెల్లడించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.1.60 కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు.

సీపీఎస్ రద్దు హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

- పెండింగ్‌లో ఉన్న డీఏను వెంటనే విడుదల చేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్



మాట్లాడుతున్న జంగయ్య

కవాడిగూడ (హైదరాబాద్): కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్ చేసింది. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల డీఏను వెంటనే విడుదల చేయాలని కోరింది. దోమలగూడలో ఆదివారం జరిగిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఏ జంగయ్య, చావ రవి పాల్గొని మాట్లాడారు. ఆ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. న్యాయపరమైన చిక్కులను తొలగించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ... జీవో నెంబర్ 317 సమస్యలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ద్వారా 13 జిల్లాల్లో బదిలీల కోసం ఎదు రుచూస్తున్న స్పౌజ్‌లకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్ సమస్యలను పరిష్కరించి ప్రమోషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ రాములు, చావ దుర్గాభవాని, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, పి.మాణిక్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కె.సోమ శేఖర్, ఎం.రాజశేఖర్‌రెడ్డి, వి.శాంతి కుమారి, ఎం.వెంకటి, బాలయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ అభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్సే



హైటెక్స్‌లో క్రెడాయ్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, క్రెడాయ్ ప్రతినిధులు

- ఓఆర్ఆర్–ట్రిపుల్ఆర్‌ల మధ్య శాటిలైట్ టౌన్‌షిప్‌లు వస్తున్నాయి
- నిర్మాణ రంగం అభివృద్ధితోనే రాష్ట్రానికి ఆదాయం
- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క
- మాదాపూర్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షో ముగింపు సమావేశం

మాదాపూర్ (హైదరాబాద్): హైదరాబాద్ అభివృద్ధికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన అడుగులే నేడు నగరమంతా విస్తరించాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షో ముగింపు సమావేశాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భట్టి మాట్లాడుతూ, ప్రస్తుతం నగరం ఈ స్థాయిలో ముందుకు దూసుకెళ్లడానికి అప్పటి ప్రణాళికలు, అభివృద్ధి పనులు దోహదం చేస్తున్నాయని గుర్తు చేశారు. నేడు మళ్లీ అదే స్ఫూర్తితో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. కాంగ్రెస్ హయాంలో బీహెచ్ఈఎల్, బీడీఎల్, హెచ్‌సీఎల్ లాంటి సంస్థలు, శంషాబాద్ విమానాశ్రయం వంటివి నెలకొల్పినట్లు ఆయన గుర్తు చేశారు. నగరానికి మణిహారంగా మారిన ఔటర్ రింగురోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయం ఐటీ సెక్టార్‌లో తీసుకున్న చర్యలతోనే నేడు నగరం మరింత విస్తరించిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గోదావరి, కృష్ణా నదుల నుంచి నగరానికి నీటి సరఫరా చేశామని గుర్తు చేశారు. ఔటర్ రింగురోడ్డు, రీజనల్ రింగురోడ్డు మధ్య శాటిలైట్ టౌన్ షిప్‌లు, కంపెనీలు వస్తాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న క్రెడాయ్‌ను ప్రత్యేకంగా అభినందించాల్సిన అవసరం ఉందని భట్టి అన్నారు.

మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం: మంత్రి ఉత్తమ్

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, తమది ఫ్రెండ్లీ ప్రభుత్వమని, తప్పనిసరిగా నిర్మాణ రంగానికి ఊతమిచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు మంచి తీర్పును ఇచ్చారని వారి అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. పాతబస్తీ మెట్రోకు ఇటీవలే సీఎం శ్రీకారం చుట్టారని, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రీజనల్ రింగురోడ్డు, రేడియల్ రోడ్లు నిర్మించి ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కనీస సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్నాథరావు, మాజీ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, అధ్యక్షుడు ఎలెక్ట్ జయదీప్‌రెడ్డి ప్రసంగిస్తూ, గత కొంతకాలంగా నిర్మాణ రంగంలో స్తబ్దత వచ్చిందని భావిస్తున్న తరుణంలో క్రెడాయ్ ప్రాపర్టీ షోకు విశేష స్పందన వచ్చిందన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రి, క్రెడాయ్ ప్రతినిధులను సన్మానించారు.



విశ్వాసం: సత్యం ఏమిటో తెలుసుకోవాలని కోరుకోక పోవడం!
– ఫ్రెడరిక్ నీషే

సాక్షి
సోమవారం, 11 మార్చి 2024

మల్లెల వేళ... వెన్నెల మాసం

'వసంతం' అన్న మాటే ఎంత మృదువుగా చెవిని తాకుతుంది! ఆ మాటలో ఒక్క పరుషాక్షరం కానీ, ద్విత్వాక్షరం కానీ, సంయుక్తాక్షరం కానీ లేవు. ఎందుకుంటాయి? వసంతమంటే, ప్రకృతి మోహపరవశయై రంగురంగుల పూలతో సిగను అలంకరించుకుని నూతన సృష్టికి సంసిద్ధమయ్యే కాలం కదా! స్త్రీపురుషుల ఎదలో తీపి ఊహలు రేపి లలితలలితం చేసే మధుమాసం కదా! వేదాలలో సామంగా, ఛందస్సులలో గాయత్రిగా, మాసాలలో మార్గశీర్షంగా తనను చెప్పుకున్న కృష్ణ పరమాత్మ; ఆరు ఋతువులలోనూ సర్వశ్రేష్ఠం కనుకనే కుసుమాకరమైన వసంతమూ తానేనన్నాడు. సమృద్ధికి సంకేతమైన ఆమని, ఋతుపతి, కామవల్లభము, పికబాంధవము, పూలకారు అనిపించుకునే వసంతఋతువుకు రారాజు మన్మథుడైతే; అతని చెలికాడూ, సేనానీ వసంతుడట! అరవిందం, అశోకం, మామిళ్ళు, కొత్త మల్లెలు, నీలోత్పలాలనే అయిదూ మన్మథుని బాణాలట! అవి ప్రేయసీప్రియుల ఎడదను తాకి వలపు పులకలతో ఠారెత్తిస్తాయట!

ఆదికవి నుంచి ఆధునికుని వరకూ వసంత రుతుగానం చేయని కవికోకిల ఎవరుంటారు? సీతావియోగ దుఃఖంతో అడవుల వెంబడి పడిపోతున్న రాముణ్ణి వసంతశోభ ఆకర్షించడమే కాదు, మరింతగా దుఃఖవివశుణ్ణి చేసినట్టు వాల్మీకి వర్ణిస్తాడు. పంపాతీరానికి చేరేసరికి ఆ సరస్సు పద్మాలు, ఉత్పలాలు, చేపలతో కనువిందు చేసింది. అందులోని నీళ్ళు వైడూర్యంలా స్వచ్ఛంగా మెరిసిపోతున్నాయి. చుట్టుపక్కల అడవి అంతటా ఎత్తైన చెట్లు, పర్వతాలు పచ్చదనంతో ముచ్చట గొలుపుతున్నాయి. పూర్తిగా పుష్పించి ఉన్న చెట్లను లతలు గాఢాలింగనం చేసుకుని ఉన్నాయి. రకరకాల చెట్ల మధ్యలో నీలి, పసుపురంగు గడ్డిభూములు రంగురంగుల పూలదుప్పటి కప్పుకున్నట్టున్నాయి. ఆహ్లాదకరమైన పిల్లగాలితో ఎల్లెడలా పూలు, పండ్ల పరిమళాన్ని గుప్పిస్తూ వసంతం ఎంతో కొత్తగానూ, స్వాతిశయంతోనూ భాసించింది. మేఘాల్లోంచి పడే వర్షంలా అదేపనిగా పూలవాన కురుస్తోంది. ఆదికవిది ఎంత సుసూక్ష్మ పరిశీలనంటే, కొన్ని పూలు అప్పటికే రాలిపోగా, కొన్ని రాలి పోతూపోతూ ఉన్నాయట. ప్రతిచోటా గాలి పూలతో పరాచికాలు ఆడుతూనే ఉందట. కాళిదాసు ఋతుసంహార కావ్యాన్ని గ్రీష్మంతో ప్రారంభించి వసంతంతో ముగిస్తాడు. అప్పుడు చెట్లు పూల తోనూ, నీళ్ళు పద్మాలతోనూ, స్త్రీలు ప్రియసమాగమ కాంక్షతోనూ, గాలి పూలగంధంతోనూ, సాయంత్రాలు సుఖం గొలిపేలానూ, పగళ్ళు పరమరమ్యంగానూ ఉండి సమస్తమూ సుమనోహరంగా ఉందంటాడు. మగకోకిల బాగా చిగిర్చిన మామిడి చిగుళ్ళు మెక్కి మదించి తనకు ప్రియమైన ఆడకోకిలను ముద్దాడుతున్నట్టూ; తుమ్మెద కమలాల్లోని పూదేనె గ్రోలుతూ ఝుంకారం చేస్తూ ఆడుతుమ్మెదను ఆకర్షించే నర్మవ్యాపారాలు చేస్తున్నట్టూ వర్ణిస్తాడు.

ప్రతిపద్య చమత్కృతికి పెట్టిన పేరైన చేమకూర వెంకటకవి తన 'విజయవిలాస' కావ్యంలో వసంతుడికీ, చంద్రుడికీ మధ్య స్పర్ధను కల్పించి తన ఊహావైభవాన్ని అంచులు దాటిస్తాడు. వసంతుడు వస్తూనే మోడువారిన చెట్లను చిగురింపజేసి రసవంతమైన ఫలపుష్పాలతో నలువైపులా సుగంధాలను వ్యాపింపజేసినా, అవి వట్టి చెట్లే కదానని చెప్పి చంద్రుడు మెచ్చలేదట. ప్రసన్న, సుకుమారమైన తన వెన్నెలజల్లుతో ఏకంగా రాళ్ళనే కరిగింపజేశాడట. చేమకూరకు మరింత చవిని జోడించే మరో పద్యం మన్మథుడి జైత్రయాత్రను చెబుతుంది. రాజు ఎక్కడికైనా వెడుతున్నప్పుడు సూర్యచంద్రుల బొమ్మలున్న పొడవాటి కర్రలను పట్టుకుని పరిచారకులు ముందునడవడం పరిపాటి కాగా; మన్మథుడు జగజ్జేత కనుక తూర్పు, పడమటి కొండలపై ప్రకాశించే సూర్యచంద్రులనే నేరుగా రాజలాంఛనం చేసుకుని దిగ్విజయానికి బయలుదేరాడట. వసంతాగమనాన్ని ఎలా పోల్చుకోవాలో విశ్వనాథవారు తన 'ఋతుసంహార' కృతిలో అందంగా ఏకరవుపెడతారు. కౌగిలింత వేళ ఉద్రిక్త అయిన ప్రియురాలి ఎద చెమర్చినా, చన్నీటిస్నాన సౌఖ్యం వల్ల ముక్కుపుటాలలో చెమరింపు పుట్టినా, పేరంటానికి వెళ్ళే పిన్నబాలిక వాలుజడలో మల్లెమొగ్గ కనబడినా, వంగిన వేపకొమ్మకు కావి చిగురుపట్టి పక్క ఈనెకు పూతపట్టినా, హఠాత్తుగా ఓ రోజున పొద్దెక్కినవేళ దూరపు కోన నుంచి కోకిలస్వరం వినిపించినా వసంతం అడుగుపెట్టిందన్న మధురోహ కలుగుతుందంటారు. ఆపైన, కొత్తగా జతకట్టిన కోకిలమ్మ పెంటికై నూత్నయవ్వనోద్వేగంతో వేగిపోతూ వసంతవనాంత వీధిలో ముక్కున చిదమని మామిడి చిగురు లేదంటారు. శేషేంద్ర ఏం తక్కువ! 'ఎక్కడ చూసినా స్వచ్ఛకాంతులీనుతూ సంతోషంలో ముంచే జాజులు, మల్లెలు, తీగసంపెంగలు, కొదమ గులాబులతో విశ్వదిశాంతరాళాన్ని సుమసముద్రం చేస్తున్నది– ఇదేనా మధుమాసమంటే' అని తన 'ఋతుఘోష'లో ఆశ్చర్య, పారవశ్యాలను అక్షరీకరిస్తారు. 'ఈ ఆకాశమూ, ఈ మహా సముద్రాలూ, ఈ భూమండలమూ, ఈ తరుప్రపంచమూ ఈ విశ్వమంత అంతర్గత శోభతో ఉద్రూతలూగిస్తున్నాయి; ఊహావిహంగం ఉత్కంఠతో ఎగిరిపోవాలనుకుంటోం'దంటారు. విశ్వమందిరంలో కన్నులపండువగా కొలువైన పురుషునికీ; పూవులతో, ఎర్రని చిగుళ్లతో సింగారించుకుని సొంపుగులికే ప్రకృతికీ మధ్య రాసక్రీడగా వసంతారంభ కాలాన్ని రూపుకడతారు. ఇంకోవైపు, జీవజాల మనే ఒడ్లను ఒరుసుకుంటూ ప్రవహించే ఈ వాసంతరస స్రవంతి వేళ, ప్రియురాలితో కలసి సరస్తీరాలకు, పూపొదల చాటుకు, తోటలకు వెళ్ళే అవకాశం లేకుండా మధ్యాహ్నకాలాల్లో చేలల్లో మగ్గి పోయే శ్రామికజనాలపై జాలితో కరిగినీరవుతారు.

వసంతం మామూలుగా కాదు, ఉత్సవంలా వచ్చి ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. జీవుల మనుగడను ఆహ్లాదపు ఊయెల ఎక్కించి ఊపి విడిచిపెడుతుంది. వసంతానుభవపు మత్తుకు, గమ్మత్తుకు చిత్తుకాని జీవి ప్రపంచంలోనే ఉండడు. మన్మథుడా మజాకానా! ఆయన జగత్తుకే రారాజు కదా!!

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, **తిథి:** శు.పాడ్యమి ప.1.10 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర రా.2.06 వరకు, తదుపరి రేవతి, **వర్జ్యం:** ప.12.45 నుండి 2.13 వరకు, **దుర్ముహూర్తం:** ప.12.34 నుండి 1.22 వరకు, తదుపరి ప.2.57 నుండి 3.45 వరకు, **అమృతఘడియలు:** రా.9.37 నుండి 11.10 వరకు.

సూర్యోదయం : 6.16
సూర్యాస్తమయం: 6.04
రాహుకాలం : ఉ.7.30 నుండి 9.00 వరకు
యమగండం : ఉ.10.30 నుండి 12.00 వరకు

పరమ కంగాళీ కథానాయకుడు

కామెంట్



కరణ్ థాపర్

ఒక దేశానికి హైకమిషనర్‌గా, విదేశాంగ కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తి నుంచి తన వృత్తిపరమైన అనుభవాల రచనలను ఆశిస్తాం. కానీ కృష్ణన్ శ్రీనివాసన్ ఈ సంప్రదాయానికి పూర్తి భిన్నంగా డిటెక్టివ్ రచయితగా అవతరించారు. అయితే ఒకటి, ఆ రచనల్లోనూ ఆ యా పాత్రలు ఆ వృత్తి తాలూకు జీవితాన్ని ప్రతిఫలిస్తాయి. ఒక్కోసారి అవి రచయిత వ్యక్తిత్వానికి పూర్తి భిన్నంగా కూడా కనిపించవచ్చు. క్రిస్ రచనల్లోని అపరాధ పరిశోధకుడు పదవీ విరమణ పొందిన సోమాలియా రాయబారి. పేరు మైఖేల్ మార్కో. మనకు తెలిసిన హీరో ఎలా ఉంటాడో అలా ఉండడు. తెర వెనుక ఉండి కథ నడిపిస్తాడు. అధికారాలు ఉండవు. కానీ అనధికార యుక్తి సామర్థ్యాలతో నేర రహస్యాలను ఛేదిస్తుంటాడు. అతడు తొడుక్కునే సూట్లు నలిగి ఉంటాయి. అతడి 'టై'లు నిటారుగా ఉండవు. షూ లేసులు వదులుగా కట్టి ఉంటాయి. క్రిస్ అతడిని 'రెట్రో–కేయాటిక్' (పాతకాలపు పరమ కంగాళీ) అంటాడు. మాజీ విదేశాంగ కార్యదర్శుల నుంచి మీరు ఇలాంటి రచనలను ఊహించనే లేరు.

ఒక పుస్తకం ఆ పుస్తక రచయిత వ్యక్తిత్వాన్ని ఎంత వరకు వెల్లడిస్తుందో మీరెప్పుడైనా ఆలోచించారా? బహుశా ఆ రచయిత గురించి ముందే మీకు తెలిసి ఉంటే తప్ప మీరెప్పటికీ ఆ వైపుగా ఆలోచించరు. ఒకవేళ అలా ఆలోచిస్తే కనుక ఆ వచ్చే ఫలితం మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేయగలిగినదై ఉంటుంది. కృష్ణన్ శ్రీనివాసన్ విషయంలో సరిగ్గా ఇలాగే జరుగుతుంది.

క్రిస్, అదే... కృష్ణన్ శ్రీనివాసన్... నలభై ఏళ్లుగా నాకు మిత్రుడు. మొదట లాగోస్‌లో మేము కలుసుకున్నాం. అప్పుడాయన హైకమిషనర్. నేను లండన్ పత్రిక 'ది టైమ్స్'కు కరస్పాండెంట్. ఆయన విదేశాంగ కార్యదర్శిగా ఎదిగాక మా స్నేహం కూడా వికసించి విప్పారింది.

రాయటం అనేది క్రిస్‌కి సంతోషం కలిగించే సంగతని నాకు తెలుసు కానీ, అపరాధ పరిశోధన రచనల్లో ఆయన ఆరితేరినవారని నాకెన్నడూ అనిపించలేదు. పదవీ విరమణ అనంతరం క్రిస్ ఏడు పుస్తకాలు రాశారు. మాజీ విదేశాంగ కార్యదర్శుల నుంచి మీరు ఇలాంటివి ఊహించనే లేరు. లేక, నేనేమైనా పొరపడ్డానా?


క్రిస్ రచనల్లోని అపరాధ పరిశోధకుడు పదవీ విరమణ పొందిన సోమాలియా రాయబారి. పేరు మైఖేల్ మార్కో. మనకు తెలిసిన హీరో ఎలా ఉంటాడో అలా ఉండడు అతడు. తెర వెనుక ఉండి కథ నడిపిస్తాడు. అధికారాలు ఉండవు. కానీ అనధికార యుక్తి సామర్థ్యాలతో నేర రహస్యాలను ఛేదిస్తుంటాడు. అతడు తొడుక్కునే సూట్లు నలిగి ఉంటాయి. అతడి 'టై'లు నిటారుగా ఉండవు. షూ లేసులు వదులుగా కట్టి ఉంటాయి. క్రిస్ అతడిని 'రెట్రో–కేయాటిక్' (పాతకాలపు పరమ కంగాళీ) అంటాడు. అంతేకాదు, క్రిస్ చెబుతున్న దానిని బట్టి... అతడి దుస్తులను అంధుడైన ఒక టైలర్ వాడుకగా కుడుతుంటాడు.

మార్కో... జేమ్స్ బాండేమీ కాదు. అందమైన స్త్రీల కోసం అతడు కానీ, అతడి కోసం ఆ అందమైన స్త్రీలు కానీ పరుగులు పెట్టటం ఉండదు. అతడు అలవాటుగా సేవించే మద్యం టమాటా రసం. 'మార్టినీ'ని ఏం చేసుకోవాలో అతడికి తెలియదు. అయితే "అతడి నిశిత దృష్టికి సంబంధించి పైపైన కనిపించేదంతా మనల్ని పక్కదారి పట్టించేదే". అతడు ప్రతీదీ చూస్తాడు, అత్యంత ఆశ్చర్యాన్ని కలిగించే ముగింపులకు వచ్చేస్తాడు. అతడిని ఊహించుకుంటే నాకు అగాథా క్రిస్టీ అపరాధ పరిశోధక నవలల్లోని మిస్ మార్పుల్ అనే కల్పిత పాత్ర స్ఫురించింది.

మార్కో వంటి ఒక వ్యక్తిని క్రిస్ ఆరాధిస్తాడని నేనెప్పుడూ ఊహించలేదు. అతడి పట్ల గొప్ప ఇష్టంతో అతడి గురించి రాస్తాడని కూడా అనుకోను. క్రిస్ స్నేహితులుగా నేను ఎరిగిన వారంతా మార్కో తరహాకు పూర్తిగా భిన్నమైనవారు. నిజానికి క్రిస్ కూడా అలాంటి వ్యక్తిని వ్యతిరేకిస్తాడు.



కృష్ణన్ శ్రీనివాసన్



నేను కనుగొన్న మరొక సంగతి... క్రిస్ చూపు మిక్కిలి లోతైనదని. వస్త్రధారణను బట్టి ఎలాంటి వారో చెప్పగల నైపుణ్యం ఆయనకు ఉంది. ఆయన తాజా పుస్తకం 'రైట్ యాంగిల్ టు లైఫ్' లోని ఒక పురుష పాత్ర వర్ణన ఎలా ఉందో చూడండి: "రెండు రోజులుగా గడ్డం గీయని ఆకర్షణీయమైన ముఖం, పదునైన చెంప ఎముకలు, లేత గోధుమ రంగు కళ్లు, నుదుటిపై పడుతున్న దట్టమైన ముంగురులు, టమాటా రంగు ఓపెన్ నెక్ డ్రెస్ మీదకు తటస్థ వర్ణంలోని పియాహ్ కార్డాన్ లినెన్ జాకెట్, చర్మానికి అంటుకుపోయే చినోస్ ప్యాంట్స్, సాక్సు వేయని స్వేడ్ లోఫర్స్ పాదరక్షలు... ఒక్క మాటలో ఒక మేల్ మోడల్ టైప్" అంటూ... మనిషిని సాక్షాత్కరింపజేసినట్లే రాస్తాడు క్రిస్.

స్త్రీ పాత్రలను క్రిస్ మరింత మెరుగ్గా వర్ణిస్తాడు. తాజా పుస్తకంలో... తన కథ చెప్పుకుంటూ పోయే వ్యాఖ్యాన పాత్ర కోయెల్ దేవ్... తనను తాను దృశ్యమానం చేసుకుంటూ: "ఒక చక్కటి సాధారణ వస్త్రధారణలోకి నేను మారిపోయాను. హారీమ్ ప్యాంట్స్ మీదకు పొడవాటి చేతుల వి–నెక్ సిల్కు బ్లవుజ్, దాని పైన డెనిమ్ జాకెట్ తొడుక్కుని, సెయింట్ వాలెంటైన్ లెదర్ షూజ్ ధరించాను. నా ముత్యాల చెవి దుద్దులు తీసి పెట్టుకున్నాను. బెల్లా వీటా స్ప్రేను మెడపైన, చెవుల వెనకాల చిమ్మినట్లుగా చల్లుకున్నాను. క్లినిక్ ప్లమ్ లిప్‌స్టిక్‌తో నా పెదవులను అద్దుకున్నాను" అని చెప్పుకుంటూ పోతారామె.

క్రిస్ తనకు అప్పగించిన రాయబార విధుల్ని ఏ విధంగా పూర్తి చేసిందీ రాసి పంపేటప్పుడు కూడా ఇదే విధమైన వివరణాత్మకతను పాటించేవారా అని నేనిప్పుడు ఆశ్చర్యానికి లోనవుతున్నాను. తను సంభాషించిన వారిని ఇంత సూక్ష్మంగానే వర్ణించి ఉంటారా? ఆయన విదేశాంగ కార్యదర్శిగా ఉన్నప్పుడు మీరు ఆయన ఎదురుగా కూర్చొని ఉండగా మిమ్మల్ని కూడా ఇంతే నిశితంగా అంచనా వేయడాన్ని మీరు పసిగట్టారా?

ఏమైనా ఇది కేవలం తేరిపార చూడటం మాత్రమే కాదు. సరిగ్గా అంచనా వేయటం కూడా! ఒక మూసలో కాక, వ్యక్తులకు వేర్వేరుగా ఉండే ప్రత్యేక సూక్ష్మాంశాలను కొద్దిమంది రచయితలు మాత్రమే పడకట్టగలరు. చాలామంది లేస్–అప్స్(లేసులు పైకి కనబడేట్టుగా ఉండే షూలు)కు, మొకసిన్స్(లేసులు ఉండని షూలు)కు వ్యత్యాసాన్ని గుర్తించగలరు. కానీ ఎంతమందికి ఆక్స్‌ఫోర్డ్ షూజ్‌కి, బ్రోగ్స్ షూజ్‌కి తేడా తెలిసుంటుంది?

నేనేం చెబుతున్నదీ మీకు అర్థం కావడం మొదలైందా? క్రిస్ తాజా రచనలోని కాల్పనికత ఆయన వ్యక్తిత్వంలోని ఒక కోణాన్ని బహిర్గతం చేసింది. అది – మీరాయన్ని కేవలం రాయబారిగా, లేక సాయంత్రపు పార్టీలను ఇష్టపడే విలాస పురుషుడిగా మాత్రమే చూస్తుంటే కనుక మీరెప్పటికీ తెలుసుకోలేనిది!

ఒక కాక్‌టైల్ పార్టీని ఆయన వర్ణించిన తీరు అలాంటి పార్టీల పట్ల ఆయన ఎంతగా జాగ్రత్తగా ఉంటారో సూచనప్రాయంగా తెలియజేస్తుంది. ఇది గమనించండి: "అతిథులు మెల్లగా దగ్గరయ్యారు. తెచ్చిపెట్టుకున్న హృదయపూర్వకతల్లో కలిసిపోయారు. ప్రతి ఒక్కరూ తిరగడమే పనిగా తిరుగుతున్నారు. మళ్లీ మళ్లీ వాళ్లే వాళ్లే నిర్లక్ష్యంగా కలిపిన చేతుల్లోంచి జారి పడుతున్న పేకముక్కల్లా ఉన్నారు. పానీయాలు, నోటితో కొరికి తినగలిగినంత పరిణామంలోని నంజుళ్లు ఉన్న ట్రేలను మౌనంగా అందిస్తున్న వెయిటర్‌లు, వారి వెనుక – అయోమయ విశదీకరణలు, అస్పష్ట ఉపోద్ఘాతాలు, అర్థరహితంగా చెప్పిందే చెప్పడాలు, నిర్జీవ కరచాలనాలు, జవాబులే లేని వాకబులు, ఉత్సాహపూరిత వాతావరణ ప్రస్తావనలు, హఠాన్మౌనాలు, చిత్తశుద్ధి లేని కుశల ప్రశ్నలు..."

నిజంగానే నేను క్రిస్‌కి పార్టీలంటే ఇష్టం అనుకున్నాను. ఎంత పొరపడ్డాను! కానీ నేను చెప్పినట్లుగా – ఒక మనిషిలో మొదట మీరు అర్థం చేసుకున్న దాని కంటే చాలా ఎక్కువే ఉందని తెలుసుకోడానికి మీరు ఆ మనిషి రాసిన పుస్తకం చదవాలి. సమస్యేమిటంటే ఈసారి క్రిస్ ఎదురైనప్పుడు నేనేమి ధరించాలో నాకు తెలీదు. అలాగే నేనేం చెప్పాలన్నది కూడా!

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

ఏం లాభం?



చెడ్డ మనుషులు సమాజానికి హాని కలిగిస్తారు. కానీ సోకాల్డ్ మంచి మనుషుల స్వార్థం లేదా ఆర్మ్–చైర్ నైతికత సమాజానికి ఇంకా ఎక్కువ నష్టం కలిగిస్తాయి.

– స్వామి సమర్పణానంద, ఆధ్యాత్మిక గురువు

పెళ్లి మంచిది!



మంచి అమ్మాయిని పెళ్లి చేసుకుంటే మగవాళ్ల జీవితం గొప్పగా ఉంటుంది. సోషల్ డేటా ఇదే చెబుతోంది. అమ్మాయిలకు కూడా ఇది బాగుంటుంది. దీనికి భిన్నంగా చెబుతున్నవాళ్లు సత్యం చెప్పడం లేదని అర్థం.

– లైలా రోజ్, యూఎస్ అబార్షన్ల వ్యతిరేక యాక్టివిస్ట్

అందరి కోసం...



హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, సార్వభౌమత్వం లాంటి పాశ్చాత్య భావనలు ఎప్పుడూ ప్రపంచం మొత్తానికి ఉద్దేశించినవి కావు. వలసవాద ఉద్యమాల సుదీర్ఘ పోరాటమే విశ్వజనీన విలువల కోసం నిలబడింది, రక్తమోడింది! అది ఇంకా కొనసాగుతూనే ఉంది.

– జాసన్ హికెల్, ప్రొఫెసర్

తెలియకా?



జనాలు విమానాల్లో ఆల్కహాల్ ఎందుకు తాగుతారో అర్థం కాదు. వాళ్లు అప్పటికే డీహైడ్రేట్ అయివుంటారు. శరీరంలోని కణాలు ఆ ఉన్న కొన్ని నీటి బిందువుల కోసం తహతహలాడుతున్నప్పుడు వాటిని కూడా ఎందుకు లేకుండా చేయడం?

– మెలిస్సా చెన్, జర్నలిస్ట్

ఇప్పటికీ అదే ఫీలింగ్...



నేను 1990ల నుంచీ బీజేపీ ఎకోసిస్టమ్‌లో ఉన్నాను. అద్వానీ రథయాత్రకు మద్దతు నిచ్చాను. నాకు అప్పుడు ఎదురైన అత్యంత సాధారణ ప్రశ్న: ఆ జనంతో ఈ 'బోంగ్' (విద్యావంతులైన మధ్యతరగతి బెంగాలీలకు వాడే పదం) ఎలా ఉండగలడు? హిందూ అనుకునేది ఏదైనా వెనుకబాటు, తిరోగమనం అనే భావన అందులో ఇమిడివుంది. అలాంటి (వామపక్ష) దుర్భ్రమలు ఇంకా ఉన్నాయి. వాళ్ల ఉనికి క్రమంగా లేకుండా పోతున్నప్పటికీ, బోంగ్ లెఫ్టిస్టులు తమను తాము అధికులమని భావిస్తారు.

– స్వపన్ దాస్‌గుప్తా, రాజ్యసభ మాజీ ఎంపీ

ట్రోల్ ఆర్మీ



మొత్తం సోషల్ మీడియా మీద, అది ఏ వేదికైనా సరే, పూర్తిగా బీజేపీ ఆధిపత్యం కొనసాగుతోంది. ఒక విజ్ఞత గల అభిప్రాయం ఏదైనా పెట్టడం కష్టమవుతోంది. వెంటనే ట్రోల్ సైన్యం దాడికి దిగుతుంది. ఈ సైన్యం ఏమీ ఉచితంగా పనిచేయడం లేదు. దానికోసం వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు.

– గౌరవ్ గర్గ్, ఆంట్రప్రెన్యూర్

ఇక్కడికా వెళ్లేది?



నేను ఈమధ్యే గోవా వెళ్లాను. నా పరిశీలనలు: 1. అన్నీ ఖరీదెక్కువ. ట్యాక్సీ కిరాయి నుంచి హోటళ్ల దాకా. పైగా 'తీసుకో లేదంటే వదిలెయ్' వైఖరి. 2. ఆహారం ఘోరం (నేను ఇంకా కోలుకుంటున్నాను). కొన్ని మినహా వదిలేస్తే అంతటా అపరిశుభ్రత. 3. రాష్ట్రం నడిచేదే టూరిజం మీద అయినప్పటికీ టూరిస్టులకు సౌకర్యాలు తక్కువ.

– సందీప్ థాపర్, టీవీ ప్యానెలిస్ట్

ఇన్ బాక్స్

విరాళాలు ఇవ్వడమే కాదు...

ఇటీవల కాలంలో పలు సందర్భాలను పురస్కరించుకుని పూర్వ విద్యార్థులు వారి వారి పాఠశాలలు, కళాశాలలకు భారీగా నిధులు సమకూరుస్తున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి అండగా నిలుస్తున్నారు. మారుతున్న కాలానికి దీటుగా తాము చదువుకున్న సంస్థలు కూడా ఎదగాలనే తపనతో, నేటి తరం బంగారు భవిష్యత్తు కోసం కొండంత అండగా నిలిచి స్ఫూర్తినిస్తోంది. ప్రైవేట్ రంగంలో పేరు పొందిన బిట్స్, మేనేజ్మెంట్ కోర్సు సంస్థల పూర్వ విద్యార్థులు ఇంకొంచెం ముందుకు వెళ్ళి ఆ యా సంస్థల ప్రస్తుత విద్యార్థులకు మంచి ఉద్యోగం లభించేలా సహాయం అందిస్తున్నారు. మార్కెట్‌లో ఉద్యోగ, ఉపాధి కల్పనలో స్తబ్ధత, మాంద్యం, అననుకూల వాతావరణ పరిస్థితుల్లో వారి వారి సంస్థలకు అండగా ఉండి కొండంత భరోసాను కల్పిస్తున్నారు.

పూర్వ విద్యార్థులు చేస్తున్న ఈ కృషిని అభినందించాల్సిందే. అయితే ఆ యా సంస్థల మానవ వనరులు కాలగమనంలో ఎదుగుతూ వివిధ రంగాలలో సమాజంలో చూపిన ప్రభావం గురించి అక్షర బద్ధం చేయటం కూడా చాలా అవసరం. అది భావి తరాలకు స్ఫూర్తినిస్తుంది. ప్రభుత్వ సంస్థలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో చదువుకున్న సగటు, దిగువ మధ్యతరగతితో పాటు అట్టడుగు వర్గాల పిల్లలు అసమానంగా ఎదిగిన తీరును రికార్డ్ చేసి భద్రపరచడం గురించి ఆలోచించాలి. అలా కాకుండా నిర్లక్ష్యం వహిస్తే వేటగాడు రాసినదే చరిత్రగా మిగిలిపోతుంది. అలూమ్నీ సంఘాలూ, అలూమ్నీ ట్రస్ట్‌లూ తప్పనిసరిగా ఈ పనికి పూనుకోవాలి.

ఈ విషయంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ఒక అడుగు ముందుకు వేసి ఆదర్శంగా నిలిచింది. ఆ కళాశాల ప్లాటినం జూబ్లీని పురస్కరించుకుని 'ఐవీ సుబ్బారావు స్మారక కమిటీ' పేరుతో కొందరు పూర్వ విద్యార్థులు 75 సంవత్సరాల కళాశాల చరిత్రను 'ఒక నేల.. అనేక ఆకాశాలు'గా తీసుకు వచ్చి నవ చరితకు శ్రీకారం చుట్టారు. మూడు సంకలనాలు తీసుకువచ్చారు. వీరిని రోల్ మోడల్‌గా తీసుకుని అన్ని సంస్థలూ ఈ పని చేపట్టాలి.

– వలేటి గోపీచంద్, హైదరాబాద్

తెలుగు భాష గౌరవం పెరగాలంటే...

అభిప్రాయం



వాగుమూడి లక్ష్మీ రాఘవరావు

మన తెలుగు సాహిత్యంలో, తెలుగు భాషలో వేద పురాణేతిహాసాల పారిభాషిక పదజాలం, పూజాది కార్యక్రమాలకు సంబంధించిన పారిభాషిక పదజాలం, వ్యవసాయ సంబంధ పారిభాషిక పదజాలం, కుల వృత్తులకు సంబంధించిన పారిభాషిక పదజాలం కొంత ఉంది. అయితే ఇది ఆధునిక సమాజానికి ఏమాత్రం సరిపోదు. ఆధునిక సమాజంలో రకరకాల వైద్య సంబంధ, విద్యా సంబంధ, బ్యాంకు సంబంధ, షాపులకు సంబంధించిన, మరెన్నో విషయాలకు సంబంధించిన పారిభాషిక పదాలు ఆంగ్లంలోనే ఉంటున్నాయి. నేటి జనం ఆయా పదజాలం మొత్తం అనుభవంలోకి తెచ్చుకుంటే చాలు, అంతో ఇంతో కొంత ఆంగ్లం మాట్లాడటం వచ్చేస్తుంది. ఇలాంటి నేపథ్యంలో ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలన్న వాదన అశాస్త్రీయం. పేదవాడు ఈ ఆధునిక ప్రపంచంలో తన బిడ్డలు మోసపోకూడదని ఇంగ్లీషు మీడియంలో చదివించడానికి సిద్ధపడితే అది అశాస్త్రీయం అంటున్నారు. అలా అనేవారు మాత్రం తమ బిడ్డలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నారు.

ఈ వాస్తవాలను కళ్ళార చూస్తుంటే మన సంప్రదాయ తెలుగు కవులూ, రచయితలూ వివిధ రంగాలకు చెందిన స్థితిపరులూ పక్షపాత ధోరణిలో వ్యవహరిస్తున్నారని సులభంగా తెలిసిపోతుంది. మన గత తెలుగు పండితులు ఎక్కువ శాతం తమ భావాజాలాన్ని పద్య, గద్య, గేయ ప్రక్రియల్లో కుప్పించినంతగా, సశాస్త్రీయ తెలుగు పారిభాషిక పదజాలాన్ని సృష్టించడానికి తమ దృష్టి పెట్టలేదన్నది అక్షర సత్యం. ఎందరెందరో మహానుభావులు తెలుగు సాహితీ ప్రపంచంలో శతావధానులుగా, అష్టావధానులుగా రకరకాల ప్రక్రియలలో పుస్తకాలు రాసి వివిధ బిరుదులతో కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించారు. కానీ గణిత, భౌతిక, రసాయన, జీవ శాస్త్రాదుల అభివృద్ధికి వీరి మేధ ఉపయోగపడలేదు. ఆ యా సైన్స్, టెక్నాలజీ రంగాలలో ముందుకు వెళ్లాలంటే ఇంగ్లీష్ భాషలోనే



సంబంధిత పుస్తకాలు ఉంటాయి. అందుకే ఆంగ్ల మాధ్యమం ఈ పోటీ ప్రపంచంలో పిల్లల మనుగడకు ఎంతో ఉపయోగపడుతుంది. సంస్కృత భాష ప్రభావంతో తెలుగు భాషా సాహిత్యం మహోన్నతంగా అభివృద్ధి చెందింది. అయితే నేల విడిచి సాము చేసి నట్లు మూలాలను విడిచి భావజాల సమరాలతో కాలం గడిపింది.

మనకు ఎందరెందరో ఋషులు, మహర్షులు, బ్రహ్మర్షులు, దేవర్షులు ఉన్నారు. వారు చెప్పినవన్నీ గొప్ప అనుకోవడం ఎంత పొరపాటో, వారు చెప్పిన దానిలో ఏం లేదనుకోవడం అంతకు మించిన పొరపాటు అవుతుంది. వారు చెప్పిన అంశాల మూలాల్లోకి వెళ్ళి, ఆ మూలాలను తెలుగు పద్యాల్లోనూ, కవితలలోనూ, పాటలలోనూ, వచనాల్లోనూ నేటి విద్యార్థులకు అందించగలిగితే తెలుగు భాషకు మంచి గౌరవమే దక్కుతుంది. ఇంగ్లీషు మీడియానికి దీటుగా నిలబడుతుంది. అలా కాకుండా పూర్వీకులు చెప్పిన పద్యాలనే చెబుతాము. వారి భావాలనే ఆధునిక సమాజానికి అనుకూలంగా చెబుతాము అంటే నేటి విద్యార్థులు అవి వినడానికి సిద్ధంగా లేరు. భారతదేశ విద్య విదేశీ సంస్కృతికి బానిసవుతుందని కొందరు ఆవేశపరులు ఆంగ్లాన్ని దుమ్మెత్తి పోస్తూనే వారి బిడ్డలను మాత్రం ఇంగ్లీష్ మీడియంలోనే చదివిస్తున్నారు.


భారతదేశం మన మాతృభూమి. ఇది అన్ని సంస్కృతులనూ సశాస్త్రీయంగా చూసిన భూమి. కాలాన్ని నమ్మిన భూమి. కొందరు కట్టుకథలు ఎన్ని పుట్టించినా అవి కాలం ముందు తలవంచక తప్పదు. కాబట్టి విద్యా ప్రపంచాన తెలుగు భాషకు గౌరవం పెరగాలంటే ఇంగ్లీష్ మీడియం తప్పక ఉండాలి.

అప్పుడే మన తెలుగు పండితుల పరిశోధన, మేధా సామర్థ్యాలు కేవలం కవిత్వంలోనే కాక, తెలుగు భాష పారిభాషిక పద రచనకు ఉపకరిస్తాయి. కేవలం సాహిత్యానికి ఉపయోగ పడే భాషకు మనుగడ తక్కువ అని ఏనాడో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అన్నారు.

వ్యాసకర్త విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు
మొబైల్: 98494 48947

ఇది శుభాల మాసం

రమజాన్ మాసం వచ్చేసింది. ఇది వరాల వసంతం. పవిత్ర రమజాన్‌లో అన్నీ శుభాలే. మొదటి పదిరోజులు కారుణ్య భరితమైనవి కాగా రెండవ పదిరోజులు క్షమాపణ దినాలు. ఇక మూడవ పది రోజులు నరకాగ్ని నుండి విముక్తి ప్రసాదించేవి. ఉపవాసం ప్రారంభం కాగానే దైవకారుణ్యం వర్షించడం మొదలవుతుంది. పదకొండో రోజు (రెండవ దశ)లోకి ప్రవేశించగానే దైవం తన దాసుల తప్పులను క్షమించి వేస్తాడు. మూడవ దశలోకి చేరుకోగానే నరక భయం నుండి విముక్తి కలుగుతుంది.



రుజుమార్గం

దైవాదేశాలను పాటిస్తూ, సత్కార్యాలు ఆచరిస్తూ, దుర్మార్గాలకు దూరంగా ఉండే వారికి ప్రతి నెల, ప్రతి రోజు, ప్రతి క్షణమూ కారుణ్య భరితమే. అయితే రమజాన్‌లో మాత్రం దైవకారుణ్యం విశేషంగా వర్షిస్తుంది. అందుకని ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మనస్ఫూర్తిగా, ఆత్మసంతోషంతో వ్రతం పాటించాలి. నియమబద్ధంగా నమాజులు చేయాలి. తరావీహ్‌లు ఆచరించాలి. నఫిల్ ఆరాధనల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పవిత్ర ఖురాన్‌ను అర్థం చేసుకుంటూ చదివే ప్రయత్నం చెయ్యాలి.

ఒక విద్యార్థి పరీక్షల తరుణంలో ఎలా శ్రమిస్తాడో విశ్వాసులు రమజాన్‌లో అలా శ్రమించాలి. చదువును నిర్లక్ష్యం చేసి పరీక్షలను పట్టించుకోకపోతే విద్యార్థి ఎలా నష్టపోతాడో, రమజాన్ శుభ తరుణంలో అలక్ష్యంగా వ్యవహరిస్తే విశ్వాసులు కూడా అలాగే నష్టపోతారు. అందుకని ఉపవాసం ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకొని పాటించాలి. కళ్ళు–చెవులూ, కాళ్ళు–చేతులూ, నోరూ... అన్ని అవయవాలూ ఉపవాసం ఉండాలి. కేవలం పస్తులుండడమే 'రోజా' కాదు. 'రోజా' స్థితిలో కళ్ళు చెడు చూడకూడదు. చెవులు చెడు వినకూడదు. నోరు అసభ్యం పలకకూడదు. కాళ్ళు చేతులతో చెడువైపుకు వెళ్ళకూడదు. మనసులో చెడు తలంపులు రాకూడదు. అప్పుడే 'రోజా' పరిపూర్ణమవుతుంది. ఇలాంటి 'రోజా' మాత్రమే సత్ప్రభావాన్ని చూపగలుగుతుంది. భావి జీవితానికి దిక్సూచిగా నిలవగలుగుతుంది.

ఇలాంటి స్థితినే పవిత్ర ఖురాన్ 'తఖ్వా' అని పేర్కొంది. కనుక పూర్తి స్పృహతో, చైతన్య స్ఫూర్తితో, పరలోక ప్రతిఫలాపేక్షతో వ్రతం పాటించాలి. దైవం అందరికీ రమజాన్ శుభాలనూ సమృద్ధిగా ప్రసాదించాలని కోరుకుందాం.

– ఎమ్.డి. ఉస్మాన్ ఖాన్
(పవిత్ర రమజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా)

క్లుప్తంగా...

జీవో నంబర్ 317 సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

- 317 జీవో బాధితులకు మంత్రి దామోదర రాజనర్సింహ హామీ



మంత్రి దామోదరకు వినతి పత్రం ఇస్తున్న 317 జీవో బాధితులు

సాక్షి, హైదరాబాద్: ఉద్యోగులకు ఇబ్బందులు కలిగిస్తోన్న జీవో నంబర్ 317 గురించి మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు. 317 జీవో బాధితులు ఆదివారం మంత్రి దామోదరను మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ జీవో కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, మంత్రివర్గ ఉపసంఘం తీసుకోబోయే నిర్ణయం కారణంగా స్థానికత, పదోన్నతులు, బదిలీలు, స్పౌస్ కేసులు వంటి సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు. ఈ మేరకు మంత్రికి వినతి పత్రం అందజేశారు. కాగా, జీవో 317 బాధితుల సమస్యలను విన్న మంత్రి దామోదర సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యపై కేబినెట్ సబ్‌కమిటీలో అధ్యయనం చేసి ఉద్యోగులకు న్యాయం చేస్తామని మంత్రి హామీనిచ్చారు. రాజనర్సింహను కలిసిన వారిలో రాపోలు శేఖర్, నిరీక్షణ, దీపిక, అనిత తదితరులున్నారు.

17న లాయర్ల రాష్ట్రస్థాయి సమావేశం

- బీజేపీ నేత రామచంద్రరావు

సాక్షి, హైదరాబాద్: ఈ నెల 17న హైదరాబాద్‌లో న్యాయవాదులతో రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మోదీ నేతృత్వంలో మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడేందుకు న్యాయవాద వృత్తిలో ఉన్న వారి సహాయ, సహకారాలను కోరేందుకు ఈ భేటీ నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలోని మేధావులు, ఇతర వర్గాల వారిని ఆకర్షించడంలో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపడతామన్నారు. త్వరలోనే వివిధ రంగాల నిపుణులు, మేధావులతో కూడా విడిగా ఓ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్న భేటీలకు కేంద్రమంత్రులు కిరణ్ రిజిజు, అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆంథోని రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సరిదిద్దకపోతే యుద్ధమే

- గురుకుల టీచర్ల నియామకాల్లో 4 వేల మందికి అన్యాయం: కృష్ణయ్య



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్ (హైదరాబాద్): గురుకుల టీచర్ల నియామకాల్లో జరిగిన అవకతవకలతో 4 వేల మందికి అన్యాయం జరిగిందని, దానిని సరిదిద్దకపోతే అభ్యర్థులతో కలిసి ప్రభుత్వంపై యుద్ధం చేస్తా మని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల నియమించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల సొసైటీ టీచర్ల నియామకాల లో గందరగోళం, అక్రమాలు జరిగాయన్నారు. దీంతో 4 వేల మందికి ఉద్యోగాలు రాకుండా పోయాయని చెప్పారు. పోస్టులను అవరోహణ క్రమంలో నింపకుండా బోర్డు ఉద్దేశపూర్వకంగా బ్యాక్‌లాక్ పోస్టులు మిగిలే విధంగా భర్తీ ప్రక్రియను చేస్తున్నదన్నారు. నియామక ప్రక్రియలో 3 వేలకుపైగా పోస్టులను ఉద్దేశపూర్వకంగా మిగిల్చి గందరగోళం చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రకటించేటప్పుడు అప్పటి గురుకుల బోర్డు కార్యదర్శి అవరోహణ క్రమంలో పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారని, కానీ ఇప్పుడు విరుద్ధంగా భర్తీ ప్రక్రియను చేపడుతున్నారన్నారు. అత్యున్నత స్థాయి నుంచి కింద స్థాయి వరకు పోస్టులను భర్తీ చేసినట్లయితే 9,210 పోస్టులను బ్యాక్‌లాగ్ లేకుండా భర్తీ చేయవచ్చని చెప్పారు.

అటవీ అధికారుల సంఘం నూతన కార్యవర్గం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అటవీ అధికారుల సంఘం కొత్త కార్యవర్గం ఏర్పడింది. సంఘం అధ్యక్షుడిగా వి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా వినయ్ కుమార్ సాహు, జనరల్ సెక్రటరీగా డి.సుధాకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా వి.చంద్రశేఖర్, ట్రెజరర్‌గా ఎస్.మాధవరావు బాధ్యతలు చేపట్టారు. ఆదివారం అరణ్య భవన్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కొత్త కమిటీ తరఫున త్వరలోనే అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ఉన్నతాధికారులను కలుస్తామని జనరల్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

భార్యను చంపి.. చెత్త డబ్బాలో పెట్టి

- ఆస్ట్రేలియాలో హైదరాబాదీ దారుణం
- మృతురాలి స్వస్థలం ఏఎస్‌రావు నగర్
- కొడుకును నగరంలో వదిలి వెళ్లిన నిందితుడు
- విక్టోరియా పోలీసులకు లొంగిపోయిన వైనం



శ్వేత మృతదేహాన్ని పెట్టిన చెత్త డబ్బా



అశోక్‌రాజ్

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన వివాహిత శ్వేత ఆస్ట్రేలియాలో దారుణ హత్యకు గురైంది. పాయింట్ కుక్ ప్రాంతంలోని మిర్కా వేలో ఇటీవల ఈ దారుణం చోటు చేసుకుంది. విక్టోరియా బిక్లీలోని కచ్చా రోడ్డు పక్కన చెత్త డబ్బాలో ఉన్న మృతదేహాన్ని విక్టోరియా పోలీసులు గుర్తించారు. తర్వాత హతురాలి భర్తే వచ్చి లొంగిపోవడంతో అతన్ని అరెస్టు చేశారు. మీడియా కథనాల ప్రకారం.. నగరంలోని ఏఎస్ రావు నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నేత బాలశెట్టి గౌడ్ కుమార్తె మధుగాని చైతన్య అలియాస్ శ్వేత కొన్నేళ్ల క్రితం వరికుప్పల అశోక్ రాజ్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. ఇతను కూడా హైదరాబాద్ వాసే అని తెలుస్తోంది. కాగా వీరి పెళ్లిని ఇరుపక్షాల కుటుంబాలు అంగీకరించలేదని సమాచారం.

కత్తితో పొడిచి, బెడ్‌షీట్‌లో చుట్టి..

వివాహానంతరం అశోక్‌రాజ్, శ్వేత ఆస్ట్రేలియాలో ఉంటున్నారు. వీరికి మూడేళ్ల వయసున్న కుమారుడు ఉన్నాడు. అయితే కొన్నాళ్లుగా భార్యభర్తల మధ్య విభేదాలు నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల తమ ఇంట్లోనే శ్వేతను కత్తితో పొడిచి చంపిన అశోక్ శవాన్ని బెడ్‌షీట్‌లో చుట్టి ఆకుపచ్చ రంగు చెత్త డబ్బాలో పెట్టాడు. తన వాహనంలో ఆ డబ్బాను పెట్టుకుని మిర్కా వేకు 82 కిమీ దూరంలో ఉన్న బిక్లీ ప్రాంతంలోని ఓ నిర్మానుష్యమైన కచ్చా రోడ్డు పక్కన పొదల్లో పడేశాడు. అనంతరం తన కుమారుడిని తీసుకుని హైదరాబాద్ వచ్చాడు. బాలుడిని తమ ఇంట్లో వదిలేసి మళ్లీ ఆస్ట్రేలియా వెళ్లిపోయాడు. ఈ లోపు బిక్లీ ప్రాంతానికి చెందిన స్థానికులు అనుమానాస్పదంగా పడి ఉన్న చెత్త డబ్బాను గుర్తించారు. దీంతో విక్టోరియా పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం పరీక్షలకు పంపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన నేపథ్యంలో హతురాలు శ్వేత అని, ఆమె భర్త తన కుమారుడితో కలిసి ఇటీవలే హైదరాబాద్ వెళ్లినట్లు గుర్తించారు. అయితే హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియా తిరిగి వెళ్లిన అశోక్ విక్టోరియా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో వారు అశోక్‌ను అరెస్టు చేశారు.

సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా..

శ్వేత మృతదేహంతో కూడిన డబ్బా పడున్న మార్గం పెద్దగా వినియోగంలో ఉండదని, రోజుకు కేవలం రెండుమూడు వాహనాలు మాత్రమే తిరుగుతూ ఉంటాయని బిక్లీలోని స్థానికులు అక్కడి మీడియాకు చెప్తున్నారు. మిర్కా వే ప్రాంతంలో తరచుగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనే శ్వేత... ఇరుగుపొరుగు వారికి అవసరమైనప్పుడు, కీలక రోజుల్లో భోజనం తదితరాలను అందజేసేదని తెలుస్తోంది. దీంతో ఆమె హత్య విషయం తెలిసిన స్థానికులు షాక్‌కు గురయ్యారు. శ్వేత వ్యవహారశైలిని ప్రతి ఒక్కరూ స్మరించుకుంటున్నారని ఆస్ట్రేలియన్ మీడియా వెల్లడించింది. ఆమె మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించే అవకాశం లేదని, అక్కడే అంత్యక్రియలు జరుగుతాయని తెలుస్తోంది.

‘ధరణి’ పరిష్కారం పేపర్‌పైనే!

▶ మొదటి పేజీ తరువాయి

ఉద్దేశం నెరవేరలేదన్న భావనలో రెవెన్యూ వర్గాలు ఉన్నాయి.

క్షేత్రస్థాయిలో గందరగోళం

రాష్ట్రవ్యాప్తంగా ధరణి పోర్టల్‌లో పరిష్కారం కోసం వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 76,382 దరఖాస్తులను రెవెన్యూ యంత్రాంగం వివిధ స్థాయిల్లో పరిష్కరించింది. తహసీల్దార్, ఆర్డీవో, జేసీ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లో ఆయా దరఖాస్తులు పరిష్కారమయ్యాయి. కానీ ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కాలేదు. ప్రస్తుతం ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి కేవలం కలెక్టర్లు, సీసీఎల్ఏ వద్ద మాత్రమే డిజిటల్‌తోపాటు అధీకృత లాగిన్‌లు ఉన్నాయి. తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు లాగిన్‌లు లేవు. గతంలో తహసీల్దార్లకు డిజిటల్ లాగిన్‌లు ఇచ్చినా.. దరఖాస్తులను పరిష్కరించినట్టుగా పేర్కొని అప్‌డేట్ చేసే అధీకృత లాగిన్‌లు లేవు. అధీకృత లాగిన్‌లు ఇచ్చేందుకు మరో 10–20 రోజుల సమయం పడుతుందని ‘ధరణి’ నిర్వహణ కంపెనీ చెప్తున్నట్టు తెలిసింది.

గడువు ముగిసిపోయినా..

స్పెషల్ డ్రైవ్ ప్రారంభానికి ముందే.. అన్నిస్థాయిల్లో అధీకృత లాగిన్‌లు ఇవ్వాలని పోర్టల్ నిర్వహణ కంపెనీని కోరినట్టు రెవెన్యూ వర్గాలు చెప్తున్నాయి. కానీ కంపెనీ ఇప్పటివరకు ఆ లాగిన్‌లు ఇవ్వలేదని.. పరిష్కారమైన దరఖాస్తుల్లోని భూముల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసే వీలు లేకుండా పోయిందని అంటున్నాయి. స్పెషల్ డ్రైవ్ కోసం ప్రభుత్వం పెట్టిన గడువు కూడా ముగిసింది. దరఖాస్తులు ఇంకా భారీగా పెండింగ్‌లో ఉండటంతో డ్రైవ్‌ను పొడగించాలని సర్కారు భావిస్తోంది. ఈ నేపథ్యంలో అన్నిస్థాయిల్లో లాగిన్‌లు వచ్చేదాకా పరిష్కారమైన దరఖాస్తుల వివరాలన్నీ కలెక్టర్ల లాగిన్‌లకు పంపి అక్కడి నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని రెవెన్యూ వర్గాలు చెప్తున్నాయి. ఇప్పటికే తీవ్ర పని ఒత్తిడి మధ్య ఉన్న కలెక్టర్ల పరిధిలో ఈ ప్రక్రియ కష్టమని స్పష్టం చేస్తున్నాయి.

స్పెషల్ డ్రైవ్‌కు అభ్యంతరం చెప్పినా..?

వాస్తవానికి ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టవద్దనే చర్చ ఉన్నతస్థాయిలో జరిగినట్టు తెలిసింది. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వద్ద జరిగిన చర్చల సందర్భంగా.. రెవెన్యూ శాఖలోని ముఖ్య అధికారి ఒకరు స్పెషల్ డ్రైవ్ నిర్వహణకు అభ్యంతరం చెప్పారని, ఎన్నికల కోడ్ వస్తే ఆపేయాల్సి వస్తుందని సూచించారని సమాచారం. ఎన్నికల కోడ్‌కు, ధరణి సమస్యల పరిష్కారానికి ఎలాంటి సంబంధం ఉండదని.. 2017లో ప్రారంభమైన ఈ ప్రక్రియకు ఎన్నికల కోడ్‌తో ముడిపెట్టాల్సిన అవసరం లేదని ధరణి కమిటీలోని ఓ సభ్యుడు చెప్పడంతో స్పెషల్‌డ్రైవ్ ప్రకటన జరిగిందనే చర్చ రెవెన్యూ వర్గాల్లో జరుగుతోంది. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం విధివిధానాలు రూపొందించే సమయంలోనూ ఇలాంటి సమస్య వచ్చిందని తెలిసింది. రాష్ట్రంలో రెగ్యులర్ సీసీఎల్ఏను నియమిస్తేనే ధరణి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం సాధ్యమవుతుందని సీఎంతో జరిగిన చర్చల సందర్భంగా ధరణి కమిటీలోని సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నట్టు రెవెన్యూ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ‘ధరణి’పై రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుంది? అన్ని స్థాయిల్లో లాగిన్‌లను ధరణి పోర్టల్ నిర్వహణ కంపెనీ ఎప్పటికి సమకూరుస్తుంది? స్పెషల్ డ్రైవ్ ఉద్దేశం ఏ మేరకు నెరవేరుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయండి

సీఎంను కోరిన డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్, ట్రెసా



సీఎం రేవంత్‌కు వినతి పత్రం ఇస్తున్న లచ్చిరెడ్డి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని రెవెన్యూ ఉద్యోగ సంఘాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరాయి. ఈ మేరకు డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ప్రతినిధులు ఆదివారం ఎంసీఆర్ హెచ్చార్డీలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని రెవెన్యూ శాఖ సమస్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, ఎస్.ఆర్ సరిత, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేశ్ పాక, అసోసియేట్ ప్రెసిడెంట్ పూల్‌సింగ్ రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, పూర్వ వీఆర్‌ఓ, వీఆర్‌ఏల పెండింగ్ సమస్యలు తహశీల్దార్ అద్దె వాహనాలకు బిల్లుల చెల్లింపు, కేడర్ స్ట్రెంగ్త్ పెంపు తదితర అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే రెవెన్యూ విభాగాన్ని బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.

రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి: ట్రెసా

సీపీఎస్ రద్దు, గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ, సముచిత పీఆర్సీ లాంటి రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ట్రెసా ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బీజేపీలోకి గొడెం నగేశ్, సీతారాంనాయక్

- మాజీ ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, సైదిరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాసులు కూడా...



తరుణ్ ఛుగ్ సమక్షంలో బీజేపీలో చేరుతున్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు

సాక్షి, న్యూఢిల్లీ: బీఆర్‌ఎస్ మాజీ ఎంపీలు గొడెం నగేశ్, సీతారాంనాయక్‌లు బీజేపీలో చేరారు. ఆదివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ తరుణ్ ఛుగ్, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి, సభ్యత్వ రశీదు అందజేశారు. వీరితోపాటు కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు, హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, పెద్దపల్లి కాంగ్రెస్ నాయకుడు గోమాత శ్రీనివా సులు కూడా పార్టీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నియోజక వర్గానికి జలగం వెంకటరావు, ఆదిలాబాద్‌కు గొడెం నగేశ్, మహబూబాబాద్‌కు సీతారాం నాయక్ పేర్లు బీజేపీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో చేరికల అనంతరం లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ...లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటు కావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు.

యాసంగి పంటలకు సాగు నీరివ్వండి

- మంత్రి ఉత్తమ్‌కు హరీశ్‌రావు లేఖ



సిద్దిపేట జోన్: సిద్దిపేట జిల్లా రైతుల ప్రయోజనాల దష్ట్యా యాసంగి పంటలకు తక్షణం సాగునీరు అందించాలని మాజీమంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి లేఖ రాశారు. సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో సాగు చేస్తున్న యాసంగి పంటలు చేతికి రావాలంటే వెంటనే నీరు ఇవ్వాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. గడిచిన నాలుగు ఏళ్లుగా రైతులకు ఇబ్బందులు రాకుండా సకాలంలో సాగునీరు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అలసత్వం వహిస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితి చూస్తే అర్థమవుతోందని పేర్కొన్నారు. రైతులు కొత్త బోర్లు వేసి అప్పుల పాలవుతున్నారని, వ్యవసాయ బావుల పూడికతీత పనులు మళ్లీ మొదలయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ దుస్థితిని అధిగమించేందుకు వెంటనే రంగనాయక సాగర్‌లోకి ఒక టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. మల్లన్న సాగర్ నుంచి తక్షణమే నీరు విడుదల చేయాలని, అన్నపూర్ణ రిజర్వాయర్‌లో ఒక టీఎంసీ నీరు నిల్వ ఉండేలా చూడాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. రాజకీయాలు కాకుండా రైతుల ప్రయోజనాల గురించి ఆలోచించాలన్నారు. రైతులకు పరిష్కారం చూపకుంటే పోరాటాలకు సిద్ధం అవుతామని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకి నేడే శ్రీకారం

▶ మొదటి పేజీ తరువాయి

డిజైన్లను ప్రభుత్వమే తయారు చేయించింది. అందులో తప్పనిసరిగా ఒక వంట గది, టాయిలెట్ ఉండనున్నాయి. ఈ డిజైన్లను సీఎం రేవంత్ సోమ వారం జరిగే కార్యక్రమంలో ఆవిష్కరించే అవకాశం ఉంది. ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియో జకవర్గం పరిధిలో 3,500 ఇళ్లను నిర్మించేందుకు 2024–25 మధ్యంతర బడ్జెట్‌లో రూ.7740 కోట్లను ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే.

యాదాద్రి నుంచి భద్రాచలానికి సీఎం

సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం హైదరాబాద్‌లో బయలుదేరి తొలుత యాదగిరిగుట్టకు చేరుకుంటారు. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం భద్రాచలం రానున్నారు. భద్రాచలంలో కొలువైన శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుంటారు. మధ్యాహ్నం భద్రాచలం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవం ముగిసిన తర్వాత సీతారామా ప్రాజెక్టుతో పాటు సాగునీటి రంగానికి సంబంధించిన ఇతర అంశాలు, భద్రాచలం ఆలయ అభివృద్ధిపై అధికారులతో సీఎం సమీక్షాసమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత మణుగూరు చేరుకుని అక్కడ సాయంత్రం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం హెలికాప్టర్‌లో తిరిగి హైదరాబాద్‌కు వెళ్తారు.

ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుపై క్రిమినల్ కేసు

- నమ్మకద్రోహం సహా వివిధ ఆరోపణల కింద నమోదు
- ఇప్పటికే అక్రమ ఫోన్‌ట్యాపింగ్ ఆరోపణలతో సస్పెన్షన్
- తాజాగా పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏఎస్పీ రమేశ్
- లోతైన దర్యాప్తు నిమిత్తం త్వరలో మరో విభాగానికి అప్పగింత



సాక్షి, హైదరాబాద్/పంజగుట్ట: అక్రమ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై సస్పెండైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావుపై హైదరాబాద్‌లోని పంజగుట్ట పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎస్ఐబీ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న డి.రమేశ్ ఫిర్యాదు మేరకు.. కుట్ర, నమ్మకద్రోహం, నేరపూరిత చర్యలు, ప్రజా ఆస్తుల విధ్వంసం తదితర సెక్షన్ల కింద ఆదివారం ఈ కేసు నమోదైంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరికొందరి పాత్ర కూడా ఉన్నట్టు అనుమానాలున్న నేపథ్యంలో లోతైన దర్యాప్తు కోసం ఈ కేసును త్వరలోనే మరో విభాగానికి బదిలీ చేయనున్నట్టు తెలిసింది. కేసులోని వివరాలు, ఇతర విశ్వసనీయ సమాచారం ప్రకారం.. నల్లగొండ జిల్లాలో పనిచేస్తూ ఇన్‌స్పెక్టర్ హోదాలో 2018లో ఎస్ఐబీలోని ప్రవేశించిన దుగ్యాల ప్రణీత్‌రావుకు 2023లో డీఎస్పీగా యాక్సిలేటరీ పదోన్నతి లభించింది.

ప్రత్యేకంగా కంప్యూటర్లు పెట్టుకుని..

ప్రణీత్‌రావు ఎస్ఐబీలోని మిగతా అధికారుల మాదిరిగా కాకుండా భిన్నంగా విధులు నిర్వర్తించారు. ఎస్ఐబీ కార్యాలయంలో ప్రత్యేకంగా రెండు గదులను వాడుకున్నారు. 17 అత్యాధునిక కంప్యూటర్లు ఏర్పాటు చేసుకుని.. వాటి కోసం హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకున్నారు. ఈ క్రమంలో మావోయిస్టులు, ఉగ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల పేరుతో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేసినట్టు ఫిర్యాదులు ఉన్నాయి. ప్రణీత్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ నిఘాకు సంబంధించిన అనేక వివరాలను తన వ్యక్తిగత డ్రైవ్‌లలో భద్రపరుచుకున్నట్టు తెలిసింది. గత ఏడాది డిసెంబర్ 4న రాత్రి ఎస్ఐబీ కార్యాలయానికి వచ్చిన ప్రణీత్‌రావు అక్కడి సీసీ కెమెరాలను ఆపేశారు. కంప్యూటర్లలోని సమాచారాన్ని డిలీట్ చేయడంతోపాటు ఎస్ఐబీకి చెందిన 42 హార్డ్‌డిస్క్‌లను ఎత్తుకెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 1,600 పేజీల కాల్‌డేటాను కూడా ప్రణీత్‌రావు తగులబెట్టినట్టు అంతర్గత విచారణలో తేలింది. ఎస్ఐబీకి చెందిన హార్డ్‌డిస్క్‌లను తీసుకుపోయిన ప్రణీత్‌రావు ఆ స్థానంలో కొత్తవి పెట్టినట్టు ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ప్రణీత్‌రావుపై పంజగుట్ట పోలీసులు ఐపీసీలోని 409, 427, 201, 120 (బీ), ప్రజా ఆస్తుల విధ్వంస చట్టంలోని 3వ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని 65, 66, 70 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రణీత్‌రావు ఎస్ఐబీలో పనిచేసినప్పుడు 30 మంది సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని నిర్వహించినట్టు తెలిసింది. ఆయన చేసిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల వెనుక కొందరు పెద్దల పాత్ర ఉన్నట్టు ఆరోపణలున్నాయి.

హైదరాబాద్ మెట్రో రైల్ సక్సెస్.. ఒక కేస్‌స్టడీ


- స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ తాజా సంచికలో ప్రచురణ
- ఇది అరుదైన గౌరవం: ఇండియన్ బిజినెస్ స్కూల్



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుపై ప్రతిష్టాత్మక స్టాన్ ఫోర్డ్ వర్సిటీ ప్రశంసలు కురిపించింది. విశ్వవిద్యాలయానికి చెందిన మేనేజ్ మెంట్ విద్యార్థులకు, ప్రాక్టీషనర్లకు మెట్రో ప్రాజెక్టు విజయగాథ ఒక కేస్ స్టడీగా ఆ సంస్థ ప్రచురించే స్టాన్‌ఫోర్డ్ సోషల్ ఇన్నోవేషన్ రివ్యూ (ఎస్ఎస్ఐఆర్) తాజా సంచికలో (స్ప్రింగ్–2024) ప్రచురించింది. ఇది ఒక భారతీయ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుకు దక్కిన అరుదైన గౌరవం అని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అభివర్ణించింది. ప్రపంచంలో చేపట్టిన పలు భారీ ప్రాజెక్టుల అమలులో ఎదురయ్యే అనేక సమస్యలు, వాటిని అధిగమించడానికి కావలసిన నాయకత్వ లక్షణాలు, తదితర అంశాలపై తగిన సూచనలు, పరిష్కార మార్గాలను ఈ త్రైమాసిక జర్నల్ అందజేస్తుంది. ఈ క్రమంలో వివిధ దేశాల్లోని పలు ప్రాజెక్టులపైన విస్తృత అధ్యయనాల్లో భాగంగా ఐఎస్‌బీ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ రామ్ నిడుమోలు, ఆయన బృందం హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపైన క్షుణ్ణంగా జరిపిన అధ్యయనాన్ని స్టాన్ ఫోర్డ్ వర్సిటీ ఒక కేస్ స్టడీగా ఎంపిక చేసుకొని ప్రచురించింది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో చేపట్టిన మెట్రో రైల్ ప్రాజెక్టును విజయవంతం చేసేందుకు సంస్థ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి బృందం అసాధారణ నాయకత్వ ప్రతిభను కనబరిచినట్లు ఈ అధ్యయనంలో పేర్కొన్నారు. ఒకదశలో ఈ ప్రాజెక్టు నిర్మాణం అసాధ్యమనే ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ క్రమంలో హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి దాన్ని సుసాధ్యం చేశారని జర్నల్‌లో ప్రశంసించారు. ప్రాజెక్టును విజయపథంలో నడిపించారని, ఇది ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనమని ఈ కేస్ స్టడీ తెలియజేసింది. హైదరాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్ట్ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అన్ని సమస్యల్లో సమర్థవంతమైన నాయకత్వ ప్రతిభను ఎన్వీఎస్ కనబరిచినట్లు జర్నల్‌లో ప్రచురితమైంది.

47% కొలువులు మహిళలకే

- వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వం



సాక్షి, హైదరాబాద్: గడిచిన మూడు నెలల్లో మొత్తం 28,942 కొలువులను భర్తీ చేయగా, అందులో 13,571 (47 శాతం) కొలువులను మహిళలు, 15,371 (51 శాతం) ఉద్యోగాలను పురుషులు దక్కించుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మహిళా రిజర్వేషన్లను హారిజాంటల్‌గా అమలు చేయాలని ఆదేశిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.3 జారీ చేయగా, దీనితో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీఆర్‌ఎస్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత మూడు నెలల్లో భర్తీ చేసిన ఉద్యోగాల్లో మహిళలు, పురుషులకు లభించిన పోస్టుల సంఖ్యతో రాష్ట్ర ప్రభుత్వం గణాంకాలను విడుదల చేసింది. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం కోటా మాత్రమే ఉన్నా, వారు ఏకంగా 47 శాతం ఉద్యోగాలను దక్కించుకున్నారని ప్రభుత్వం తెలిపింది. రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్ల విషయంలో హైకోర్టు, సుప్రీం కోర్టుల ఆదేశాల మేరకు 2022 లోనే రాష్ట్ర ప్రభుత్వం 7593 మెమో జారీ చేసిందని, దాని ఆధారంగానే ప్రభుత్వం ఇటీవల జీవో నం. 3 జారీ చేసిందని అధికారవర్గాలు తెలిపాయి.

గత మూడు నెలల్లో నియామక పత్రాలు పొందిన ఉద్యోగుల్లో స్త్రీ, పురుషుల సంఖ్యను కింది పట్టికలో చూడవచ్చు..

పోస్టు	పురుషులు	మహిళలు	మొత్తం
పోలీసు కానిస్టేబుల్స్/ తత్సమాన పోస్టులు	11,438(81%)	2,661 (19%)	14,099
స్టాఫ్ నర్స్	823 (12%)	6,133(88%)	6,956
సోషల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్స్	3,059 (39%)	4,741 (61%)	7,800
టీఎస్‌పీఎస్సీ పోస్టులు	51 (59%)	36 (41%)	87
మొత్తం	15,371(53%)	13,571(47%)	28,942

కవిత్వం ప్రవహించే నదిలా ఉండాలి

- రంగినేని ఎల్లమ్మ స్మారక పురస్కార సభలో కవి అందెశ్రీ



‘రెప్పవాలని రాత్రి’ రచయిత వంశీకృష్ణకు పురస్కారం అందజేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

సిరిసిల్ల కల్చరల్: కాలగమనాన్ని నిక్షిప్తం చేస్తూ ప్రవహించే నదిలా కవిత్వం చెప్పే వారే నిజమైన కవులు అని ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ పేర్కొన్నారు. రంగినేని సుజాత–మోహన్‌రావు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు రంగినేని మోహన్‌రావు తన మాతృమూర్తి ఎల్లమ్మ స్మారకార్థం ఏటా సాహిత్య పురస్కారం ఇస్తున్నారు. సిరిసిల్ల శివారులోని ట్రస్టు ఆవరణలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి అందెశ్రీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తోచింది రాసేసి కవిత్వంగా భ్రమించే కవులు ఉన్న కాలంలో పాటను మాత్రమే మొదటి కవిత్వంగా గుర్తించాలని అన్నారు. లోకహితాన్ని కాంక్షించనిది కవిత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. అనాథ పిల్లలకు అమ్మానాన్నలుగా మారిన రంగినేని దంపతులను అభినందించారు. సభాధ్యక్షుడు, ప్రముఖ కవి జూకంటి జగన్నాథం మాట్లాడుతూ, మనిషి, మనసు కేంద్రంగా అక్షరాలను పులుముకున్న కవిత్వం, సాహిత్యమే సజీవంగా నిలుస్తుందన్నారు. అనంతరం వరంగల్‌కు చెందిన వంశీకృష్ణ వెలువరించిన ‘రెప్పవాలని రాత్రి’ కవితా సంపుటిని ఈ ఏటి పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రచయితను సత్కరించారు. పురస్కారానికి ఎంపికైన కవితా సంపుటిని సాహితీ విమర్శకుడు ఎం.నారాయణశర్మ సమీక్షించారు. ట్రస్టు నిర్వాహకుడు రంగినేని మోహన్‌రావు, పురస్కార కమిటీ సమన్వయకర్త మద్దికుంట లక్ష్మణ్, ట్రస్టు నూతన అధ్యక్షుడు రంగినేని నవీన్‌కుమార్ తదితరులు మాట్లాడారు. అవార్డు గ్రహీత వంశీకృష్ణ స్పందిస్తూ, రంగినేని ఎల్లమ్మ పేరిట రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న పురస్కారానికి ఎంపికవడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. వేదికపై స్వాగత నృత్యం చేసిన తల్లీకూతుళ్లు బి.అనూష, యశస్వినిలను నిర్వాహకులు సత్కరించారు.

నీట్ దరఖాస్తు గడువు మార్చి 16 దాకా పెంపు

న్యూఢిల్లీ: వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ–2024 దరఖాస్తు గడువును మార్చి 16 దాకా పెంచుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్ణయం తీసుకుంది. పరీక్ష మే 5న జరగనుంది. ఇంగ్లిష్, హిందీ, తెలుగుతో పాటు 13 భాషల్లో పరీక్ష నిర్వహిస్తారు. నీట్‌కు ఈసారి రికార్డు స్థాయిలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. మార్చి 9 నాటికే ఏకంగా 25 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది కంటే ఇది 4.2 లక్షలు ఎక్కువ. గడువు పెంచడంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

కాంగ్రెస్‌లోకి బీజేపీ ఎంపీ

చండీగఢ్/న్యూఢిల్లీ/జైపూర్: లోక్‌సభ ఎన్నికల వేళ హరియాణాలో బీజేపీకి చెందిన హిస్సార్ లోక్‌సభ సభ్యుడు బ్రిజేంద్రసింగ్ ఆదివారం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఎంపీగా అవకాశమిచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ జేపీ నడ్డాలకు ఆయన కృతజ్ఞతలు తెలపడం విశేషం. హిస్సార్ నుంచి కాంగ్రెస్ తరఫున బ్రిజేంద్ర బరిలో దిగుతారని పార్టీ వర్గాల సమాచారం. మరోవైపు రాజస్తాన్‌లో కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రులు రాజేంద్ర యాదవ్, లాల్‌చంద్ కటారియాతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

ఇండొనేసియాలో వరదలు... 19 మంది దుర్మరణం

పడాంగ్: ఎడతెరిపి లేని వర్షాలు, భారీ వరదలతో ఇండొనేసియా అతలాకుతలం అవుతోంది. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడ్డ ఉదంతాల్లో సుమత్రా దీవిలో కనీసం 19 మంది దుర్మరణం పాలయ్యారని అధికార వర్గాలు ఆదివారం వెల్లడించాయి. ఏకంగా 20 వేల పై చిలుకు ఇళ్లు పూర్తిగా నీటమునిగాయి. దాంతో పలు ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. లక్ష మందికి పైగా నిర్వాసితులయ్యారు. వారంతా ప్రభుత్వం ఏర్పాటు తాత్కాలిక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు.

'సాదిక్'పై ఈడీ కేసు

న్యూఢిల్లీ: తమిళనాడుకు చెందిన డీఎంకే మాజీ నేత జాఫర్ సాదిక్ ప్రమేయమున్న అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణా వ్యవహారంపై ఈడీ ఆదివారం మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. రూ.2,000 కోట్ల విలువైన 3,500 కిలోల మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో సాదిక్‌పై నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో శనివారం కేసు నమోదు చేయడం తెలిసిందే. సాదిక్‌తో ఆర్థిక లావాదేవీలు జరిపిన డీఎంకే కీలక నేతకు అతి త్వరలో సమన్లు జారీ చేసి ప్రశ్నించాలని ఎన్‌సీబీ నిర్ణయించింది.

హస్త లా విస్తా.. బేబీ!

బహుదూరపు బాటసారికి బై బై | అవసాన దశలో వోయేజర్–1

నక్షత్రాంతర వ్యోమనౌకలో సాంకేతిక సమస్య ● 2,440 కోట్ల కి.మీ. దూరంలో స్పేస్ క్రాఫ్ట్

వోయేజర్–1. ఈ పేరే ఖగోళ శాస్త్రవేత్తలకు ఎనలేని స్ఫూర్తి. నింగికేసి ఉత్సాహంగా చూసేలా కొన్ని తరాలను పురిగొల్పిన ప్రేరణ శక్తి. అలుపెరుగని యాత్ర. కోట్లాది కిలోమీటర్ల జైత్రయాత్ర. అర్ధ శతాబ్ద కాలపు వైజ్ఞానిక పరిశోధనల సారం. మానవాళి కలలుగన్న 'సుదూర' లక్ష్యపు సాకార రూపం. గ్రహాంతర హద్దులను దాటి నక్షత్రాంతర రోదసికెగసిగిన విశ్వవిఖ్యాత వ్యోమనౌక వోయేజర్–1. అంతరిక్షంలో ఇప్పటివరకు అత్యంత ఎక్కువ దూరం ప్రయాణించిన మానవ నిర్మిత వస్తువు ఇదే. 1977 సెప్టెంబరు 5న అమెరికా ప్రయోగించిన ఈ వ్యోమనౌకది 46 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం. ఈ జనవరి నాటికి అది భూమి నుంచి 2,440 కోట్ల కిలోమీటర్ల దూరాన ఉంది. ఇప్పుడీ వ్యోమనౌకకు అంతిమ ఘడియలు ఆసన్నమయ్యాయి. గత నవంబరు నుంచి భూమికి సరైన సమాచారమివ్వడం లేదు. నాసాకు పిచ్చి పిచ్చి సందేశాలు పంపుతోంది. ఎలా చూసినా వోయేజర్–1 చరిత్ర ఇక ముగిసిన అధ్యాయమేనని అనిపిస్తోంది. అద్భుతమేదైనా జరిగితే తప్ప అది మనకిక హస్త లా విస్తా (వీడ్కోలు) చెప్పినట్టే!

వోయేజర్–1లోని ఓ కంప్యూటర్లో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో కాలిఫోర్నియాలోని పసడెనాలో జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీలో ఉన్న గ్రౌండ్ కంట్రోల్ కేంద్రానికి వ్యోమనౌక నుంచి అర్థ రహిత సమాచారం అందుతోంది. వోయేజర్–1ను నిర్మించి ప్రయోగించినప్పటి నాసా సిబ్బందిలో చాలామంది కాలం చేశారు. దాంతో తాజా సమస్యను పరిష్కరించి వ్యోమనౌకను మళ్లీ గాడిన పెట్టేందుకు దాని నిర్మాణం తాలూకు పాత పత్రాలను ముందేసుకుని శాస్త్రవేత్తలు కొన్ని నెలలుగా కుస్తీలు పడుతున్నారు. ఈ సమస్య నుంచి వ్యోమనౌక బయటపడితే అద్భుతమేనని 2010 నుంచి ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న సుజానే డాడ్ అన్నారు.

ఫ్లైట్ డేటా సిస్టమ్ లోపాలు

వోయేజర్–1లోని మూడు కంప్యూటర్లలో ఫ్లైట్ డేటా సిస్టమ్ (ఎఫ్‌డీఎస్)లో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో ఇంజనీరింగ్, సైన్స్ డేటాను భూమికి పంపే సామర్థ్యాన్ని వోయేజర్–1 కోల్పోయింది. వోయేజర్–1, 2లలో ప్రయోగ సమయంలో రెండేసి ఎఫ్‌డీఎస్‌లున్నాయి. దురదృష్టవశాత్తు వోయేజర్–1 బ్యాకప్ ఎఫ్‌డీఎస్ 1981లో విఫలమైంది. దాన్ని రీ స్టార్ట్ చేసేందుకు నాసా చేసిన ప్రయత్నం ఫలించలేదు. రెండు వోయేజర్లలోని ప్లుటోనియం ఆధారిత అణు జనరేటర్లు 2025 కల్లా పనిచేయడం మానేస్తాయని నాసా అంచనా.

– జమ్ముల శ్రీకాంత్



జంట విజయాలు...

వోయేజర్ ప్రాజెక్టులో వోయేజర్–1, 2 భాగస్వాములు. వోయేజర్–2ను వోయేజర్–1 కంటే రెండు వారాల ముందు ప్రయోగించారు. నిజానికి వీటిది కేవలం నాలుగేళ్ల మిషన్. కానీ నేటికీ విజయవంతంగా కొనసాగుతోంది. వోయేజర్–2 ప్రస్తుతం పనిచేస్తున్నా దాన్నీ సాంకేతిక సమస్యలు వేధిస్తున్నాయి. పయనీర్–10, 11 వ్యోమనౌకల యాత్రలకు కొనసాగింపుగాం గురు, శని గ్రహాల అన్వేషణకు వోయేజర్ జంట నౌకలను పంపారు. వీటితో గురు గ్రహంపై పెద్ద ఎర్ర మచ్చ, శని వలయాలు, ఈ రెండు గ్రహాల కొత్త చంద్రుళ్లకు సంబంధించి ఎన్నో విశేషాలు వెలుగు చూశాయి. వోయేజర్–1 1979లో గురుగ్రహాన్ని 3.5 లక్షల కిలోమీటర్ల దూరం నుంచి తిలకించింది. దాని చంద్రుడు 'అయో'పై క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించింది. భూమి మినహా సౌర కుటుంబంలోని తక్కిన ఖగోళ వస్తువుల్లో అగ్నిపర్వత క్రియాశీలతను కనుగొనడం అదే తొలిసారి. 1990 ఫిబ్రవరి 14న సూర్యుడికి 600 కోట్ల కిలోమీటర్ల దూరం నుంచి 'లేత నీలి చుక్క'లా కనిపిస్తున్న భూమి ఫొటోను వోయేజర్–1 కెమెరా బంధించింది. ఆ సింగిల్ పిక్సెల్ ఫొటో 'మానవాళి తన కుతాను గీసుకున్న స్వీయ చిత్తరువు'లా అనిపిస్తుంది. ఇక యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలను సందర్శించిన ఏకైక వ్యోమనౌకగా వోయేజర్–2 పేరుగాంచింది. శిలాగ్రహాలైన బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడిని అంతర గ్రహాలంటారు. వాయుమయ గురు, శని, యురేనస్, నెప్ట్యూన్లను బాహ్య గ్రహాలుగా పిలుస్తారు. 4 బాహ్య గ్రహాలను దగ్గరగా సందర్శించిన ఏకైక వ్యోమనౌకగా వోయేజర్–2 1989లో రికార్డు సృష్టించింది.

సౌరవ్యవస్థను దాటి ముమ్ముందుకు!

హీలియోస్ఫియర్. సౌరవ్యవస్థ చుట్టూ సూర్యుడు నేరుగా ప్రభావం చూపే పొడవైన బుడగ లాంటి ప్రదేశం. దీని అంచును హీలియోపాజ్ అంటారు. వోయేజర్–1 2012లోనే ఈ హీలియోపాజ్‌ను దాటేసి నక్షత్రాంతర రోదసిలోకి ప్రవేశించింది. అలా ఇంటర్ స్టెల్లార్ స్పేస్‌లోకి అడుగిడిన తొలి మానవ నిర్మిత వస్తువుగా రికార్డుకెక్కింది. 2018లో వోయేజర్–2 కూడా ఇంటర్ స్టెల్లార్ స్పేస్‌లోకి ప్రవేశించింది. కాస్మిక్ కిరణాలు, నక్షత్రాంతర ప్రాంతంలోని అయస్కాంత క్షేత్రంలో అసాధారణ అలజడులు, ప్లాస్మా కణాలపై వోయేజర్–1 అధ్యయనం చేస్తోంది. భూమి నుంచి దానికి ఆదేశం పంపడానికి 22.5 గంటలు, దాన్నుంచి డేటా స్వీకరించడానికి మరో 22.5 గంటలు.. ఇలా సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికి రమారమి రెండు రోజులు పడుతోంది.



భూమి మీది జీవం, పలు భాషల్లో శుభాకాంక్షలు, ఆడియో–విజువల్ సందేశాలతో వోయేజర్–1 వ్యోమనౌకలో పంపిన గోల్డెన్ రికార్డు

రాజ్యాంగాన్ని సవరిస్తాం!

బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై వివాదం
- తీవ్రంగా దుయ్యబట్టిన కాంగ్రెస్
- అవి వ్యక్తిగత వ్యాఖ్యలన్న బీజేపీ

బెంగళూరు/న్యూఢిల్లీ: రాజ్యాంగాన్ని సవరించేందుకు వీలుగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మూడింట రెండొంతుల మెజారిటీ కట్టబెట్టాలంటూ ఆ పార్టీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి అనంతకుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కర్ణాటకలోని కర్వార్‌లో బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ''రాజ్యాంగానికి కాంగ్రెస్ హయాంలో పలు మార్పుచేర్పులు చేసి అనవసర అంశాలతో నింపేశారు. ముఖ్యంగా హిందూ సమాజాన్ని అణగదొక్కే చట్టాలను చేర్చారు. ఇలాంటి తప్పిదాలన్నింటినీ సరి చేయాల్సి ఉంది. ఇందుకు పార్లమెంటు ఉభయ సభల్లోనూ బీజేపీకి మూడింత రెండొంతుల మెజారిటీ అవసరం'' అని హెగ్డే అన్నారు. దీనిపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో మండిపడింది. రాజ్యాంగాన్ని తిరగరాసి సర్వనాశనం చేయాలన్న బీజేపీ, ఆరెస్సెస్ రహస్య అజెండా మరోసారి బట్టబయలైందని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దుయ్యబట్టారు. ముమ్ముందు ఎన్నికలతో నిమిత్తమే లేకుండా నియంతృత్వ పాలనకు తెర తీసేందుకు మోదీ సర్కారు ప్రయత్నిస్తోందని ఎక్స్‌లో ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని ఎలాగోలా సర్వనాశనం చేయాలన్న ప్రధాని మోదీ, సంఘ్ పరివార్ ఉద్దేశాలే హెగ్డే నోట వెలువడ్డాయని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. వారికి న్యాయం, సమానత్వం, పౌర హక్కులు, ప్రజాస్వామ్యమంటే అంతులేని విద్వేషమని ఆరోపించారు. 'బీజేపీని ఓడిద్దాం, రాజ్యాంగాన్ని రక్షిద్దాం' అంటూ కాంగ్రెస్ నేతలు తమ సోషల్ అకౌంట్లలో హాష్‌ట్యాగ్ జోడించారు. దాంతో ఈ వివాదంపై బీజేపీ ఆచితూచి స్పందించింది. హెగ్డే వ్యాఖ్యలు వ్యక్తిగతమని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. వాటిపై ఆయనను వివరణ కోరతామని తెలిపారు. హెగ్డే బీజేపీ సీనియర్ నేతల్లో ఒకరు. ఆరుసార్లు ఎంపీగా గెలిచారు. కేంద్ర మంత్రిగా కూడా పని చేశారు. హిందూ అతివాద వ్యాఖ్యలతో ఆయన తరచూ వార్తల్లో నిలుస్తుంటారు.

తృణమూల్ ఒంటరి పోరు

బెంగాల్‌లో మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- ఏడుగురు సిట్టింగులు ఔట్
- మహువాకు మళ్లీ చాన్స్
- మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్, సినీ నటి రచనా బెనర్జీకి అవకాశం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆదివారం తమ అభ్యర్థులను ప్రకటించింది. తద్వారా వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయబోతున్నట్టు తేల్చేసింది. కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందని ప్రచారం జరిగినా అది ఉత్తదేనని స్పష్టమైంది. ఈసారి ఏడుగురు సిట్టింగ్ ఎంపీలను తృణమూల్ పక్కనపెట్టింది. మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్‌తో పాటు తెలుగు సహా పలు భాషల చిత్రాల్లో నటించిన రచనా బెనర్జీ వంటి కొత్తముఖాలకు అవకాశం కల్పించింది. 2022 ఉప ఎన్నికలో అసన్‌సోల్ నుంచి గెలిచిన బాలీవుడ్ నటుడు శత్రుఘ్న సిన్హాకు మరోసారి టికెటిచ్చారు. బసీర్హాత్‌లో సినీ నటి, సిట్టింగ్ ఎంపీ నుస్రత్ జహాన్‌ను తప్పించి మాజీ ఎంపీ హాజీ నూరుల్ ఇస్లాంను బరిలో దింపారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సందేశ్‌ఖాలీ ఈ నియోజకవర్గం పరిధిలోనే ఉంది. 23 మంది సిట్టింగుల్లో 16 మందికి టికెట్లు దక్కాయి. ఇద్దరు రాష్ట్ర మంత్రులు సహా 9 మంది ఎమ్మెల్యేలు లోక్‌సభ బరిలో దిగబోతున్నారు. గతేడాది లోక్‌సభ నుంచి బహిష్కరణకు గురైన వివాదాస్పద ఎంపీ మహువా మొయిత్రాకు టికెట్ లభించింది. కృష్ణనగర్ నుంచే ఆమె మళ్లీ బరిలో దిగుతున్నారు. ఇక బహరాంపూర్ నుంచి ఐదుసార్లు నెగ్గిన కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరిపై యూసుఫ్ పఠాన్ బరిలో దిగుతున్నారు. మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ బర్ధమాన్–దుర్గాపూర్ స్థానం నుంచి పోటీ చేయబోతున్నారు. టికెట్లు రాని నేతలకు అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని తృణమూల్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. ఆమె ఆదివారం కోల్‌కతాలో భారీ బహిరంగ సభలో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేస్తున్నామని, బీజేపీతోపాటు కాంగ్రెస్, సీపీఎం కూడా ప్రత్యర్థులేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు రెండు సీట్లే ఇస్తామని మమత గతంలో ఆఫర్ చేయడం, దానిపై ఆ పార్టీ స్పందించకపోవడం తెలిసిందే.

మోదీకి భయపడే: కాంగ్రెస్

బెంగాల్లో ఏకపక్షంగా మొత్తం లోక్‌సభ స్థానాలకూ తృణమూల్ అభ్యర్థులను ప్రకటించడంపై కాంగ్రెస్ మండిపడింది. ఇది ఏకపక్ష పోకడ అంటూ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. మమత బీజేపీకి సరెండరయ్యారని కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌధరి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడ మళ్లీ ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తారోనని భయపడే విపక్ష ఇండియా కూటమికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారన్నారు. మరోవైపు, తృణమూల్ జాబితా తమ పార్టీ మాజీలతో, బెంగాలేతరులతో నిండిపోయిందంటూ బీజేపీ ఎద్దేవా చేసింది.

15 కల్లా ఈసీల నియామకం!

అదే రోజు పీఎం కమిటీ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీగా ఉన్న రెండు కమిషనర్ పోస్టులను ఈ నెల 15వ తేదీ నాటికల్లా భర్తీ చేసే అవకాశముందని అధికార వర్గాలు ఆదివారం వెల్లడించాయి. ఇందుకోసం ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని హై పవర్ కమిటీ 15న భేటీ అవుతుందని వివరించాయి. కమిటీలో ప్రధానితో పాటు ఒక కేంద్ర మంత్రి, లోక్‌సభలో విపక్ష నేత సభ్యులుగా ఉంటారు. మీటింగ్‌కు సంబంధించి సభ్యులకు శనివారమే నోటీసు పంపినట్టు సమాచారం. ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే ఫిబ్రవరిలో రిటైరవడం, మరో కమిషనర్ అరుణ్ గోయల్ శనివారం ఆకస్మికంగా రాజీనామా చేయడం తెలిసిందే. దాంతో ముగ్గురు సభ్యులతో కూడిన ఎన్నికల సంఘంలో సీఈసీ రాజీవ్‌కుమార్ మాత్రమే మిగిలారు. కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు ఈసీ వచ్చే వారమే షెడ్యూల్ ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈసీలోని రెండు ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకు కేంద్ర న్యాయ మంత్రి, హోం శాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ శాఖ కార్యదర్శితో కూడిన సెర్చ్ కమిటీ రెండు ప్యానెళ్లను రూపొందించాల్సి ఉంటుంది. రెండు పోస్టుల భర్తీ కోసం ఒక్కో ప్యానెల్‌లో ఐదు చొప్పున పేర్లుంటాయి. వాటి నుంచి రెండు పేర్లను ప్రధాని సారథ్యంలోని కమిటీ ఖరారు చేస్తుంది. వారిని కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లుగా రాష్ట్రపతి నియమిస్తారు.

గోయల్ రాజీనామా వెనక ఏం జరిగింది: విపక్షాలు

అరుణ్ గోయల్ రాజీనామా వెనక కారణాలను బయట పెట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. సీఈసీతో విభేదాలా, లేక మోదీ ప్రభుత్వంతోనా? లేదంటే కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యయ తరహాలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై ఆయన పోటీ చేస్తారా?'' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం వంటి స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన రాజ్యాంగబద్ధ సంస్థలపై పెత్తనం చెలాయించాలని మోదీ సర్కారు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. స్వతంత్రంగా పని చేయాల్సిన ఈసీ అధికార బీజేపీ శాఖగా మారిందని శివసేన (ఉద్ధవ్) నేత సంజయ్ రౌత్ అన్నారు. టీఎన్ శేషన్ హయాంలో ఉన్న ఎన్నికల సంఘం ఇప్పుడు లేదన్నారు. గత పదేళ్లుగా ఎన్నికల సంఘం ప్రైవేట్ సంస్థగా మారుతోందని విమర్శించారు. ఎలక్షన్ కమిషన్‌లో బీజేపీ మనుషులను నియమించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ముందు అరుణ్ గోయల్ రాజీనామాకు కారణాలేమిటో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ నిలదీశారు.



ప్రమాణస్వీకారం తర్వాత ధన్‌ఖడ్, ముర్ము, మోదీతో ఖన్విల్కర్

లోక్‌పాల్ ప్రమాణస్వీకారం

లోక్‌పాల్ చైర్మన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ మాణిక్‌రావ్ ఖన్విల్కర్ (66) ఆదివారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులు పాల్గొన్నారు.

నేను డిఫరెంట్

హామీలిచ్చి మరవడం నా నైజం కాదు: మోదీ
- ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తున్నాం
- అభివృద్ధితో బుజ్జగింపు రాజకీయాలకు తెర: ప్రధాని

ఆజంగఢ్: తాను భిన్నమైన వ్యక్తినని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ''సాధారణంగా రాజకీయ నాయకులు హామీలిచ్చి, వాటిని అమలు చేయకుండా తప్పించుకుంటూ ఉంటారు. నేను మాత్రం అలా కాదు'' అని స్పష్టం చేశారు. 'మోదీ భిన్నమైన (డిఫరెంట్) మట్టితో రూపొందాడు' అన్నారు. గతంలో అధికారం చెలాయించిన ప్రభుత్వాలు ఎన్నో హామీలిచ్చాయని, కానీ వాటిని నిలబెట్టుకోలేదని విమర్శించారు. పథకాలను ప్రకటించి, వాటిని అమలు చేయకుండా ప్రజల కళ్లకు గంతలు కట్టాయన్నారు. 30–35 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వాలు చేసిన ప్రకటనలు, ఇచ్చిన హామీలను తాను సమీక్షించానని, అవి పెద్దగా అమల్లోకి రాలేదని తేలిందని వెల్లడించారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం, శంకుస్థాపనలు చేయడం, ఎన్నికల తర్వాత హామీలిచ్చిన నాయకులు, ఆ శిలాఫలకాలు కనిపించకుండాపోవడం గతంలో ఒక తంతుగా ఉండేదన్నారు. ఈ విషయంలో తాను విభిన్నమైన వ్యక్తినని మోదీ వ్యాఖ్యానించారు. ఆయన ఆదివారం ఉత్తర ప్రదేశ్‌లోని అజమ్‌గఢ్‌లో పర్యటించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు సంబంధించి రూ.42,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఢిల్లీ, కడప, హుబ్బళ్లి, బెలగావి, కొల్హాపూర్ తదితర విమానాశ్రయాల్లో కొత్త టెర్మినల్ భవనాలకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. అభివృద్ధి విషయంలో యూపీ కొత్త శిఖరాలకు చేరుకుంటోందని, దాంతో విషం లాంటి బుజ్జగింపు రాజకీయాలు బలహీనపడుతున్నాయని చెప్పారు. బుజ్జగింపు, బంధుప్రీతి రాజకీయాల్లో చాలా ప్రమాదకరమన్నారు.

ప్రాజెక్టులకు ఎన్నికలతో సంబంధం లేదు

తాను ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు రానున్న లోక్‌సభ ఎన్నికలతో సంబంధముందని ఎవరూ భావించొద్దని మోదీ అన్నారు. 2019 ఎన్నికల వేళ తానెన్నో ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని, అవి చాలావరకు పూర్తయ్యాయని గుర్తుచేశారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. అవినీతిని పరమావధిగా భావించే కుటుంబ పార్టీలు అధికారంలో ఉంటే అభివృద్ధి జరిగేది కాదన్నారు.

ఈఎఫ్‌టీఏ ఒప్పందంపై హర్షం

యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టీఏ)తో వాణిజ్య ఒప్పందంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ అసోసియేషన్‌లో సభ్యదేశాలైన ఐస్‌ల్యాండ్, లీచ్టెన్‌స్టీన్ నార్వే, స్విట్జర్లాండ్‌తో భారత్ కలిసి పని చేస్తుందని ప్రధాని అన్నారు.

వచ్చే ఏడాదే 'సముద్రయాన్': కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక సముద్రయాన్ ప్రాజెక్టును వచ్చే ఏడాది చివరికల్లా చేపడతమని కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. సముద్ర గర్భంలో అన్వేషణ కోసం దేశంలోనే తొలి మానవ సహిత డీప్ ఓషియన్ మిషన్‌కు సముద్రయాన్ అని పేరుపెట్టారు. సముద్ర ఉపరితలం నుంచి 6 కిలోమీటర్ల లోతుకు సైంటిస్టులను పంపించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ప్రాజెక్టులో భాగంగా 'మత్స్య6000' జలాంతర్గామి నిర్మాణం దాదాపు పూర్తయ్యిందని, ఈ ఏడాది ఆఖరుకల్లా పరీక్షించబోతున్నామని కిరణ్ రిజిజు తెలిపారు. సముద్రంలో 6 కిలోమీటర్ల లోతుకు కాంతి కూడా చేరలేదని, మనం జలాంతర్గామిలో సైంటిస్టులను పంపించబోతున్నామని వెల్లడించారు. సముద్రయాన్‌కు 2021లో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 'మత్స్య6000' జలాంతర్గామిలో ముగ్గురు పరిశోధకులు ప్రయాణించవచ్చు. వచ్చే ఏడాది ఆఖర్లో హిందూ మహాసముద్రంలో వారు అన్వేషణ సాగించబోతున్నారు. ప్రపంచంలో ఇప్పటి వరకు అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ మాత్రమే ఇలాంటి ప్రాజెక్టులను విజయవంతంగా చేశాయి.

పాకిస్తాన్ అధ్యక్షుడిగా జర్దారీ ప్రమాణం



ఇస్లామాబాద్: పాకిస్తాన్ 14వ అధ్యక్షుడిగా పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ) నేత అసిఫ్ అలీ జర్దారీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఖాజీ ఫయీజ్ ఈసా ఆయనతో ప్రమాణం చేయించారు. జర్దారీ పాక్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. ప్రమాణ స్వీకారోత్సవానికి పాకిస్తాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అసీమ్ మునీర్, జర్దారీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. జర్దారీ 2008 నుంచి 2013 వరకు అధ్యక్షుడిగా పనిచేశారు. అధికార కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆయన శనివారం అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే.

నెతన్యాహూతో ఇజ్రాయెల్‌కు నష్టమే: బైడెన్

విల్మింగ్టన్: గాజాలో హమాస్‌పై యుద్ధం పేరిట ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ తన సొంత దేశానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ విమర్శించారు. నెతన్యాహూ అనాలోచిత చర్యల వల్ల ఇజ్రాయెల్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతోందని అన్నారు. గాజాలో సాధారణ పౌరుల మరణాలను నియంత్రించడంలో నెతన్యాహూ దారుణంగా విఫలమవుతున్నారని ఆక్షేపించారు. బైడెన్ శనివారం మీడియాతో మాట్లాడారు. తిరుగుబాటుతో సంబంధం లేని పాలస్తీనియన్ల ప్రాణాలు కాపాడాలని, ఈ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఇజ్రాయెల్‌కు సూచించారు. గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు చేసిన దాడిని తాము ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. హమాస్‌ను వేటాడే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని వెల్లడించారు. కానీ, సాధారణ ప్రజలపై దాడి చేయడం సరైంది కాదని తేల్చిచెప్పారు. గాజాలో మరణాల సంఖ్య ఇజ్రాయెల్ చెబుతున్నదానికంటే ఎక్కువగానే ఉన్నట్లు తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. గాజాలో అమాయకుల మరణాలు ఇంకా పెరిగితే ఇజ్రాయెల్ అంతర్జాతీయ మద్దతును కోల్పోతుందని బైడెన్ కొన్ని రోజుల క్రితం హెచ్చరించిన సంగతి తెలిసిందే.

పటేల్‌కు రాహుల్ నివాళులు

గుజరాత్‌లో ముగిసిన న్యాయ్ యాత్ర

సూరత్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఆదివారం గుజరాత్ రాష్ట్రం సూరత్ జిల్లా బార్డోలీలోని స్వరాజ్ ఆశ్రమాన్ని సందర్శించారు. సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్‌కు ఘనంగా నివాళులర్పించారు. రాహుల్ యాత్ర గుజరాత్‌లో ముగిసింది. ఆయన 4 రోజుల్లో ఏడు జిల్లాలను చుట్టేశారు. 400 కిలోమీటర్లకు ప్రయాణించారు. సోమవారం యాత్రకు విరామం ఇచ్చారు. మంగళవారం మహారాష్ట్రలోని నందూర్బార్ జిల్లాలో యాత్ర పునఃప్రారంభం అవుతుంది. అక్కడ దళితుల సమ్మేళనంలో రాహుల్ పాల్గొంటారు. బార్డోలీ ఆశ్రమాన్ని స్వాతంత్య్రోద్యమంతో సన్నిహిత సంబంధముంది. 1922లో సర్దార్ పటేల్ దీన్ని స్థాపించారు. మహాత్మాగాంధీ 1936, 1941లో ఈ ఆశ్రమంలో కొన్ని రోజులు బస చేశారు.

పంజాబ్‌లో రైతుల 'రైలురోకో'

ఎంఎస్పీకి కేంద్రం తక్షణం చట్టబద్ధత కల్పించాల్సిందేనని డిమాండ్



అమృత్‌సర్ శివార్లలో పట్టాలపై రైతులు, వారి కుటుంబీకులు

చండీగఢ్: పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతోసహా ఇతర సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్‌లో రైతులు మళ్లీ ఆందోళనకు దిగారు. సంయుక్త కిసాన్ మోర్చా(రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా పిలుపు మేరకు రైల్‌రోకోలో భాగంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రైలు పట్టాలపై బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రైలురోకో జరగడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 52 ప్రాంతాల్లో రైలురోకో నిర్వహించామని రైతులు వెల్లడించారు. డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, లేకపోతే తమ పోరాటం ఉధృతం చేస్తామని వారు తేల్చిచెప్పారు. రైలురోకోలో పలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన టెస్లా కారు రివర్స్

అమెరికాలో విషాదం ● ఫార్‌మోస్ట్ గ్రూప్ సీఈఓ ఏంజెలా దుర్మరణం



వాషింగ్టన్: అమెరికాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. డ్రైవింగ్ మోడ్‌లో ఉండాల్సిన టెస్లా కారును పొరపాటున రివర్స్ మోడ్‌కు మార్చడంతో అది చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అమెరికా రిపబ్లికన్ పార్టీ సెనెటర్ మిట్చ్ మెక్‌కానెల్ బంధువు, ప్రముఖ షిప్పింగ్ కంపెనీ ఫార్‌మోస్ట్ గ్రూప్ సీఈఓ ఏంజెలా చావో(50) మృతి చెందారు. శుక్రవారం రాత్రి ఆమె తన మిత్రులతో కలిసి టెక్సాస్‌లోని ఆస్టిన్ సమీపంలో ఉన్న తన ప్రైవేట్ అతిథి గృహానికి వెళ్లారు. 900 ఎకరాల్లో ఈ ఎస్టేట్ విస్తరించి ఉంది. మిల్లర్ సెలయేర్ ఇక్కడ ఈ ఎస్టేట్ గుండా ప్రవహిస్తోంది. ఏంజెలా చావో ఓ రెస్టారెంట్‌కు వెళ్లి, రాత్రిపూట టెస్లా కారులో తన అతిథి గృహానికి బయలుదేరారు. మధ్యలో త్రీ పాయింట్ మూలమలుపు వచ్చింది. దానిని దాటే క్రమంలో ఏంజెలా గందరగోళానికి గురై పొరపాటున కారును రివర్స్ మోడ్‌లోకి మార్చారు. దాంతో అది వేగంగా వెనక్కి వెళ్లి కొలనులో పడిపోయింది. ఏంజెలా భయాందోళనకు గురై స్నేహితురాలికి ఫోన్ చేశారు. వెంటనే గెస్ట్ హౌస్ మేనేజర్, పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే కారు పూర్తిగా మునిగిపోయింది. అద్దాలు చాలా స్ట్రాంగ్‌గా ఉండటంతో వాటిని పగలగొట్టడం సాధ్యం కాలేదు. చివరికి కారును బయటకు తీసినా అప్పటికే ఏంజెలా ప్రాణాలు కోల్పోయారు. ఆమె అమెరికాలో ప్రముఖ బిలియనీర్, వెంచర్ క్యాపిటలిస్ట్ జిమ్ బ్రేయార్ సతీమణి. అమెరికా మాజీ రవాణాశాఖ మంత్రి ఎలాయినే చావోకు సోదరి అవుతారు.

హిమాచల్ ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ రేపు

న్యూఢిల్లీ: తమపై అనర్హత వేటును సవాలు చేస్తూ హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన అరుగురు కాంగ్రెస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలు పెట్టుకున్న పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరపనుంది. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా విధిగా అసెంబ్లీకి హాజరై ఓటేయాలన్న పార్టీ విప్‌ను ధిక్కరించినందుకు వారిపై స్పీకర్ కుల్‌దీప్ సింగ్ పఠానియా అనర్హత వేటు వేయడం తెలిసిందే. వారంతా రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు ఓటేయడం, దాంతో కాంగ్రెస్ అభ్యర్థిగులాంనబీ ఆజాద్ అనూహ్య ఓటమి పాలవడం తెలిసిందే.

సాక్షి హైదరాబాద్

సోమవారం । 11 । మార్చి । 2024

● వావ్.. వింటేజ్



1930 సంవత్సరానికి చెందిన ఆస్టిమ్ ఏ7, ఏ8, ఏ40.. 1960కి చెందిన ఓక్స్ వ్యాగన్ బీటిల్, 1950 డచ్, నాటిన్ మోటార్ సైకిల్, 1940 జంపర్ మోటార్ సైకిల్.. ఇలాంటి 45 వింటేజ్ వాహనాలు నగరవాసులకు కనువిందు చేశాయి. ఆదివారం నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద జరిగిన వింటేజ్ కార్ల ర్యాలీలో ఈ పాత వాహనాలు కనిపించాయి. క్లాసిక్ మోటార్ వెహికిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైడ్ ఇన్ ది పార్క్ థీంతో నిర్వహించిన కార్యక్రమంలో నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్ చుట్టూ కార్లు రయ్‌మని చక్కర్లు కొట్టాయి.

– ఖైరతాబాద్











కిడ్నీవ్యాధులపై అవగాహన అవసరం

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- గచ్చిబౌలి స్టేడియంలో 'ద రన్ ఫర్ కిడ్నీ హెల్త్'



రన్‌లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు

గచ్చిబౌలి: దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధిపై ప్రజల్లో మరింత అవగాహన అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం గచిచ్చబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ(ఏఐఎన్‌యూ) ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా నిర్వహించిన 'ద రన్ ఫర్ కిడ్నీ హెల్త్ ఫర్ ఆల్' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యాయామం, రన్నింగ్ ద్వారా మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని సూచించారు. ఏఐఎన్‌యూ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులపై అవగాహన పెంచడమే కాకుండా మంచి ఫలితాలను రాబట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను గుర్తుచేశారు. అందరికీ సమాన వైద్యచికిత్స అన్నదే కిడ్నీ డే థీమ్ అని నిర్వాహకులు తెలిపారు. కిడ్నీ వ్యాధులపై అవగాహన లేకపోవడం, కొత్త చికిత్స వ్యూహాలపై పరిమిత పరిజ్ఞానం, కిడ్నీ వ్యాధి నిపుణుల కొరత, అధిక ఖర్చుల కారణంగా రోగులకు సమాన వైద్యసేవలు అందడంలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎన్‌యూ డాక్టర్లు మల్లిఖార్జున్, డాక్టర్ పీసీ రెడ్డి, డాక్టర్ దీపక్ రాగూరి, డాక్టర్ క్రాంతి, డాక్టర్ తైఫ్, డాక్టర్ లీలా కృష్ణ, రన్నర్‌లు పాల్గొన్నారు.



రన్‌లో పాల్గొన్న రన్నర్లు

'మ్యూజింగ్ ఆఫ్ ఏ టీనేజ్ గర్ల్' ఆవిష్కరణ



మణికొండ: పద్నాలుగు ఏళ్ల బాలిక.. కవిత్వాలతో కూడిన పుస్తకం రాయడం అభినందనీయమని ఏఐజీ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. కోకాపేట జయభేరి పీక్‌లో ఆదివారం సాయంత్రం 'మ్యూజింగ్ ఆఫ్ ఏ టీనేజ్ గర్ల్' కవితా పుస్తకాన్ని ఆయనతో పాటు సైంట్ సంస్థ వ్యవస్థాపకుడు, చైర్మన్ బీవీ ఆర్ మోహన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి, ఏఎస్‌సీఐ చైర్మన్ కె.పద్మనాభయ్య ఆవిష్కరించారు. ఓక్రిడ్జ్ స్కూల్‌లో చదువుతున్న సంజన సోమవరపు ఈ పుస్కకాన్ని రచించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుస్తకంలోని కవిత్వం కౌమార భావోద్వేగాలు సమ్మిళితమై ఉన్నాయన్నారు. అనంతరం సంజన మాట్లాడుతూ.. తన తాత, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ హరిప్రసాద్ నుంచి కవిత్వం రాయాలన్న ప్రేరణ కలిగిందన్నారు. పుస్తకాన్ని తన ఉపాధ్యాయురాలు రోసలిండ్, తన తాతకు అంకితం చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో సంజన తల్లితండ్రులు రేఖ, శశితో వారి పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

శ్రీశైలంకు 'కాకర్ల' జీవిత సాఫల్య పురస్కారం



లక్డీకాపూల్: వైద్యరంగంలో సాంకేతిక నిపుణుల కొరత ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం యూసుఫ్‌గూడలోని నిమ్స్ మే నిమ్స్ పూర్వ సంచాలకుడు ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు సైంటిఫిక్ అవార్డు ప్రదానోత్సవ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కాకర్ల జీవిత సాఫల్య పురస్కారాన్ని నిమ్స్‌కు చెందిన రిటైర్డ్ సీనియర్ రేడియోగ్రాఫర్ కె.శ్రీశైలంకు ప్రదానం చేశారు. ఉత్తమ పరిశోధనా పత్రం అవార్డును చెన్నై కిల్పాక్ మెడికల్ కాలేజీ విద్యార్థిని రావి రేవతి సాధించారు. నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగర బీరప్ప మాట్లాడుతూ వైద్య అనుబంధ వృత్తి నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉందని, ముమ్ముందు ఈ విభాగాల్లో డిగ్రీ, పీజీ చేసినవారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ వైద్య అనుబంధ వృత్తి నిపుణుల మండలి చైర్మన్ డాక్టర్ విజయ కుమార్ కుతాల మాట్లాడుతూ సాంకేతిక నిపుణులకు ఎంతో క్రమశిక్షణ అవసరమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలని సూచించారు. సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ తెలంగాణ చాప్టర్ నిర్వహిస్తున్న నిరంతర బోధన కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సదస్సులో నిమ్స్ రేడియాలజీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ వై జ్యోత్స్న రాణి, ఎం ఎస్ జే ఆసుపత్రి డైరక్టర్ డాక్టర్ జయలత నేతగాని, నిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ సుజాత పట్నాయిక్, నిమ్స్ రేడియాలజిస్ట్ డాక్టర్ టి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గొంతుకోసి.. దారుణహత్య

- రాచకొండ సీపీ క్యాంపు కార్యాలయం పక్కనే ఘటన
- మృతురాలు యాచకురాలిగా గుర్తింపు




హత్యకు గురైన గుర్తు తెలియని మహిళ

నాగోలు: ఫుట్‌పాత్‌పై జీవిస్తున్న ఓ యాచకురాలు దారుణహత్యకు గురైన సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీస్‌లు తెలిపిన వివరాలు.. రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయం సమీపంలో ఎల్‌బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కనున్న పాత ఈ చలాన్ కాంపౌండ్ బూత్‌లో ఆదివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు గమనించాడు. గొంతు కోయడంతో తీవ్ర గాయాలై రక్తపు మడుగులోనే విగతజీవిగా పడి ఉంది. మృతదేహానికి కొంత దూరంలో ఒక కత్తి ఉంది. శ్రీరాములు సమాచారం ఇవ్వడంతో ఎల్‌బీనగర్ పోలీసులు అక్కడికి చేరుకొని హత్య జరిగిన పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, మృతురాలు(35) ఎల్‌బీనగర్ పరిధిలో రాక్‌టౌన్ కాలనీ సమీపంలో ఫుట్‌పాత్‌పై జీవించేదని స్థానికులు తెలిపారు. ఆమె వద్దకు ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చేవాడని, ఇద్దరూ కలిసి రాత్రిళ్లు పోలీస్ బూత్ కాంపౌండ్ వద్ద ఫుట్‌పాత్‌పై నిద్రించేవారని చెప్పారు. హత్యకు గురైన మహిళ పేరు జ్యోతి అని, ఆమెతో పాటు ఉండే వ్యక్తే హత్య చేసి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు.

నీటికి దిక్కేది..!

పెరిగిన నీటి వినియోగం

- ఇప్పటికే నిత్యం 565 ఎంజీడీల నీరు సరఫరా
- అయినా తీరని నగరవాసుల దాహార్తి
- చాలా ప్రాంతాల్లో తాగునీటికి తహతహ
- 30 లక్షల బోర్లలో అడుగంటినవి 30 శాతం
- నీటిఎద్దడి ప్రమాద ఘంటికలు



సాక్షి, సిటీబ్యూరో: వేసవికాలం ఇంకా సరిగ్గా మొదలేకాలేదు, కానీ నీటి ఇక్కట్లు షురూ అయ్యాయి. వేసవితాపం నుంచి తప్పించుకునేందుకు గటగటా నీరు తాగుదామంటే కటకటా ఏర్పడింది. అప్పుడే నీటిఎద్దడి ప్రమాదఘంటికలు మోగిస్తోంది. నగరవాసులు తాగునీటికి తహతహలాడే పరిస్థితి దాపురించింది. ఎండాకాలం ఆరంభంలోనే మంచినీటికి డిమాండ్ బాగా పెరిగింది. ఒక వైపు భూగర్భజలాలు అడుగంటి బోర్లు బావురుమంటుండగా, మరోవైపు జలమండలి రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్న నీరు ఏ మూలకూ సరిపోని పరిస్థితి నెలకొంది. 'సందట్లో సడేమియా'లాగా నల్లానీటిని వదిలిన సమయంలో కొందరు వాటికి మోటర్లు బిగించి లాగేస్తున్నారు. ఫలితంగా నీటిసరఫరా ప్రెషర్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. చుట్టుపక్కలవారు బిందెడు నీటికి కూడా నోచుకోవడంలేదు. మరోవైపు ఎగువ ప్రాంతాలవాసులకు కనీసం గొంతు తడుపుకోవడానికి గుక్కెడు తాగునీరు దక్కని పరిస్థితి నెలకొంది. ఆర్థికంగా ఉన్నవారు ఎలాగోలా ట్యాంకర్లతో తెప్పించి ట్యాంకులు, డ్రమ్ముల్లో నీరు నిల్వ చేసుకుని ఇతర అవసరాలు తీర్చుకుంటుండగా, ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు మాత్రం తాగునీటి కోసం తల్లడిల్లుతున్నారు.

90 శాతం బోర్లపై ఆధారం

హైదరాబాద్ మహానగరంలో 90 శాతానిపైగా కుటుంబాలు బోరు నీటిపైనే ఆధారపడి ఇతర అవసరాలు తీర్చుకుంటున్నాయి. నగరవ్యాప్తంగా 30 లక్షలపైగా బోర్లు ఉండగా అందులో ఇప్పటికే 30 శాతానికిపైగా బోర్ల భూగర్భజలాలు అడుగంటి చుక్కనీరు రావడంలేదు. మరో 20 శాతం బోర్ల పరిస్థితి అంతంత మాత్రమే. అయితే ఇండిపెండెంట్ గృహాలు, చిన్నపాటి అపార్ట్‌మెంట్‌లలో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, పెద్ద బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీల్లోని బోర్లు ఎండిపోవడంతో వారు ట్యాంకర్ల నీటిపై ఆధారపడి ఇతర అవసరాలు తీర్చుకుంటున్నాయి. ఇక మురికివాడలు, బస్తీలు, కాలనీలవారికి కేవలం నల్లా నీరే దిక్కు. నీటి ఎద్దడి మొదలు కావడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

నిత్యం 565 ఎంజీడీల నీరు సరఫరా

నగరానికి వివిధ జలాశయాల నుంచి ప్రతి నిత్యం సుమారు 565 ఎంజీడీ (మిలియన్ గ్యాలన్ ఫర్ డే) నీటిని సరఫరా చేస్తున్నట్లు జలమండలి అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అందులో కృష్ణా నుంచి 270 ఎంజీడీలు, గోదావరి నుంచి 172, సింగూరు, మంజీరాల నుంచి 103, ఉస్మాన్ సాగర్ నుంచి 14 ఎంజీడీల నీటిని తరలిస్తున్నట్లు పేర్కొంటోంది. వేసవి దృష్ట్యా అదనంగా మరో 15 నుంచి 20 ఎంజీడీ నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. హిమాయత్‌సాగర్ నుంచి ప్రస్తుతం నీటి సేకరణ జరగడం లేదు.

మండు వేసవిలో పరిస్థితేంటి?

వేసవి ప్రారంభంలోనే తాగునీటి తిప్పలు ఇలా ఉంటే మండువేసవిలో పరిస్థితేంటని నగరవాసులు ఆందోళనకు గురవుతున్నారు. ముమ్ముందు నీటి వినియోగం మరింత బాగా పెరిగే అవకాశాలున్నాయి. ప్రతివేసవిలో అదనంగా సుమారు 50 నుంచి 60 ఎంజీడీల డిమాండ్ ఉంటుంది. అయితే ఈసారి జలమండలి అధికారులు కేవలం 15 నుంచి 20 ఎంజీడీలను అదనంగా సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. అయితే అరకొర అదనపు ఎంజీడీలను సరఫరా చేసినా ఏమూలాలకు సరిపోని పరిస్థితి నెలకొంది.

ఫేస్‌బుక్ స్నేహం.. దోపిడీతో ముగింపు

బంజారాహిల్స్: ఫేస్‌బుక్ యాప్ పరిచయమైన వ్యక్తి.. స్నేహం పేరుతో ఓ యువకుడి సొత్తు దోచేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడుకు చెందిన సాయికిరణ్(20) శ్రీఇందు ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి తుర్కయాంజల్‌లో అద్దె గదిలో ఉంటున్నాడు. ఈ నెల 6న సాయికిరణ్ ఫేస్‌బుక్ యాప్ ఉపయోగిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి మెసెంజర్ ద్వారా పింగ్ చేశాడు. ఈక్రమంలో ఇద్దరు రెండు రోజులు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఆదివారం ఉదయం కలుద్దామని.. పంజగుట్టకు రావాలని సదరు వ్యక్తి సాయికిరణ్‌కు చెప్పాడు. దీంతో మధ్యాహ్నం 1.30 గంటలకు పంజగుట్ట వచ్చి.. గుర్తుతెలియని వ్యక్తిని కలుసుకున్నాడు. అతను వెంకటగిరి క్రాస్‌రోడ్డు వరకు తీసుకెళ్లి సాయికిరణ్‌ను అసభ్య పదజాలంతో దూషించాడు. అంతేకాకుండా సెల్‌ఫోన్, డబ్బు ఇవ్వాలని బెదిరించాడు. దీంతో సాయికిరణ్ తన వద్ద ఉన్న స్మార్ట్‌ఫోన్, రూ.4,600 నగదు ఇవ్వడంతో ఆ వ్యక్తి పరారయ్యాడు. బాధుతుడు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు.

కేన్సర్ రోగుల కోసం...

సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్(ఏఓఐ) కేన్సర్ రోగులకు చికిత్స అందించించే అధునాతన ఎథోస్ ఇంటిగ్రేటెడ్ అడాప్టివ్ రేడియో థెరపీ, ఎస్‌జీఆర్‌టీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఏఓఐ రీజినల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ప్రభాకర్, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వినీతారెడ్డిలు ఈ చికిత్స విశేషాలు, వివరాలను వెల్లడించారు. ఈ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) ఆధారిత ఎథోస్, ఎస్‌జీఆర్‌టీ చికిత్సలో భాగంగా అధునాతన సాంకేతికత, 3డి థర్మల్ కెమెరాల ద్వారా రేడియోథెరపీ సెషన్లలో ఖచ్చితత్వం వస్తుందని, చుట్టుపక్కల ఆరోగ్యకరమైన కణజాలాలకు హానీ జరగకుండా కణితిని లక్ష్యంగా చేసుకునేందుకు వీలు కల్పిస్తుందని వివరించారు. తద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యం కావటంతోపాటు దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయన్నారు. చికిత్స వ్యయం కూడా తగ్గుతుందని చెప్పారు.

సికింద్రాబాద్-విశాఖ మధ్య వందేభారత్-2

- 12న వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని
- వారానికి ఆరు రోజులపాటు సర్వీసులు



సాక్షి, సిటీబ్యూరో: అత్యాధునిక సదుపాయాలు, అత్యధిక వేగంతో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్టణానికి రెండో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పరుగులు తీసే వేళైంది. ఈ నెల 12వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ సికింద్రాబాద్‌లో ఈ ట్రైన్‌ను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో నిర్వహించనున్న ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండా ఊపి ప్రారంభిస్తారని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-విశాఖ మధ్య ఇప్పటికే నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వంద శాతానికిపైగా ఆక్యుపెన్సీతో పరుగులు తీస్తోంది. ఈ క్రమంలో ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా రైల్వేశాఖ ఈ రూట్‌లో రెండోరైలును అందుబాటులోకి తెచ్చింది. ఈ నెల 13న విశాఖపట్టణం నుంచి, 15న సికింద్రాబాద్ నుంచి వందేభారత్ సెకెండ్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. 12వ తేదీ నుంచి ప్రయాణాలను బుక్ చేసుకోవచ్చు. ఇది సికింద్రాబాద్ నుంచి విశాఖకు సుమారు ఎనిమిదిన్నర గంటల సమయంలో చేరుకోనుంది. ఈ ట్రైన్ వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో నిమిషం నుంచి 2 నిమిషాలపాటు హాల్టింగ్ సదుపాయం ఉంది.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వేళలు

- సికింద్రాబాద్–విశాఖపట్టణం(20707) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 5.05 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖకు చేరుకుంటుంది. ఇది ఉదయం 6.39 గంటలకు వరంగల్, 7.43 గంటలకు ఖమ్మం, 9.05 గంటలకు విజయవాడ, 11 గంటలకు రాజమండ్రి, ఉదయం 11.43 గంటలకు సామర్లకోట స్టేషన్లకు చేరుకుంటుంది.
- విశాఖపట్టణం–సికింద్రాబాద్ (20708) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.35 గంటలకు విశాఖ నుంచి బయలుదేరుతుంది. మధ్యాహ్నం 4.03 గంటలకు సామర్లకోట, 4.38 గంటలకు రాజమండ్రి, సాయంత్రం 6.40 గంటలకు విజయవాడ, రాత్రి 8.03 గంటలకు ఖమ్మం, 10.03 గంటలకు వరంగల్, రాత్రి 11.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది.

సిరివెన్నెల 'పాట షికారుకొచ్చింది'



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సుద్దాల అశోక్‌తేజ తదితరులు

బంజారాహిల్స్: ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆదివారం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, వక్త ఆకెళ్ల రాఘవేంద్ర రచించిన 'పాట షికారుకొచ్చింది' పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ పుస్తకంలో ప్రముఖ తెలుగు చలనచిత్ర గీత రచయిత, కీర్తిశేషులు సిరివెన్నెల సీతారామశాస్త్రి జీవిత చరిత్ర, పాటల విశ్లేషణలు పొందుపరిచారు. కార్యక్రమానికి తెలుగు సినీ గీత రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ, దర్శకుడు ఎస్వీ కష్టారెడ్డి, ఐజీ సుమతి, సిరివెన్నెల సీతారామశాస్త్రి సోదరుడు శ్రీరామశాస్త్రి విచ్చేయగా.. సీనియర్ పాత్రికేయుడు గోవిందరాజుల చక్రధర్ సభాధ్యక్షుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అశోక్‌తేజ.. సీతారామశాస్త్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పుస్తకాన్ని దీక్షగా చదవాలని ఆకెళ్ల రాఘవేంద్ర పేర్కొన్నారు. ఐజీ సుమతి మాట్లాడుతూ.. ఒక తరం మొత్తం శాస్త్రి పాటలతో ప్రభావితమయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో కిరణ్ ప్రభ, సిరివెన్నెల కుటుంబసభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

జాతి నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

–ఎమ్మెల్సీ సురభి వాణీదేవి



అవార్డు గ్రహీతలతో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు

నాంపల్లి: జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతిని పెంపొందించడంలో మహిళలదే కీలకపాత్ర అని శాసనమండలి సభ్యురాలు సురభి వాణీదేవి అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు కళామందిరంలో ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాణీదేవి మాట్లాడుతూ అమ్మగా లాలన, భార్యగా ఆలన, అక్కగా అండ, చెల్లిగా స్నేహం అందిస్తుందని, కూతురిగా ప్రేమను పంచుతుందని, ఇలా ఎన్నో రకాలుగా మహిళలు తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూనే ఉన్నారని కొనియాడారు. టీపీసీసీ అధికార ప్రతినిధి జి.హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ తన ఇంటిని నందనవనం చేస్తుందని, అలాంటి స్త్రీమూర్తికి పాదాభివందనమని అన్నారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాలకు చెందిన 30 మంది ప్రతిభావంతులైన మహిళలను విమెన్ ఐకాన్–2024 అవార్డులతో సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన బర్రెలక్క ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజాయోనా, తెలంగాణ కళా పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ పగిడిపల్లి రాజారావు, సీనియర్ పాత్రికేయుడు పి.వి.మదన్‌మోహన్, జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, తెలంగాణ నాటక సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య, సాహితీవేత్త కొల్లి రామావతి పాల్గొన్నారు.

కంటిచూపుపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

– గ్లకోమా అవగాహన వాక్‌లో నిపుణులు



గ్లకోమా అవగాహన వాక్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

బంజారాహిల్స్: మనిషి కంటిచూపుపై స్టెరాయిడ్స్ ప్రేరిత గ్లకోమా ప్రభావాన్ని వివరించేందుకు తలపెట్టిన గ్లకోమా అవగాహన వాక్‌ను ఆదివారం బంజారాహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ సిద్ధార్థ దీక్షిత్ మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు ప్రపంచ గ్లకోమా వీక్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్టెరాయిడ్ నిశ్శబ్దంగా కంటి దృష్టిపై ప్రభావం చూపుతుందన్నారు. గ్లకోమా అనేది కంటి పీడనం పెరగడంతో ఏర్పడే కంటి సమస్య అని, ఇది ఆప్టిక్ నరాలు దెబ్బతినడం ద్వారా అంధత్వానికి దారితీస్తుందని, దీని నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 2040 నాటికి గ్లకోమాతో బాధపడుతున్న రోగుల సంఖ్య 76 మిలియన్ల నుంచి 111.8 మిలియన్లకు పెరుగుతుందన్న అంచనాలు ఉన్నాయని చెప్పారు. గ్లకోమాను ముందుగా గుర్తించేందుకు వార్షిక కంటి పరీక్ష తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు బానిసలే లక్ష్యంగా..

- అక్రమంగా అధిక ధరలకు నార్కోటిక్ డ్రగ్స్ విక్రయాలు
- ముఠాలోని ముగ్గురు అరెస్టు.. పరారీలో మరొకరు..



స్వాధీనం చేసుకున్న మత్తు మందులతో నిందితులు..

సనత్‌నగర్: మత్తుకు బానిసైనవారే లక్ష్యంగా చేసుకుని అక్రమంగా అధికధరలకు నార్కోటిక్ డ్రగ్స్‌ను విక్రయిస్తున్న ముఠాలోని ముగ్గురు సభ్యులను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి భారీగా మత్తు మందులను స్వాధీనం చేసుకున్నారు. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. మారేడ్‌పల్లిలోకి చెందిన ముఠా కిషోర్ (58) తగిన విద్యార్హత లేకుండానే బేగంపేట రసూల్‌పురాలో మహావీర్ పేరిట మెడికల్ షాపు నడుపుతున్నాడు. ఆ షాపు లైసెన్స్ కూడా అవినాష్ బొల్లిశెట్టి పేరిట ఉంది. కిషోర్ బేగంపేటకు చెందిన అతని సహాయకుడు ముస్లం రాజుతో కలిసి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే నార్కోటిక్ డ్రగ్స్‌ను విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు బేగంపేట పోలీసులు, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బందితో కలిసి నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం ఆ షాపుపై దాడులు నిర్వహించి కిషోర్, రాజును అదుపులోకి తీసుకుని విచారించింది. రమేష్‌గౌడ్ అనే వ్యక్తి నకిలీ బిల్లులతో కిషోర్‌కు నార్కోటిక్ డ్రగ్స్ మెటీరియల్ సరఫరా చేస్తున్నట్లుగా గుర్తించి అతడిని కూడా అరెస్టు చేశారు. కాగా, బొలిశెట్టి అవినాష్ పరారీలో ఉన్నాడు. కిషోర్, రాజు, రమేష్‌గౌడ్‌ల వద్ద నుంచి రూ.45 వేల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాళ్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ గోవింద్‌సింగ్, బేగంపేట పోలీస్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ జ్ఞానదీప్ తదితరులు ఉన్నారు.

వారం రోజుల్లో పరీక్షలు.. అంతలోనే దుర్మరణం

- బంజారాహిల్స్‌లో రోడ్డు ప్రమాదం
- బైక్ అదుపుతప్పి టెన్త్ విద్యార్థి మృతి



భరణిసాయి లోకేష్ (ఫైల్)

బంజారాహిల్స్: వారంరోజుల్లో పదోతరగతి పరీక్షలు.. ఈలోగా స్నేహితులతో సరదాగా గడుపుదామనుకున్నాడు.. అంతలోనే ఓ విద్యార్థి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బోరబండకు చెందిన ఆటోడ్రైవర్ జగదీశ్ కుమారుడు భరణిసాయి లోకేష్(15) అదే ప్రాంతంలోని ఎస్‌వీఎస్ పబ్లిక్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 18వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానుండగా ఆదివారం ఉదయం నలుగురి స్నేహితులతో కలిసి బైక్‌లపై బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కుకు బయలుదేరారు. శ్రీనగర్‌కాలనీ టీవీ9 జంక్షన్‌లో సాయిలోకేశ్ బైక్‌ను టర్న్ చేసే క్రమంలో అదుపుతప్పింది. దీంతో రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి ఎగిరి స్ట్రీట్‌లైట్ స్తంభానికి తగలడంతో సాయిలోకేశ్ తల పగిలి అక్కడికక్కడే చనిపోయాడు. పక్కనే బైక్‌లు నడుపుతున్న స్నేహితులు ఒక్కసారిగా వచ్చిన పెద్ద శబ్దం విని షాక్‌కు గురయ్యారు. రెప్పపాటులో రక్తపుమడుగులో ఉన్న స్నేహితుడిని చూసి కన్నీరుమున్నీరయ్యారు. ఒక్కగానొక్క కొడుకు కళ్లముందే విగతజీవిగా మారడంతో జగదీశ్‌తో పాటు కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. శనివారం రాత్రే కొడుకును తీసుకెళ్లి రహమత్‌నగర్‌లో పరీక్షాకేంద్రాన్ని చూసి వచ్చానని, ఇంతలోనే ఈ ఘటన చోటుచేసుకుందని తండ్రి బోరున విలపించాడు. బంజారాహిల్స్ పోలీసులు ఘటనాస్థలంలో సీసీ ఫుటేజీలను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హెల్మెట్ ధరించి ఉంటే ఆ బాలుడు బతికి ఉండేవాడని పోలీసులు వెల్లడించారు.

మద్యం మత్తులో భార్యను కడతేర్చాడు

మలక్‌పేట: మద్యం మత్తులో భార్యను దారుణంగా హతమార్చాడు ఓ వ్యక్తి. ఈ సంఘటన శనివారం అర్ధరాత్రి మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. మహబూబ్‌నగర్ జిల్లా మాచన్‌పల్లికి చెందిన ముచ్చింతల వెంకటేశ్‌కు అదే గ్రామానికి చెందిన మేనమామ కుమార్తె కృష్ణవేణి(28)తో 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరి పిల్లలు వైష్ణవి(11), విజయ్(10)లు మలక్‌పేటలోని అంధుల పాఠశాలలో చదువుతున్నారు. కాగా, ఆరేళ్ల క్రితం మూసారంబాగ్ శాలివాహననగర్ నారాయణి గౌ సేవాసదన్‌లో వెంకటేశ్ వాచ్‌మన్‌గా చేరాడు. ఇక్కడే గుడిసె వేసుకుని భార్యాభర్తలు ఉంటున్నారు. కృష్ణవేణి ఇళ్లలో పని చేస్తుండగా.. వెంకటేశ్ కూలి పనులకు కూడా వెళ్తుండేవాడు. తాగుడుకు బానిసైన అతను నిత్యం భార్యతో గొడవపడేవాడు. శనివారం రాత్రి కూడా తాగొచ్చి భార్యతో గొడవ పెట్టుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో కృష్ణవేణి నిద్రిస్తుండగా ఆమె తలపై పారతో పలుమార్లు కొట్టాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందడంతో వెంకటేశ్ పరారయ్యాడు. ఆదివారం ఉదయం పనులకు రాకపోవడంతో గౌ సేవా సదన్ సభ్యులు గుడిసె వద్దకు వచ్చి చూడగా కృష్ణవేణి విగతజీవిగా కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సౌత్ ఈస్ట్ అడిషనల్ డీసీపీ టి.స్వామి, మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌సుందర్ ఘటన స్థలాన్ని సందర్శించగా.. కేసు దర్యాప్తులో ఉందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



మృతురాలు కృష్ణవేణి(ఫైల్)

'జోడో యాత్ర'కు అపూర్వ స్పందన

రహమత్‌నగర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అవినీతి పాలనను ఎండగట్టేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశవ్యాప్తంగా అపూర్వ స్పందన లభిస్తోందని జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర క్రీడల విభాగం చైర్మన్ మహ్మద్ అసదుద్దీన్ నేతృత్వంలో ఆదివారం యూసుఫ్‌గూడలో నిర్వహించిన భారత్ జోడో న్యాయ్ మారథాన్ రన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ.. దేశ రాజకీయాలు త్వరలోనే మారతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముంబైలో జరిగే ముగింపు సభకు రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున యువకులు తరలి వెళ్లేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ మహ్మద్ అసదొద్దీన్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్, హైదరాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కవిత, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భవానీ శంకర్, నవయుగ్ నిర్మాణ్ సంస్థ వ్యవస్థాపకుడు నవీన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రన్‌లో పాల్గొన్న నాయకులు

'ఎదురీత'కు అక్షర రూపం

నాంపల్లి: వివిధ రకాల పంటలు పండించేందుకు అనుకూలమైన వాతావరణం కలిగిన ఏకైక దేశం మనదేనని మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఆదివారం హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో రైతు నేస్తం పబ్లికేషన్స్ ప్రచురించిన డాక్టర్ యలమంచిలి శివాజీ రాజ్యసభ ప్రసంగాల సంకలనం 'ఎదురీత' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం వ్యవసాయం లాభదాయకంగా లేకపోవడంతో ఎక్కువ మంది ఇటువైపు అడుగు పెట్టలేకపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో పలు పాలసీలు రూపొందించడం సంతోషకరమన్నారు. అందులో భాగంగా ఇథనాల్ పాలసీలో మార్పులు తీసుకొచ్చిందన్నారు. తాను గవర్నర్‌గా ఉన్న మిజోరాం రాష్ట్రంలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వ్యవసాయ కుటుంబానికి చెందిన యలమంచిలి శివాజీ డాక్టర్ అయిన తర్వాత రాజకీయ రంగంలోకి దిగి రైతుల కోసం విపరీతంగా కృషి చేశారని తెలిపారు. తన ప్రసంగాలను పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డాక్టర్ ఏబీకే ప్రసాద్, రాష్ట్ర ఆర్థిక శాస్త్ర విశ్రాంత ఆచార్యులు డాక్టర్ అనంతరాజు, లీలా మోహన్, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ పురస్కార గ్రహీత యడ్లపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు

స్ఫూర్తి నింపిన 'ఇన్‌స్పైరింగ్ ఉమెన్'



సాక్షి, సిటీబ్యూరో: 'ప్రతి మహిళకు తనకు తానుగా జీవించే అవకాశం అందిస్తే చాలు. దీనికి మించిన హక్కులు, సాధికారత మరేది లేదు'అని పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వీ ఫర్ ఉమెన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతి వేదికగా 'ఇన్‌స్పైరింగ్ ఉమెన్ 2024' పురస్కారాలు అందించారు. విద్య, వ్యాపారం, సమాజ సేవ, తదితర రంగాలలో సేవలందించిన మహిళలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మంజుల అనగాని, ప్రముఖ సమాజ సేవకురాలు శారద లింగరాజు, సింగర్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివక్షను ఎదుర్కొని.. పది మందికి ఉపాధి కలిగించేలా ఎదిగిన ఈ మహిళలు ఆదర్శనీయమని శారద లింగరాజు తెలిపారు. ఉత్తమ పారిశ్రామిక వేత్తగా జి.వసంతి, రాజకీయ నాయకురాలిగా గోషామహల్ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, ఆటో డ్రైవర్ అరిగే అరుణ, ఉపాధ్యాయురాలిగా జయంతి, జర్నలిస్ట్ రాధిక, ట్రాన్స్ ఉమెన్ సుబ్బలక్ష్మి రెడ్డి, లైఫ్ కోచ్ మల్లిక, స్కూల్ ఆయాగా పార్వతి, సామాజిక కార్యకర్తగా సీతా మహాలక్ష్మి అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో వీ ఫర్ ఉమెన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ప్రతిభాలక్ష్మి, కార్యనిర్వాహకులు డా.అన్నపూర్ణ, ఉపాధ్యక్షులు డా.సుదక్షన, డా.సంధ్య, జాయింట్ సెక్రటరీ అశ్విని, కోశాధికారి డా.విజయలక్ష్మి, సభ్యులు అభిరామ్, భవాని, శ్రావణ్, నిఖత్ సుల్తానా, కరుణ, నీశ పాల్గొన్నారు.

यूनियन बैंक **Union Bank of India**

అసెట్ రికవరీ బ్రాంచ్
249/3RT, 1వ అంతస్తు, SR నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ. వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయంగా/భౌతికంగా స్వాధీనతలోకి తీసుకోబడినవని, అవి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇందులో పేర్కొన్న విధంగా బకాయిలు రాబట్టుకునేందుకు దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర, బయానా కూడా దిగువ తెలియజేయబడినవి:

1. రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1. మెసర్స్ దీప్తి ఇంజినీర్స్, ప్రాతినిధ్యం వహించు ప్రొప్రైటర్ శ్రీ జి.రామకృష్ణ, ప్లాట్ నం.18, జూపిటర్ కాలనీ, సిక్ రోడ్, సికింద్రాబాద్-500009, ప్రొప్రైటర్- కమ్-మార్టిగేజర్: 2. శ్రీ జి.రామకృష్ణ, ప్లాట్ నం.18, జూపిటర్ కాలనీ, సిక్ రోడ్, సికింద్రాబాద్-500009, గ్యారంటార్: 3. శ్రీమతి జి.వంరమణి భర్త జి.రామకృష్ణ, ప్లాట్ నం.18, జూపిటర్ కాలనీ, సిక్ రోడ్, సికింద్రాబాద్-500009.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2024 నాటికి **రూ. 2,68,25,484.53** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

అస్తి: జి.రామకృష్ణ పేరున రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ, పరిధిలోని సరూర్‌నగర్ రెవెన్యూ మండలం (పాతది), బాలాపూర్ మండలం (కొత్తది), నాదర్‌గుల్ గ్రామం శివారు లోని గుర్రంగూడ, శ్రీకృష్ణ నగర్ కాలనీ వద్ద గల సర్వే నం.138 లోని 338 చ.గజాల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ప్లాట్ నం.124తో పాటు షెడ్ యావత్తు సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నం.25, పశ్చిమం : ప్లాట్ నం. 125, ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : 25 అ.వెడల్పు రోడ్డు.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.8502/ 1999 తేది: 28.12.1999, ఎస్.ఆర్.ఓ చంపాపేట్ — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.22993096; 78.563121

రిజర్వు ధర : రూ. 97,05,000/- బయానా : రూ. 9,70,500/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.97,050/-

తేది: 01.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 7093220343

2. రుణగ్రహీత పేరు మరియు చిరునామా : స్వర్గీయ శ్రీ సన్యాసి రాజన్ న్యాయవారసులు: 1. శ్రీమతి రాణి (స్వర్గీయ శ్రీ సన్యాసి రాజన్ న్యాయవారసులు), భర్త స్వర్గీయ సన్యాసి రాజన్, ఇ.నం.2-10-93, జిని నగర్, చర్లపల్లి, హైదరాబాద్ - 51, 2. శ్రీ రాజన్ ప్రభాకర్ (స్వర్గీయ శ్రీ సన్యాసి రాజన్ న్యాయవారసులు), తండ్రి స్వర్గీయ సన్యాసి రాజన్, ఇ.నం.2-10-93, జిని నగర్, చర్లపల్లి, హైదరాబాద్ - 51, 3. శ్రీ రాజన్ ప్రసాద్,(స్వర్గీయ శ్రీ సన్యాసి రాజన్ న్యాయవారసులు), తండ్రి స్వర్గీయ సన్యాసి రాజన్, ఇ.నం.2-10-93, జిని నగర్, చర్లపల్లి, హైదరాబాద్ - 51, సహ-రుణగ్రహీత: 1. శ్రీ రాజన్ ప్రసాద్ తండ్రి స్వర్గీయ సన్యాసి రాజన్, ఇ.నం.2-10-93, జిని నగర్, చర్లపల్లి, హైదరాబాద్ - 51, కో-ఆబ్లిగెంట్: 2. శ్రీ బూడిద శ్రావణ్ కుమార్ తండ్రి బూడిద సాయిలు, ఇ.నం.10-301, జిని నగర్, చర్లపల్లి, హైదరాబాద్ - 51.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2023 నాటికి **రూ. 28,83,836.81** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

అస్తి: స్వర్గీయ శ్రీ సన్యాసి రాజన్‌కు చెందిన రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ ఉప్పల్ పరిధిలోని, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్, ఘట్‌కేసర్ మండలం, చర్లపల్లి గ్రామం, బిఎస్ రెడ్డి నగర్, బ్లాక్ నం.4 వద్ద గల సర్వే నం. 229 నుండి 246 లోని ప్లాట్ నం.666 పశ్చిమ భాగంలో 1400 చ.అ. ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి (గ్రౌండ్‌ఫ్లోర్ 700 చ.అ. మరియు మొదటి అంతస్తు 700 చ.అ.)తో 133.5 చ.గజాలు లేదా 111.60 చ.మీటర్ల విస్తీర్ణం గల ఇ.నం.2-4-666 కలిగిన ఇల్లు యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: 20 అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.660, తూర్పు: ప్లాట్ నం. 666 తూర్పు భాగం, పశ్చిమం : ప్లాట్ నం. 667

సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.12056/ 2016, ఎస్.ఆర్.ఓ ఉప్పల్ — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.463326 ; 78.598107

రిజర్వు ధర : రూ. 66,80,000/- బయానా : రూ. 6,68,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.66,800/-

తేది: 29.02.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 7093220343

3. రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1. మెసర్స్ జె.పి.ఫ్యాబ్రికేషన్ ఇంజినీరింగ్ వర్క్స్ (ప్రాతినిధ్యం వహించు ప్రొప్రైటర్: శ్రీమతి చెదురుపాటి ప్రసన్న), ప్లాట్ నం.45/ఎ, భద్రసాయి నగర్, బీరప్పనగర్ రోడ్డు, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 500055 మరియు ప్రొప్రైటర్: శ్రీమతి ప్రసన్న చెదురుపాటి భర్త యాకోబ్ చెదురుపాటి, ఇ.నం. 6-86/7, న్యూ వీరాస్వామి కాలనీ, పాత పోస్టాఫీస్, గార్డెన్ బస్తీ, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 500055 మరియు ప్లాట్ నం. 401, శ్రీచక్ర నిలయం, జర్నలిస్ట్ ఘాట్, హైదరాబాద్ - 500079 మరియు తనఖాదారు: శ్రీ యాకోబ్ చెదురుపాటి, తండ్రి జాన్, ఇ.నం.6-86/7, న్యూ వీరాస్వామి కాలనీ, పాత పోస్టాఫీస్, గార్డెన్ బస్తీ, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 500055

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2023 నాటికి **రూ. 52,96,875.79** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, వీరాస్వామి నగర్ గ్రామం వద్ద గల, బ్లాక్ నం.4 క్రింద కవర్ చేయబడిన సర్వే నం. 327 లోని ప్లాట్ నం.44 లోని 97.5 చ.మీటర్లకు సమానమైన 116.44 చ.గజాల విస్తీర్ణం గల భూమి, 648 చ.అ. బిల్టప్ ఏరియాతో ఇ.నం.6-86/7 కలిగిన ఇల్లు యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: నర్సిములు అస్తి, దక్షిణం: మహమ్మద్ అస్తి, తూర్పు: కృష్ణ అస్తి, పశ్చిమం: 15 అడుగుల వెడల్పు రోడ్డు.

డాక్యుమెంట్ నం.15402/ 2003 తేది: 03.12.2003, ఎస్.ఆర్.ఓ-మేడ్చల్ — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.505120 ; 78.457674

రిజర్వు ధర : రూ. 52,83,000/- బయానా : రూ. 5,28,300/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ.53,000/-

తేది: 05.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 7093220343

4. రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) మిస్ కె. మెర్సీ మాధురి, తండ్రి శ్రీ కె. డేవిడ్‌సన్, ఫ్లాట్ నం.107, అన్నపూర్ణ రెసిడెన్షియల్ కాంప్లెక్స్, 17-85, కమలానగర్, డాల్ఫిన్ చిల్డ్రన్ స్కూల్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500060. కో-ఆబ్లిగెంట్ సహిత తనఖాదారు సహిత గ్యారంటార్ : 2) శ్రీమతి కె.జె.ఆర్. శ్యామల కుమారి, భర్త శ్రీ కె. డేవిడ్ సన్, ఫ్లాట్ నం.107, అన్నపూర్ణ రెసిడెన్షియల్ కాంప్లెక్స్, 17-85, కమలానగర్, డాల్ఫిన్ చిల్డ్రన్ స్కూల్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2024 నాటికి **రూ. 61,73,070/-** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని జిహెచ్ఎంసి, సరూర్‌నగర్ మండలం, గడ్డి అన్నారం గ్రామం, కమలానగర్ వద్ద గల సర్వే నం. 76 మరియు 77/2లోని "అన్నపూర్ణ కాంప్లెక్స్" పేరుగల అపార్ట్‌మెంట్‌లోని 2000 చ.గ.ల మొత్తంలో 28 చ.గ.ల విస్తీర్ణం గల అవిభాజ్య వాటా భూమితో పాటు 780 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇంటి నం. 13-17-85/సి86/107 కలిగిన 1వ అంతస్తు (స్టిల్ట్ మరియు గ్రౌండ్‌ఫ్లోర్ పైన)లోని శ్రీమతి కె.జె.ఆర్. శ్యామల కుమారి భర్త శ్రీ కె. డేవిడ్ సన్ పేరున గల నివాస ఫ్లాట్ నం. 107 సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ, దక్షిణం : కారిడార్ మరియు మెట్లు, తూర్పు : ఖాళీ, పశ్చిమం : ఫ్లాట్.

సేల్ డీడ్ నం. 7453/1994, తేది : 01.07.1994, ఎస్.ఆర్.ఓ హయత్‌నగర్ — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.367753 ; 78.529520

రిజర్వు ధర: రూ.30,00,000/- బయానా: రూ. 3,00,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.30,000/-

తేది: 01.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9989764785

5. రుణగ్రహీతల పేరు మరియు చిరునామా : మెసర్స్ శంకర్‌లాల్ జై నారాయణ్, ప్రాతినిధ్యం వహించు ప్రొప్రైటర్ శ్రీ జై నారాయణ్, ఇ.నం.15-2-796, ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్ - 500012, శ్రీ పి.జై నారాయణ్, ఇ.నం.30-31, జి-2, పాతంగే రెసిడెన్సీ, ఎవి భవన్ దగ్గర, నింబోలి అడ్డా, కాచిగూడ, హైదరాబాద్. అస్తి యజమాని మరియు గ్యారంటార్: రాగం నర్సింగ్‌రావ్ యాదవ్ తండ్రి ఆర్.ఎస్. మల్లేష్, డోర్ నం. 9-92, వెంకటేశ్వర కాలనీ, మల్కాజిగిరి, సికింద్రాబాద్. గ్యారంటార్: పెనిరియా శివ కుమార్ తండ్రి పి.జై నారాయణ్, ఇ.నం.30-31, జి-2, పాతంగే రెసిడెన్సీ, ఎవి భవన్ దగ్గర, నింబోలి అడ్డా, కాచిగూడ, హైదరాబాద్.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2024 నాటికి **రూ. 3,94,38,741.67/-** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

షెడ్యూల్-1 అస్తి: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి, వసంతపురి కాలనీ వద్ద గల, సర్వే నం.698, 715/1, 715/2, 716/1 మరియు 716/2 లోని 340 చ.గ. విస్తీర్ణం గల ప్లాట్ నం.4 లోని ఇ.నం.9-92 కలిగిన ఇంటి తూర్పు భాగం యావత్తు మరియు సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి ఇ.నం.లు: 9-91, 9-88 మరియు 9-87, దక్షిణం : ఇ.నం.లు: 9-82/1 మరియు 9-92/1/ఎ భాగం, తూర్పు : ఇ.నం. 9-84/9, పశ్చిమం : ఇ.నం.9-92లోని ప్లాట్ నం.4 భాగం మరియు 40 అ.వెడల్పు రోడ్డు.

షెడ్యూల్-2 అస్తి: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి, వెంకటేశ్వర నగర్ వద్ద గల, సర్వే నం.699 లోని 71.11 చ.గ. విస్తీర్ణం గల ప్లాట్ నం.11 లోని ఇ.నం.9-87/1 కలిగిన ఇంటి తూర్పు భాగం యావత్తు మరియు సరిహద్దులు : ఉత్తరం : 25 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : కన్వా డ్రెయిన్ 3 అ. మరియు సర్వే నం.698, తూర్పు : ప్లాట్ నం.12 లోని ఇ.నం. 9-86, పశ్చిమం : ప్లాట్ నం.11 లోని ఇ.నం. 9-87 పశ్చిమ భాగం.

గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నం. 2426/2008, తేది : 31.05.2008 మరియు సేల్ డీడ్ నం.3753/2010, ఎస్.ఆర్.ఓ-మల్కాజిగిరి కార్యాలయంలో నమోదైనది. గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.445987 ; 78.5347466

రిజర్వు ధర: రూ.1,23,20,000/- బయానా: రూ. 12,32,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,25,000/-

తేది: 01.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9989764785

6. రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) మెసర్స్ రాఘవేంద్ర కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహించు ప్రొప్రైటర్ శ్రీ మంచాల రాఘవేంద్ర, 133/ఎ, అల్‌కరీం ట్రేడ్ సెంటర్, రాణిగంజ్, సికింద్రాబాద్ - 500003, శ్రీ ఎమ్.రాఘవేంద్ర న్యాయవారసులు: 2) శ్రీమతి మంచాల ఉమారాణి భర్త స్వర్గీయ ఎమ్ రాఘవేంద్ర, ఫ్లాట్ నం.39, సర్వే నం.368/ జిఎల్ఆర్ 55, చంద్రగిరి కాలనీ, లాల్‌బహదూర్ కాలనీ, సికింద్రాబాద్ కంటోన్మెంట్, సికింద్రాబాద్, తెలంగాణ - 500015 మరియు 3) శ్రీ మంచాల నాగదీప్ తండ్రి స్వర్గీయ ఎమ్ రాఘవేంద్ర, ఫ్లాట్ నం.39, సర్వే నం.368/ జిఎల్ఆర్ 55, చంద్రగిరి కాలనీ, లాల్‌బహదూర్ కాలనీ, సికింద్రాబాద్ కంటోన్మెంట్, సికింద్రాబాద్, తెలంగాణ - 500015. గ్యారంటార్: 4) శ్రీ మంచాల నాగేశ్ కుమార్, ఇ.నం.10-2-80, నెహ్రూ నగర్, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ - 500026, 5) శ్రీ మంచాల నాగేశ్ కుమార్, ఇ.నం.10-2-94, ఫ్లాట్ నం.301, 3వ అంతస్తు, సాయి శుభం అపార్ట్‌మెంట్, రోడ్ నం.3, స్ట్రీట్ నం.7, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ - 500026, 6) శ్రీ మంచాల నాగేశ్ కుమార్, 133/ఎ, అల్‌కరీం ట్రేడ్ సెంటర్, రాణిగంజ్, సికింద్రాబాద్ - 500003

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.12.2023 నాటికి **రూ. 4,71,26,484.42 పై.** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

అస్తి నం.1: శ్రీ మంచాల రాఘవేంద్రకు చెందిన హైదరాబాద్ జిల్లా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియా, తిరుమలగిరి గ్రామంలోని రెవెన్యూ నం.55 (జి.ఎల్.ఆర్ సర్వే నం.368 భాగం)లో ఉన్న మెసర్స్ చంద్రగిరి కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్ లేఅవుట్ ప్రకారం 271.7 చ.మీటర్లకు సమానమైన 325 చ.గజాల విస్తీర్ణం గల ప్లాట్ నం. 39 కలిగిన 2128 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్‌ఫ్లోర్, 2128 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు మరియు 2128 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తు కలిగిన నివాస భవనం యావత్తు మరియు సరిహద్దులు : ఉత్తరం : 30 అ. వెడల్పు రోడ్డు దక్షిణం : ప్లాట్ నం.38, తూర్పు : 30 అ. వెడల్పు రోడ్డు, పశ్చిమం : ప్లాట్ నం.40.

రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.1286/2010 తేది: 05-08-2010, ఎస్.ఆర్.ఓ-బోయిన్‌పల్లి — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.469125 ; 78.507001

రిజర్వు ధర: రూ.3,60,00,000/- బయానా: రూ. 36,00,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.3,60,000/-

తేది: 05.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9885333877

7. రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) మెసర్స్ విజన్‌స్టార్ ప్రాజెక్ట్ (ప్రాతినిధ్యం వహించు ప్రొప్రైటర్: శ్రీ శ్రీనివాస్ దెందుకూరి), ఫ్లాట్ నం 617, 6వ అంతస్తు, షినాయి ట్రేడ్‌సెంటర్ కాంప్లెక్స్, పార్క్‌లేన్ సికింద్రాబాద్ - 500003, ప్రొప్రైటర్/గ్యారంటార్/మార్టిగేజర్ 2) శ్రీ శ్రీనివాస్ దెందుకూరి తండ్రి డి.జి.కృష్ణంరాజు, నివాసం: ఫ్లాట్ నం.23, ఎన్‌బిహెచ్ కాలనీ, దీఆర్ఆర్ మిల్స్, సికింద్రాబాద్, గ్యారంటార్/మార్టిగేజర్ 3) శ్రీమతి అల్లంశెట్టి శైలజ భర్త అల్లంశెట్టి రఘునాథ్, నివాసం: 5బి1, జాగృతి రెసిడెన్సీ, స్ట్రీట్ నం.8, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, 4) శ్రీ అల్లంశెట్టి రఘునాథ్ తండ్రి సుందర్‌రాజు నాయుడు, నివాసం: 5బి1, జాగృతి రెసిడెన్సీ, స్ట్రీట్ నం.8, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2024 నాటికి **రూ. 1,54,09,098.77 పై.** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

అస్తి నం.1:ఫ్లాట్ షెడ్యూలు: శ్రీ దెందుకూరి శ్రీనివాస్‌కు చెందిన పార్క్‌లేన్, సికింద్రాబాద్ - 500003 వద్ద గల ఎంసిహెచ్ నం.1-7-255 నుండి 263 మరియు 275 నుండి 280 మరియు 1-7-350 నుండి 377 కలిగిన షినాయి ట్రేడ్ సెంటర్‌లో 21 చ.గజాల అవిభాజ్య వాటాతో పాటు 1018 చ.అడుగుల విస్తీర్ణం గల, 6వ అంతస్తు లోని, కమర్షియల్ ఆఫీస్ స్పేస్ నం.617 మరియు సరిహద్దులు: ఉత్తరం : ఆఫీస్ నం.616, దక్షిణం : ఆఫీస్ నం.618, తూర్పు : దోవ, పశ్చిమం : ఖాళీ.

రిజర్వు ధర: రూ.57,25,000/- బయానా: రూ. 5,72,500/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.58,000/-

అస్తి2: శ్రీ దెందుకూరి శ్రీనివాస్‌కు చెంది ఉండి రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల సర్వే నం.128, 129, 130, 131, 132, 133, 134, 135, 136, 137 మరియు 138లలోని 149.72 చ.గజాలు లేదా 125.16 చ.మీటర్ల విస్తీర్ణం, నం.98 కలిగిన ఖాళీ ప్లాట్ యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.107, దక్షిణం: ప్లాట్ నం.97, తూర్పు: ప్లాట్ నం.99, పశ్చిమం: 30 అ.వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ. 29,55,000/- బయానా : రూ. 2,95,500/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 30,000/-

తేది: 01.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9848151643

8 రుణగ్రహీత(లు) పేరు మరియు చిరునామా : 1. మెసర్స్ పద్మిని డెయిరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్, ఇంటి నం.4-36-85, ప్లాట్ నం.12, సైగా హౌసింగ్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, తెలంగాణ మరియు మెసర్స్ పద్మిని డెయిరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్, సర్వే నం.59/AA, 60/EE, కొల్తూర్ గ్రామం, శామీర్‌పేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ - 500078 గ్యారంటార్(లు): 2(ఎ) శ్రీమతి శిరంశెట్టి పద్మ, ఇంటి నం.4-36-85, ప్లాట్ నం.12, సైగా హౌసింగ్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, తెలంగాణ. 2(బి) శ్రీ శిరంశెట్టి కుశాల్, ఇంటి నం.4-36-85, ప్లాట్ నం.12, సైగా హౌసింగ్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, తెలంగాణ. 2(సి) శ్రీమతి శిరంశెట్టి శృతిరెడ్డి, ఇంటి నం.4-36-85, ప్లాట్ నం.12, సైగా హౌసింగ్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, తెలంగాణ. 2(డి) శ్రీ శిరంశెట్టి వెంకటరఘు, ఇంటి నం.4-36-85, ప్లాట్ నం.12, సైగా హౌసింగ్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, తెలంగాణ. 2(ఇ) శ్రీ శిరంశెట్టి కరణ్, ఇంటి నం.4-36-85, ప్లాట్ నం.12, సైగా హౌసింగ్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, తెలంగాణ. 2(ఎఫ్) మెసర్స్ యునీక్ ఎలాస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటి నం.4-36-85, ప్లాట్ నం.12, సైగా హౌసింగ్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, తెలంగాణ. 2(జి) మెసర్స్ పద్మినీ ప్లాంటేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటి నం.4-36-85, ప్లాట్ నం.12, సైగా హౌసింగ్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003, తెలంగాణ

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 29.02.2024 నాటికి **రూ. 7,18,34,767.36**తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ

అస్తి నం.1: శ్రీ ఆర్ యస్ వెంకట్ తండ్రి యస్ సత్యనారాయణ (అస్తి యజమాని)కి చెంది ఉండి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా), మేడ్చల్ మండలం, శామీర్‌పేట్ గ్రామం వద్ద గల సర్వే నం.772లోని ఎ.13.30 గుంటలలో నుండి ఎ.0.11 గుంటల విస్తీర్ణం, నం.1 కలిగిన ఫాం ల్యాండ్ విల్లా యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఫాం ల్యాండ్ నం.72, దక్షిణం: ప్రభుత్వ భూమి, తూర్పు: పొరుగువారి భూమి, పశ్చిమం: రోడ్డు మరియు ఫాం ల్యాండ్ నం.2

సేల్ డీడ్ నం.466/1996 తేది 30.05.1996, SRO శామీర్‌పేట్ వద్ద నమోదైనది.
గూగుల్ కోఆర్డినేట్స్: 17.572560,78.598045

రిజర్వు ధర : రూ. 1,28,00,000/- బయానా : రూ. 12,80,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,28,000/-

అస్తి నం.2: 01 మెసర్స్ పద్మినీ ప్లాంటేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి యస్ పద్మ భర్త శ్రీ యస్ వి రఘు, 02. శ్రీమతి యస్ పద్మ భర్త శ్రీ యస్ వి రఘు, 03. శ్రీ యస్ కర్ణ @ కిరణ్ తండ్రి శ్రీ యస్ వి రఘు, 04. శ్రీమతి ప్రేమ్ గిరి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె ASGPA హోల్డర్ శ్రీమతి యస్ పద్మ భర్త శ్రీ యస్ వి రఘు (అస్తుల యజమానులు)కు చెంది ఉండి, బ్యాంక్‌కు తనఖా పెట్టిన మురహరి పల్లి గ్రామం వద్ద గల సర్వే నం.39/2, 39/3, 40/1, 40/2 మరియు 40/3 వద్ద మొత్తం ఎ.22.02 గుంటల విస్తీర్ణం భూమిలో ఆమోదిత లేఅవుట్ భూమిలోని నివాస ఖాళీ ప్లాట్లలో ప్లాట్ నం.78, విస్తీర్ణం 608 చ.గజాలు, ప్లాట్ నం.79 విస్తీర్ణం 500 చ.గజాలు, ప్లాట్ నం.80 విస్తీర్ణం 500 చ.గజాలు, ప్లాట్ నం.81 విస్తీర్ణం 500 చ.గజాలు మరియు ప్లాట్ నం.103 విస్తీర్ణం 500 చ.గజాలు, మొత్తం ఖాళీ నివాస ప్లాట్ల విస్తీర్ణం 2608 చ.గజాలు యావత్తు. అస్తి సైట్ సరిహద్దులు:

	ప్లాట్ నం.78	ప్లాట్ నం.79	ప్లాట్ నం.80	ప్లాట్ నం.81	ప్లాట్ నం.103
ఉత్తరం	30 అ. వెడల్పు రోడ్డు	ప్లాట్ నం.78	ప్లాట్ నం.79	ప్లాట్ నం.80	ప్లాట్ నం.102
దక్షిణం	ప్లాట్ నం.79	ప్లాట్ నం.80	ప్లాట్ నం.81	ప్లాట్ నం.82	ప్లాట్ నం.104
తూర్పు	ప్లాట్ నం.91	ప్లాట్ నం.90	ప్లాట్ నం.89	ప్లాట్ నం.88	ప్లాట్ నం.114
పశ్చిమం	40 అ. వెడల్పు రోడ్డు	40 అ. వెడల్పు రోడ్డు	40 అ. వెడల్పు రోడ్డు	40 అ. వెడల్పు రోడ్డు	40 అ. వెడల్పు రోడ్డు

మార్టిగేజ్ డీడ్ నం.8352/2018 తేది 29.06.2018 SRO మేడ్చల్ వద్ద నమోదైనది.
గూగుల్ కోఆర్డినేట్స్: 17.659153,78.597964

రిజర్వు ధర : రూ. 1,08,00,000/- బయానా : రూ. 10,80,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,08,000/-

తేది: 06.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 7044147702

9 రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1. మెసర్స్ L.S. ట్రావెల్స్, ప్రొప్రైటర్ శ్రీ జాన్ శామ్యూల్ డేవిడ్, బ్లాక్ నం.100, టిఆర్‌టి క్వార్టర్స్, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్, తెలంగాణ-500061, ప్రొప్రైటర్ - కమ్ - మార్టిగేజర్: శ్రీ జాన్ శామ్యూల్ డేవిడ్ తండ్రి ఆర్ డేవిడ్, బ్లాక్ నం.100, టిఆర్‌టి క్వార్టర్స్, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్, తెలంగాణ-500061, గ్యారంటార్: శ్రీమతి శోభారాణి జె, భర్త జాన్ శామ్యూల్ డేవిడ్, బ్లాక్ నం.100, టిఆర్‌టి క్వార్టర్స్, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్, తెలంగాణ-500061.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.12.2023 నాటికి **రూ. 92,22,301.00పై.** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

శ్రీ జాన్ శామ్యూల్ డేవిడ్‌కు చెంది ఉండి, సికింద్రాబాద్, సీతాఫల్‌మండి, ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీ వద్ద గల 188.84 చ.గజాల విస్తీర్ణం అవిభాజ్య వాటా భూమితో మున్సిపల్ ఇంటి నం. 13-10-336/17/8/48/5 TRT 100, (ఓల్డ్ MCH నం.12-10-649) కలిగిన మొత్తం గ్రౌండ్ ఫ్లోర్ యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: TRT నం.77, దక్షిణం: రోడ్డు, తూర్పు: TRT నం.101, పశ్చిమం: TRT నం.103.

సేల్ డీడ్ నం.1588/2014 తేది 03.07.2014 — గూగుల్ కోఆర్డినేట్స్: 17.425470, 78.517662

రిజర్వు ధర : రూ. 92,70,000/- బయానా : రూ. 9,30,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 93,000/-

తేది: 04.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 8999983702

10 రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా : శ్రీమతి రాజుల రాజేశ్వరి, ఇంటి నం.1-2-343/19/ఎ, ఫూల్ బాగ్, దోమలగూడ, హైదరాబాద్ - 500029, శ్రీమతి రాజుల రాజేశ్వరి, డాక్యుమెంట్ రైటర్, 1-1-380/3/ఎ, అశోక్ నగర్, దోమలగూడ, హైదరాబాద్ - 500020.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.12.2023 నాటికి **రూ. 30.79 లక్షల**తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

శ్రీమతి రాజుల రాజేశ్వరి భర్త జి వినోద్ కుమార్‌కు చెంది ఉండి, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం, మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, వెంకటేశ్వర నగర్ వద్ద గల సర్వే నం.295లోని ప్లాట్ నం.14పై గల ఇంటి నం.30-265/8/33/5 (పాత 30-265/14/14) కలిగిన ఆవరణలో మారుతి అపార్ట్‌మెంట్స్ (ప్రస్తుతం గణపతి అపార్ట్‌మెంట్) మొదటి అంతస్తు వద్ద గల UDS 30 చ.గజాలు మరియు 1020 చ.అ విస్తీర్ణం, ఫ్లాట్ నం.ఎఫ్3 కలిగిన నివాస ఫ్లాట్ అస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఫ్లాట్ నం.ఎఫ్-2, పశ్చిమం: ఖాళీ.

సేల్ డీడ్ నం.5280/2017 తేది 22.09.2017 @ SRO మల్కాజిగిరి — గూగుల్ కోఆర్డినేట్స్: 17.476014,78.550766

రిజర్వు ధర : రూ. 20,47,000/- బయానా : రూ. 2,05,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 21,000/-

తేది: 04.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 8999983702

11 రుణగ్రహీత పేరు మరియు చిరునామా : మెసర్స్ సాయి శరణ్యాస్ ఫ్లాట్ స్టోర్స్, ప్రొప్రయిట్రెస్: రాపూరి రమాదేవి, ఇ.నం. 4-37, సర్వే నం. 95/1, అంగన్‌పేట్, పేట్ బషీరాబాద్, కుత్బుల్లాపూర్, కొంపల్లి, సికింద్రాబాద్ - 500 055. గ్యారంటార్ - కం - తనఖాపెట్టిన వ్యక్తి : 1) శ్రీమతి ఎ. వెంకట లక్ష్మి, (అస్తి యజమాని), ఇ.నం. 24-127/1, రంగారెడ్డినగర్, పోచమ్మ టెంపుల్ దగ్గర, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి, హైదరాబాద్ - 500 037. ప్రొప్రయిట్రెస్: రాపూరి రమాదేవి, ఇ.నం. 24-131, రంగారెడ్డినగర్, పోచమ్మ టెంపుల్ దగ్గర, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి, హైదరాబాద్ - 500 037. గ్యారంటార్ : 2) శ్రీ రాపూరి నరసింహారావు, ఇ.నం. 24-131, రంగారెడ్డినగర్, పోచమ్మ టెంపుల్ దగ్గర, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి, హైదరాబాద్ - 500 037.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.12.2023 నాటికి **రూ. 36,85,451.78 లక్షల**తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

శ్రీమతి అల్లిరెడ్డి వెంకట లక్ష్మి పేరున వుండి రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం మరియు మున్సిపాలిటీ, జీడిమెట్ల గ్రామం, సుభాష్‌నగర్ వద్ద గల జి+1 అంతస్తు, 1800 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నం. 07-05/3/795/బి/ఎ తో బ్లాక్ నం. 7 క్రింద కవరు చేయబడి ఉండి సర్వే నం. 242లోని 120 చ.గ.లు లేదా 100.32 చ.మీ.ల (220 చ.గ.లలోనిది) విస్తీర్ణం గల ప్లాట్ నం. 795/1 తూర్పు భాగం (దక్షిణం వైపు పోర్షన్) పై గల నివాస ఇల్లు యావత్తు. సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నం. 795/1/భాగం ఉత్తరం వైపు, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం. 796, పశ్చిమం: ప్లాట్ నం.795/భాగం.

సేల్ డీడ్ నం.11686/2009 తేది 31.12.2009, SHO కుత్బుల్లాపూర్‌లో నమోదైనది
గూగుల్ కోఆర్డినేట్స్: 17.509923, 78.458116

రిజర్వు ధర : రూ. 69,57,000/- బయానా : రూ. 6,96,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 70,000/-

తేది: 04.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 8999983702

12 రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1. శ్రీ పాటి సత్యనారాయణ రెడ్డి, ఇంటి నం.3-11-65/1, రామాంతపూర్ కాలనీ, రామాంతపూర్, హైదరాబాద్ - 500013, శ్రీ పాటి సత్యనారాయణ రెడ్డి C/o మెసర్స్ శ్రీదేవి గ్రానైట్స్, 2వ అంతస్తు, కార్వేల్ ఆర్కేడ్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ అప్‌స్టెయిర్స్, బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఎదుట, నాగోల్ - 500068, శ్రీ పాటి సత్యనారాయణ రెడ్డి, ఇంటి నం.13-155, నారాయణపూర్ గ్రామం మరియు పంచాయతీ, నల్లగొండ - 508253, శ్రీ పాటి సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నం.109, వినయ్ సిటీ, సర్వే నం.39 పార్ట్, వార్డు నం.12, బ్లాక్ నం.1, ఆనంద్ నగర్ దగ్గర, బండ్లగూడ గ్రామం, ఉప్పల్ మండలం, ఎల్‌బి నగర్ - 500068, 2. శ్రీమతి పాటి శ్రీదేవి భర్త పాటి సత్యనారాయణ రెడ్డి, ఇంటి నం.3-11-65/1, రామాంతపూర్ కాలనీ, రామాంతపూర్, హైదరాబాద్ - 500013, శ్రీమతి పాటి శ్రీదేవి C/o మెసర్స్ శ్రీదేవి గ్రానైట్స్, 2వ అంతస్తు, కార్వేల్ ఆర్కేడ్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ అప్‌స్టెయిర్స్, బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఎదుట, నాగోల్ - 500068, శ్రీమతి పాటి శ్రీదేవి భర్త శ్రీ పాటి సత్యనారాయణ రెడ్డి, ఇంటి నం.13-155, నారాయణపూర్ గ్రామం మరియు పంచాయతీ, నల్లగొండ - 508253, శ్రీమతి పాటి శ్రీదేవి భర్త శ్రీ పాటి సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నం.109, వినయ్ సిటీ, సర్వే నం.39 పార్ట్, వార్డు నం.12, బ్లాక్ నం.1, ఆనంద్ నగర్ దగ్గర, బండ్లగూడ గ్రామం, ఉప్పల్ మండలం, ఎల్‌బి నగర్ - 500068.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.12.2023 నాటికి **రూ. 37,87,940.39పై.**తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

శ్రీ పి సత్యనారాయణ రెడ్డికి చెంది ఉండి, ఆర్ఆర్ జిల్లా, ఎల్‌బి నగర్ సర్కిల్, ఉప్పల్ మండలం, బండ్లగూడ గ్రామం, ఆనంద్ నగర్ దగ్గర, బ్లాక్ నం.1, వార్డు నం.12, సర్వే నం.39 పార్ట్ వద్ద గల 55.00 చ.గజాల అవిభాజ్య వాటాతోపాటు కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా 1065 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో వినయ్ సిటీలోని మొదటి అంతస్తులో ఫ్లాట్ నం.109 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఖాళీ. సైట్ సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: రోడ్డు మరియు పొరుగువారి భూమి, పశ్చిమం: హైటెన్షన్ వైర్ కొరకు ప్రస్తుతం గల భూమి సెట్‌బ్యాక్

రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.5282/2015 తేది 19.10.2015 @ SRO సరూర్‌నగర్
అస్తి GPS కోఆర్డినేట్స్: 17.369399,78.572677.

రిజర్వు ధర : రూ. 39,00,000/- బయానా : రూ. 3,90,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 39,000/-

తేది: 04.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9885333877

13 రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. మెసర్స్ టోటెమ్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, నమోదిత కార్యాలయం నం: 8-2-596/5/బి/2/ఎ, ఫ్లాట్ నం.జి-1, హంజా ఎన్‌క్లేవ్, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034 2. శ్రీ వై. శ్రీనివాస్ రావు, మేనేజింగ్ డైరెక్టర్, తండ్రి వై సుబ్బారావు, నివాసం: ఫ్లాట్ నం.503, సాయి అక్షరం అపార్ట్‌మెంట్స్, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072; 3. వై మాధవి, డైరెక్టర్ భర్త వై శ్రీనివాసరావు, నివాసం: ఫ్లాట్ నం.503, సాయి అక్షరం అపార్ట్‌మెంట్స్, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072; గ్యారంటార్లు : 1. ఉప్పలపాటి ఉదయ్‌శేఖర్, తండ్రి యు. హరినాథ్ బాబు, నివాసం: ఫ్లాట్ నం.301, తిరుమల నిలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎదురుగా, నిజాంపేట్ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072; 2. శ్రీమతి రూపాల లక్ష్మి భర్త శ్రీ ఆర్. ఆనంద్‌బాబు, నివాసం: ఫ్లాట్ నం.303, వసంత్ ఎన్‌క్లేవ్, చంద్రనగర్ కాలని, చింతల్, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2024 నాటికి **రూ. 2,78,82,605.30పై.**తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

సెక్యూర్డ్ అస్తి వివరాలు (యజమాని పేరుతో సహా):

ఓపెన్ ప్లాట్ శ్రీమతి రూపాకుల లక్ష్మికి చెంది ఉండి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ పరిధిలో కుత్బుల్లాపూర్ గ్రామం మరియు మండలం, వెంకటేశ్వర నగర్, బ్లాక్ నం.6, సర్వే నం.247 మరియు 248లోని ప్లాట్ నం.61/భాగం మరియు 62 మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.46 మరియు 45, దక్షిణం: 20 అ. వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.63, పశ్చిమం: ప్లాట్ నం.61/భాగం

సేల్ డీడ్: 9764/2004, SRO: మేడ్చల్ — గూగుల్ కోఆర్డినేట్స్: 17.501842 ,78.456498

రిజర్వు ధర : రూ. 26,00,000/- బయానా : రూ. 2,60,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 26,000/-

తేది: 07.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9703533446

14 రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1. మెసర్స్ ఐశ్వర్య ఇన్‌ఫ్రాటెక్ ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ అంకిరెడ్డి సుధీర్ రెడ్డి, ప్లాట్ నం.586 పార్ట్, 3వ అంతస్తు, ఇంటి నం. 11-14-261/2/202, ఫ్లాట్ నం.202, విజయసుధ ఎన్‌క్లేవ్, శ్రీనగర్ కాలనీ, చిత్ర లేఅవుట్, L.B. నగర్, హైదరాబాద్ -500068. మేనేజింగ్ పార్ట్‌నర్-కమ్-మార్టిగేజర్ : 2. శ్రీ అంకిరెడ్డి సుధీర్ రెడ్డి, ఫ్లాట్ నం.302, ప్లాట్ నం. C-6, హరిత ఎన్‌క్లేవ్, చిత్ర లేఅవుట్, చింతలకుంట, L.B. నగర్, హైదరాబాద్ -500074. పార్ట్‌నర్స్: 3.శ్రీమతి అంకిరెడ్డి స్నేహలత, ఫ్లాట్ నం.302, ప్లాట్ నం. C-6, హరిత ఎన్‌క్లేవ్, చిత్ర లేఅవుట్, చింతలకుంట, L.B. నగర్, హైదరాబాద్ -500074. 4. శ్రీ సానికొమ్ము శ్రీ ధీరజ్ రెడ్డి, ఇంటి నం. 12-13-485/1 & 2, ఫ్లాట్ నం. 401, స్ట్రీట్ నం.14, క్రియేటివ్ మిత్ర విందా మనోర్, నాగార్జున నగర్, తార్నాక, సికింద్రాబాద్ -500017.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2024 నాటికి **రూ. 5,30,01,041.29** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ

అస్తి -I: అంకిరెడ్డి సుధీర్ రెడ్డి పేరున తెలంగాణ, ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు SRO, కొర్లగూడెం గ్రామ రెవెన్యూ, గోకవరం గ్రామ పంచాయతీ, రామకృష్ణాపురం గ్రామం, హెరిటేజ్ మిల్క్ డెయిరీ సమీపాన, సర్వే నం. 159/AA లో ఖమ్మం-సత్తుపల్లి R&B మెయిన్ రోడ్ సమీపాన గల 26499 చ.గ పట్టాదారు పాస్‌బుక్ ప్రకారం భూమి విస్తీర్ణం: రోడ్ల ఫార్మేషన్ మరియు ఉమ్మడి సదుపాయాలకు సంబంధించి 7949 చ.గ. విస్తీర్ణం గల మామిడి తోట తొలగించబడినది మరియు నికర భూమి 18550 చ.గ విస్తీర్ణంతో ఎ.5-19 గుంటల విస్తీర్ణం గల ఖాళీ నివాస భూమి మరియు సరిహద్దులు: తూర్పు: ఆటునూరు రంగారెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: చెరుకు పద్మ భూమి, ఉత్తరం: NSP కాలువ, దక్షిణం: అంకిరెడ్డి సుధీర్ రెడ్డికి చెందిన వ్యవసాయేతర భూమి.

Doc. పాస్‌బుక్ నం.U27281, పట్టా నం. 252 & ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్స్ నం. A4/6111/2015 మరియు 07-07-2015.
గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.202708; 80.589565

రిజర్వు ధర : రూ. 3,01,14,000/- బయానా : రూ. 30,11,400/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 3,01,140/-

అస్తి -II: అంకిరెడ్డి సుధీర్ రెడ్డి చెందిన తెలంగాణ, ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కొర్లగూడెం గ్రామ రెవెన్యూ, కల్లూరు SRO, గోకవరం గ్రామ పంచాయతీ, రామకృష్ణాపురం గ్రామం, హెరిటేజ్ మిల్క్ డెయిరీకి సమీపాన, ఖమ్మం నుండి అశ్వారావుపేట R&B రోడ్‌కు ఆనుకొని సర్వే నం. 78/A/5 వద్ద గల 3509 చ.గ (మొత్తం భూమి 3509 చ.గ రోడ్ల నిర్మాణం కోసం 1059 చ.గ మరియు నికర భూమి 2450 చ.గ). మరియు సరిహద్దులు: తూర్పు: ఆటునూరి లలిత మరియు ఇతరులకు చెందిన భూమి, పశ్చిమం: గ్రామ పంచాయతీ అప్రోచ్ రోడ్, ఉత్తరం: అంకిరెడ్డి సుధీర్ రెడ్డికి చెందిన భూమి, దక్షిణం: ఖమ్మం - సత్తుపల్లి R&B మెయిన్ రోడ్.

రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.7704/2015, తేది 28-04-2015 — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.2009770 & 80.5895354

రిజర్వు ధర : రూ. 86,50,000/- బయానా : రూ. 8,65,000/- బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 86,500/-

తేది: 05.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 7093220343

15 రుణగ్రహీత పేరు మరియు చిరునామా : రుణగ్రహీత : 1) మెసర్స్ శ్రీ గురుకృప ఆగ్రో ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ గబ్బుల శ్రీనివాస్, ఇ.నం.1-1/5, సర్వే నం.లు 305/ఎ, 306/ఎఎ, 307/ఎఎ, 315, 316, 317, ఖానాపూర్, నిజామాబాద్. ఆబ్లిగెంట్స్ / గ్యారంటార్లు మరియు తనఖాదారులు : 2) శ్రీ గబ్బుల శ్రీనివాస్ తండ్రి స్వర్గీయ జి. గోపయ్య, ఇ.నం. 6-26-455/12, శివపార్వతి కాలనీ, జయలక్ష్మి టాకీస్ ఎదురుగా, నిజామాబాద్. 3) శ్రీమతి జి. సంధ్యారాణి, భర్త గబ్బుల శ్రీనివాస్, ఇ.నం. 6-26-455/12, శివపార్వతి కాలనీ, జయలక్ష్మి, టాకీస్ ఎదురుగా, నిజామాబాద్. 4) శ్రీ పార్శి కాశీనాథం, తండ్రి స్వర్గీయ పి. రాములు, ఇ.నం. 6-9-10, నామ్‌దేవ్‌వాడ, నిజామాబాద్. 5) శ్రీ ఉప్పల వినోద్ కుమార్, తండ్రి ఉప్పల కిషన్, ఇ.నం. 10-14-1964/1, సీతారాంనగర్ కాలనీ, నిజామాబాద్. 6) శ్రీమతి ఉప్పల రమ్యశ్రీ, భర్త ఉప్పల వినోద్ కుమార్, ఇ.నం. 10-14-1964/1, సీతారాంనగర్ కాలనీ, నిజామాబాద్. 7) శ్రీ బచ్చు రమేష్, తండ్రి స్వర్గీయ రాజయ్య, ఇ.నం. 10-03-202, శివాజీనగర్, నిజామాబాద్. 8) శ్రీ ఉప్పల శ్రీనివాస్, తండ్రి శంకరయ్య, 6-13-108, నామ్‌దేవ్‌వాడ, నిజామాబాద్. 9) శ్రీమతి అల్లింకి ఉమారాణి, భర్త అల్లింకి రమేష్, ఇ.నం. 2-8-86/1, ముకరంపురనగర్, కరీంనగర్. 10) శ్రీమతి కట్కం పీల, భర్త కట్కం శ్రీనివాస్, ఇ.నం. 5-6-477, మధురానగర్ (ప్రగతి నగర్), నిజామాబాద్-503003. 11) మిస్ తౌదుపునూరి సంధ్య, భర్త తౌదుపునూరి ప్రకాష్, ఇ.నం. 10-14-1640, సీతారాంనగర్ కాలనీ, నిజామాబాద్-503003. 12) శ్రీ తౌదుపూను, తండ్రి దూప రాజయ్య, ఇ.నం. 10-14-1640, సీతారాంనగర్ కాలనీ, నిజామాబాద్-503003. 13) శ్రీ అల్లింకి రమేష్, ఇ.నం. 2-8-86/1, ముకరంపురనగర్, కరీంనగర్, కరీంనగర్ జిల్లా. 14) శ్రీ కట్కం శ్రీనివాస్, ఇ.నం. 5-6-477, మధురానగర్ (ప్రగతి నగర్), నిజామాబాద్. 15) శ్రీ మంగాల అశోక్ కుమార్, ఇ.నం. 5-6-257, రెవెన్యూ డివిజినల్ కార్యాలయం లేన్, సరస్వతి నగర్, నిజామాబాద్.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31.01.2024 నాటికి **రూ. 24,88,33,638.86** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు

విక్రయించబడుతున్న సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ:

అస్తి : గబ్బుల సంధ్యారాణి భర్త జి. శ్రీనివాస్‌కు చెందిన కరీంనగర్ జిల్లా, గంభీరావుపేట మండలం, కొత్తపల్లి గ్రామం వద్ద గల నం. 6-12/5 కలిగిన నివాస భవనం. అస్తి సరిహద్దులు : ఉత్తరం : 15 అ. జిపి రోడ్డు, దక్షిణం : జిపి రోడ్డు, తూర్పు : కె. అంజాగౌడ్‌కు చెందిన ఇ.నం. 6-12/6, పశ్చిమం : జడ్.పి. రోడ్. (శ్రీమతి గబ్బుల సంధ్యారాణి భర్త శ్రీనివాస్ పేరున గల 279 1/2 చ.గ.ల కోసం గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం. 2054/2002, తేది : 24.12.2002, శ్రీమతి గబ్బుల సంధ్యారాణి భర్త శ్రీనివాస్ పేరున గల 373 చ.గ.ల కోసం సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 566/1997, తేది : 17.03.1997)

గూగుల్ కో-ఆర్డినేట్స్ : 18°16'36"N, 78°35'03"E

రిజర్వు ధర: రూ. 48,51,000 బయానా: రూ. 4,86,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 49,000/-

తేది: 06.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9440865128

16 రుణగ్రహీత కమ్ తనఖాదారు పేరు మరియు చిరునామా : మెసర్స్ DSP రైస్ ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహించు ప్రొప్రైటర్ శ్రీమతి బానోత్ వినోద, ఖానాపూర్ మెయిన్ రోడ్, ఖానాపూర్ మండలం, వరంగల్ జిల్లా -504203, శ్రీమతి బానోత్ వినోద భర్త అజ్మీరా శ్రీరామ్, మెసర్స్ DSP రైస్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్, ఇంటి నం. 1-8-700/15, IIT రామయ్య దగ్గర, విద్యానగర్, నల్లకుంట, హైదరాబాద్ -500045. శ్రీ అజ్మీరా శ్రీరామ్ తండ్రి A. కాస్నా నాయక్, ఇంటి నం. 1-8-700/15, IIT రామయ్య దగ్గర, విద్యానగర్, నల్లకుంట, హైదరాబాద్ -500045. మెసర్స్ రాజరాజేశ్వర రైస్ & ఆయిల్ మిల్, ప్రాతినిధ్యం వహించు పార్ట్‌నర్స్ శ్రీ సింగిరికొండ వేణుగోపాల్ మరియు శ్రీ సింగిరికొండ నవీన్ కుమార్, 1-288/1, అంగడి రోడ్, నర్సంపేట్ -506132, వరంగల్ జిల్లా, శ్రీ సింగిరిగొండ వేణుగోపాల్ తండ్రి వెంకటరాజం, ఇంటి నం.1-288/1, అంగడి రోడ్, నర్సంపేట్-506132, వరంగల్ జిల్లా. శ్రీమతి సింగిరికొండ విజయలక్ష్మి భర్త సింగిరి కొండ వేణుగోపాల్, ఇంటి నం. 1-288/1, అంగడి రోడ్, నర్సంపేట -506132, వరంగల్ జిల్లా, శ్రీ సింగిరికొండ నవీన్ కుమార్ తండ్రి సింగిరికొండ వేణుగోపాల్, ఇంటి నం. 1-288/1, అంగడిరోడ్, నర్సంపేట్ -506132, వరంగల్ జిల్లా శ్రీ పంబి చంద్రమౌళి తండ్రి చంద్రయ్య, ఇంటి నం. 1-241/2, ఇందిరానగర్, నర్సంపేట్ -506132, వరంగల్ జిల్లా, శ్రీమతి పంబి హైమవతి భర్త పంబి చంద్రమౌళి, ఇంటి నం. 1-241/2, ఇందిరానగర్, నర్సంపేట్ -506132, వరంగల్ జిల్లా. శ్రీమతి దేవునూరి పద్మజ భర్త దేవునూరి శంకర్ ఇంటి నం.3-240/1, మల్లంపెల్లి రోడ్, నర్సంపేట్ -506132, వరంగల్ జిల్లా. శ్రీ దేవునూరి శంకర్ తండ్రి దేవునూరి హనుమయ్య, ఇంటి నం. 3-240/1, మల్లంపల్లి రోడ్, నర్సంపేట్ -506132, వరంగల్ జిల్లా. వి.రంగారావు న్యాయవారసులు: శ్రీమతి వేజెళ్ళ సత్యవతి భర్త రంగారావు, డోర్ నం. 4-141, ఖానాపూర్ గ్రా & మం, వరంగల్ జిల్లా -506332. శ్రీ వేజెళ్ళ కిషన్‌రావు తండ్రి రంగారావు, డోర్ నం. 4-141, ఖానాపూర్ గ్రా & మండలం, వరంగల్ జిల్లా -506332, శ్రీ వేజెళ్ళ శ్రీనివాస రావు తండ్రి రంగారావు, డోర్ నం. 4-141, ఖానాపూర్ గ్రా & మండలం, వరంగల్ జిల్లా - 506332, శ్రీమతి వేజెళ్ళ నీరజ తండ్రి రంగారావు (స్వర్గీయ), డోర్ నం. 4-141, ఖానాపూర్ గ్రా & మం, వరంగల్ జిల్లా - 506332.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.01.2024 నాటికి **రూ. 12,55,68,167.15** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ

1 (a) శ్రీమతి D.పద్మజ భర్త శంకర్, శ్రీమతి ఎస్.విజయలక్ష్మి భర్త వేణుగోపాల్, శ్రీమతి పి.హైమావతి భర్త చంద్రమౌళి, శ్రీమతి వి.సత్యవతి భర్త రంగారావుకు చెందిన వరంగల్ జిల్లా, ఖానాపూర్ గ్రామం, గ్రామ పంచాయతీ మరియు మండలం, సర్వే నం. 835/A/2, 836/A, 836/B, 837/2, 838/A/2, 839/2 లలో 4.00 ఎకరాలు 30.00 గుంటల విస్తీర్ణం గల పారిశ్రామిక భూమి మరియు సరిహద్దులు: ఉత్తరం: వెండీస్/ప్రస్తుత అసెస్సీల భూమి, దక్షిణం: అసెస్సీలోని ఒకరైన వేజెళ్ళ సత్యవతి భూమి, తూర్పు: ఎం. సత్యవర ప్రసాద్ మరియు వి.సత్యవతి భూమి, పశ్చిమం: ఇ.క్రాంతి రెడ్డి మరియు ఎం.సున్నీ భూమి.

డాక్యుమెంట్ నం. 2397/2008 @SRO నర్సంపేట — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.896015, 79.936002

(b) ప్లాంట్ & మెషినరీ (రా & పారాబాయిల్డ్ రైస్) ప్రాతినిధ్యం వహించు ప్రొప్రైటర్: శ్రీమతి బానోత్ వినోద భర్త అజ్మీరా శ్రీరామ్ 2) శ్రీ డి.శంకర్, శ్రీ ఎస్.వేణుగోపాల్, శ్రీ పి.చంద్రమౌళి, శ్రీ వి.రంగారావు, న్యాయవారసులు: శ్రీమతి దేవునూరి పద్మజ, శ్రీమతి సింగిరికొండ విజయలక్ష్మి, శ్రీమతి పంబి హైమవతి, శ్రీమతి వేజెళ్ళ సత్యవతికి చెందిన వరంగల్, ఖానాపూర్ గ్రామం, గ్రామ పంచాయతీ మరియు మండలం, సర్వే నం. 835/A/2 లో ఎ.0.20 గుంటల విస్తీర్ణ గల ఫ్యాక్టరీ భూమి. సరిహద్దులు: ఉత్తరం: డి.పద్మజ/ ఇ.నరసింహ రెడ్డి మరియు ఇతరుల భూమి, దక్షిణం: PWD R&B రోడ్, మహబూబాబాద్, తూర్పు: ఎం.సత్యప్రసాద్ భూమి, పశ్చిమం: ఇ.క్రాంతి రెడ్డి భూమి, డాక్యుమెంట్ నం.2430/2008 3) శ్రీమతి దేవునూరి పద్మజ, శ్రీమతి సింగిరికొండ విజయలక్ష్మి శ్రీమతి పంబి హైమవతి, మరియు శ్రీమతి వేజెళ్ళ సత్యవతికి చెందిన వరంగల్ జిల్లా, ఖానాపూర్ రెవెన్యూ గ్రామం, గ్రామ పంచాయతీ, సర్వే నం. 839/2లో ఎ.0.30 గుంటల విస్తీర్ణం గల భూమి. ఉత్తరం: యెద్ల లక్ష్మీనరసింహా రెడ్డి భూమి, దక్షిణం DSP రైస్ మిల్/ఇతరుల భూమి, తూర్పు: వేజెళ్ళ సత్యవతి భూమి మిల్లు భూమి నుండి అప్రోచ్ రోడ్, పశ్చిమం: మల్లిపెద్ది నన్ని మాగాణి భూమి

డాక్యుమెంట్ నం. 2398/2008 — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.896015, 79.936002

రిజర్వు ధర: రూ. 5,54,85,000 బయానా: రూ. 55,49,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 5,55,000/-

తేది: 04.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9440865128

17 రుణగ్రహీత కమ్ తనఖాదారు పేరు మరియు చిరునామా : 1) శ్రీమతి కాశబోయిన శ్రీదేవి భర్త K శ్రీధర్, ఇంటి నం. 1-55/90, శ్రీనివాస నిలయం, మదీనాగూడ (జెనిసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర), మియాపూర్, హైదరాబాద్ -500049. 2) శ్రీమతి కాశబోయిన శ్రీదేవి భర్త కె.శ్రీధర్, ఇంటి నం. 5-100/111/406, ఫ్లాట్ నం.406, 3వ అంతస్తు, సర్వే నం.లు 624/AA నుండి U, 618/AA, 624/A నుండి U, 624/A&A2, మరియు 623, బ్లాక్ నం.2, R.V రెసిడెన్సీ, అమీన్‌పూర్ గ్రామం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా-502032. రుణగ్రహీత: 3) శ్రీ శ్రీధర్ కాశబోయిన తండ్రి మల్లయ్య కాశబోయిన, ఇంటి నం.1-55/90, శ్రీనివాస నిలయం, మదీనాగూడ, (జెనిసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర), మియాపూర్, హైదరాబాద్ -500049 4) శ్రీ శ్రీధర్ కాశబోయిన తండ్రి మల్లయ్య కాశబోయిన, ఇంటి నం. 5-100/111/406, ఫ్లాట్ నం. 406, 3వ అంతస్తు, సర్వే నం.లు 624/AA నుండి U, 618/AA, 624/A నుండి U, 624/A & A2, మరియు 623, బ్లాక్ నం.2, R.V. రెసిడెన్సీ, అమీన్‌పూర్ గ్రామం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా -502032.

సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం మొత్తం 31.12.2023 నాటికి **రూ. 25,59,433.86పై** తో పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు

విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ

అస్తి నం.1: శ్రీమతి K.శ్రీదేవికి చెందిన సంగారెడ్డి జిల్లా, GP విక్రయించబడే సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ అమీన్‌పూర్ మండలం క్రింద అమీన్‌పూర్ గ్రామం మరియు మండలం వద్ద గల R.V. రెసిడెన్సీగా పిలువబడుతున్న 1150 చ.అ. బిల్టప్ ఏరియాతో సహా (కామన్ ఏరియాలు, కార్ పార్కింగ్ సహా) మొత్తం 2.10 గుంటల ఏరియాలోని 40 చ.గ. విస్తీర్ణం గల భూమిలోని అవిభాజ్య వాటాతో కలిపి సర్వే నం. 624/AA నుండి U, 618/AA, 624/A నుండి U, 624/A & A2, మరియు 623, బ్లాక్ నం.2లో ఖాళీ భూమిపై నిర్మించిన మూడవ అంతస్తులో నం.406 కలిగిన నివాస ఫ్లాట్ EM. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఫ్లాట్ నం. 407, పశ్చిమం: మెట్లు & ఖాళీ. భూమి సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.లు 622 యొక్క వ్యవసాయ భూమి & రోడ్, దక్షిణం: సర్వే నం.లు 635 & 618 యొక్క వ్యవసాయ భూమి/భాగం, తూర్పు: సర్వే నం.లు 622 యొక్క వ్యవసాయ భూమి/ భాగం, పశ్చిమం: సర్వే నం.లు 635 & 627 యొక్క వ్యవసాయ భూమి.

రిజిస్టర్డ్ సేల్ డీడ్ 11993/2018, తేది: 29-03-2018, SRO సంగారెడ్డి — గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.517639, 78.313861

రిజర్వు ధర: రూ. 40,00,000 బయానా: రూ. 4,00,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 40,000/-

తేది: 05.03.2024 — తదుపరి వివరాలకు సంప్రదించండి: 9885333877

ఇ-వేలం తేది మరియు సమయం: 27.03.2024 మ.12:00 గం. నుండి సా.5:00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్ www.mstcecommerce.com

బయానా దాఖలుకు చివరి తేది: వేలం జరిగే సమయం వరకు

పైన తెలిపిన ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 21.03.2024న మ.1.00 గం. నుండి సా.5.00 గం. మధ్య

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం https:"www.unionbankofindia.co.in", https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp" లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కోసం దర్శించండి https:www.mstcecommerce.com/auctionhome/ ibapi/index.jsp. ఆసక్తిగల బిడ్డరు అధీకృత అధికారులు, 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ, మొబైల్ నం.9391315006, 9849365426 వారిని సంప్రదించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు.

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్

మాది చేతల ప్రభుత్వం: విజయారెడ్డి



పంజగుట్టలో ఆర్టీసీ డ్రైవర్‌కు మిఠాయిలు అందజేస్తున్న విజయారెడ్డి

పంజగుట్ట: తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వమని ప్రజలకు ఏది మంచిది అనిపిస్తే అది ఎంత కష్టమైనా భరించే ప్రభుత్వమని ఖైరతాబాద్ కార్పొరేటర్, టీ పీసీసీ కార్యదర్శి పి.విజయారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పంజగుట్టలో పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఒక వైపు ప్రభుత్వంపై భారం పడుతున్నా ఆర్టీసీలో ఎం తో కష్టపడుతున్న ఉద్యోగుల పరిస్థితిని గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఆమె అన్నారు. సోమజిగూడ, వెంకటేశ్వరకాలనీ డివిజన్ అధ్యక్షులు నారికేళ్ల నరేష్, బి. శ్రీనివాస్ యాదవ్, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం గత ప్రభుత్వ తప్పిదమే

ప్రొఫెసర్ కోదండరామ్

పంజగుట్ట: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ ఇచ్చిన నివేదికను చూస్తుంటే..ఇది గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమే అనేది తేటతెల్లమవుతోందని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ఆరోపించారు. ప్రాజెక్టు ప్రారంభానికి ముందు తాము రాసిన లేఖలు నిజమేనని ఇప్పుడు స్పష్టమవుతోందన్నారు. ప్రాజెక్టు ఆసాంతం లోపాలతో కూడి ఉందని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి.. కేవలం 40 వేల ఎకరాలకే నీరిచ్చే పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'కాళేశ్వరం ప్రాజెక్టు- బీఆర్ఎస్ అబద్ధాలు-కాగ్ చెప్పిన వాస్తవాలు' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. టీజేఎస్ నాయకుడు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఆర్థికంగా తెలంగాణ రాష్ట్రం సంక్షోభంలో చిక్కుకోవడానికి కాళేశ్వరం ముఖ్య కారణమని దుయ్యబట్టారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి బాధ్యులందరినీ శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబటి నాగయ్య, నైనాల గోవర్ధన్, కరుణాకర్ దేశాయ్, కన్నెగంటి రవి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న మైత్రి వాకర్స్, హరిత ఫౌండేషన్ సభ్యులు

శ్రీనగర్‌కాలనీ: మన పరిసరాలను, పార్కులను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛ భారత్‌ను సాధిస్తామని మైత్రి వాకర్స్ అసోషియేషన్ ప్రతినిధులు మిట్ట విజయానంద్, కళ్లెం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం రాజీవ్‌నగర్‌కాలనీ పార్క్‌లో మైత్రి వాకర్స్ అసోషియేషన్, హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్కులోని చెత్త ఇతర వ్యర్థాలను శుభ్రం చేశారు. అనంతరం మాట్లాడుతూ... వ్యక్తిగతంగా శుభ్రత పాటించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. సభ్యులు శాస్త్రి, రామయన్, మంగరాజు, అరుణాచల్‌రెడ్డి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రోత్సవం.. గోవిందుడి బ్రహ్మోత్సవం





ముత్యాల పందిరి వాహనంలో ఊరేగితున్న శ్రీవారి దృశ్యాలు



స్నపన తిరుమంజన పూజాదికాలు నిర్వహిస్తున్న అర్చకులు

- అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- కమనీయంగా సాగుతున్న వివిధ రకాల వాహన సేవలు
- భళా విద్యార్థుల నృత్యరూపకాలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ టీటీడీ శ్రీ వెంకటేశ్వరస్వామి నాల్గవ వార్షిక బ్రహ్మోత్సవాలు కమనీయంగా సాగుతున్నాయి. పది రోజుల పాటుసాగే ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామివారు ఉదయం, సాయంత్రం వేళల్లో భిన్న రకాలా వాహనాల్లో ఊరేగుతున్న దృశ్యాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారు సింహ వాహన సేవలో ఊరేగగా, సాయంత్రం ముత్యాల పందిరి వాహనంలో ఊరేగారు. ముత్యాల పందిరిలో ముద్దులొలికే దేవేరులతో మళయప్ప స్వామి ఊరేగింపు వైభవంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి నిర్వహించిన స్నపన తిరుమంజనం వేడుకలు కనుల పండువగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్నారు. స్వామివార్ల వాహన సేవల అనంతరం భక్తులకు సర్వదర్శనానికి అనుమతిస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి తోమాల, అర్చన, ఊంజల్ సేవ, యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో వివిధ నాట్య అకాడమీల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు అలరించాయి. వేడుకల్లో టీటీడీ ఎల్ఏసీ ఉపాధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, కోమటిరెడ్డి లక్ష్మి పాల్గొన్నారు.





స్వామివారి సన్నిధిలో వివిధ నాట్య అకాడమీలకు చెందిన విద్యార్థులు నృత్య ప్రదర్శనలు





మహిళా మోర్చా జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షురాలిగా రాజకళ



నియామక పత్రం అందుకుంటున్న రాజకళ

బంజారాహిల్స్: బీజేపీ మహిళా మోర్చా జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షురాలిగా డోంగిరి రాజకళ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం నియామక పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గడ్డం వెంకట్‌స్వామి, సెంట్రల్ జోన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త నీరజ, సెంట్రల్ జోన్ బీజేపీ కార్యవర్గ సభ్యుడు దండుగుల శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గణేష్‌యాదవ్, ఉదయ్, రామాంజనేయులు, గోర్క లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన రాజకళ మాట్లాడుతూ... డివిజన్‌లోని మహిళలందరినీ ఒకేతాటి పైకి తీసుకొచ్చి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహిళామోర్చా సత్తాను చాటిచెబుతామన్నారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి



నివాళులర్పిస్తున్న ఎర్రగడ్డ కాంగ్రెస్ నేతలు

శ్రీనగర్‌కాలనీ: సావిత్రీబాయి పూలే వర్ధంతిని ఆదివారం ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో హేమావతి నగర్‌లో నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ రవిగౌడ్, స్టేట్ ఎస్టీసెల్ టీపీసీసీ కోర్డినేటర్ రమేష్‌నాయక్, నేతలు మోసిన్ ఖురేషి, ఎస్ఎస్‌కే ఆకాష్, గణేస్, యాకమ్మ, అలేఖ్య, సుధ, బాబీ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలి

పంజగుట్ట: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు 2 రిజర్వుడు, ఒక జనరల్ ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరుతూ ఈ నెల 12వ తేదీన వివిధ మాదిగ, అనుబంధ సంఘాల నాయకులు సుమారు వెయ్యి మందితో గాంధీభవన్‌లో ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఎస్సీ కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం పేర్కొన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ మాదిగ సంఘాల నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మాదిగలకు 14 సీట్లు కేటాయించగా, బీఆర్ఎస్ 13, కాంగ్రెస్ 10 మాత్రమే కేటాయించిందన్నారు. తాము రేవంత్ దృష్టికి విషయం తీసుకెళ్లగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రెండు స్థానాలు, ఒక ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ మేరకు రెండు రిజర్వ్‌డ్ స్థానాలు, ఒక జనరల్ స్థానం, ఎమ్మెల్సీ కేటాయించాలని వారు కోరారు. మాదిగ సంఘాల నాయకులు రాపోలు రాములు, ముత్యపాక నర్సింగ్‌రావు, గడ్డ యాదయ్య, బాబూరావు, ప్రసాద్, మోజెస్, లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న జరీ జైపూర్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మోడల్స్

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని తాజ్‌దక్కన్ హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన జరీ జైపూర్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ ఎగ్జిబిషన్‌ను మిస్ ఇండియా తెలంగాణ 2023 ఊర్మిలా చౌహాన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌లో జైపూర్ జరీతో రూపొందించిన పలు డిజైనరీ దుస్తులతో పాటు సమ్మర్ కలెక్షన్స్, శారీస్, లెహంగాస్, కుర్తాస్, సల్వార్ తదితర ఉత్పత్తులను ప్రదర్శించినట్లు నిర్వాహకులు రిషబ్ సోథియా తెలిపారు. మూడు రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగనున్నట్లు వారు తెలిపారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసు

ఫిలింనగర్: షేక్‌పేట మండలం జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ సర్వేనెంబర్ 102/1లో వినాయకనగర్ బస్తీలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నవారిపై షేక్‌పేట ఎంఆర్ఐ భీంసింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు ఇద్దరు కబ్జాదారులపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే..ఫిలింనగర్‌లోని వినాయకనగర్ బస్తీలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసి ఆక్రమించేందుకు యత్నించగా వాటిని కూల్చివేసి గట్టిగా వార్నింగ్ కూడా ఇచ్చామని, అయినాసరే వినకుండా ఏ.రమణయ్య, నాగేశ్వరరావు అనే ఇద్దరు వ్యక్తులు ఈ నెల 5న మళ్లీ గుడిసెలు వేసేందుకు యత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది పక్కా ప్రభుత్వ స్థలమని,ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని, తమ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ తిరిగి స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తున్న వీరిద్దరిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదుపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 447, 427ల కింద కేసు నమోదు చేశారు. ఫిలింనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో తేజస్విని సందడి



సమ్మర్ ఆఫర్లను ప్రారంభిస్తున్న నటి తేజస్విని తదితరులు

బంజారాహిల్స్: పంజగుట్ట బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో వేసవి ఆఫర్లను సినీ నటి తేజస్వి మదివాడతో పాటు పలువురు మోడల్స్ పాల్గొని ఆవిష్కరించారు. ఆదివారం బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... బజాజ్‌లో కొనుగోళ్లపై సమ్మర్‌లో రూ. 50 లక్షల వరకు ప్రైజ్ మనీతో పాటు 30 ఆల్టోల కార్లను గెలుచుకునే అవకాశం ఉందని తెలిపారు.

కూరగాయల ధరలు

శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డ రైతుబజార్‌లో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 11, నల్లవంకాయ 35, పొడుగు వంకాయ 35, బెండకాయ 45, పచ్చిమిర్చి 65, బజ్జీమిర్చి 50, క్యాప్సికమ్ 60, పచ్చకాకర 38, పందిరి బీర 35, క్యాబేజీ 25, క్యారెట్ 33, దొండ 25, గుండుబీన్స్ 45, గింజ చిక్కుడు 55, గోకరకాయ 35, కీర 32, దోసకాయ 18, బీట్‌రూట్ 25, ఉల్లిగడ్డ 22, ఆలుగడ్డ 24, చామగడ్డ 45, మొరంగడ్డ 18, కందగడ్డ 60, సొరకాయ 9, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 3-4, ముల్లంగి 4-5 ప్రకారం ధర పలుకుతున్నాయి. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

లైట్‌మెన్ యూనియన్ అధ్యక్షుడిగా శ్రీను

బంజారాహిల్స్: తెలుగు సినీ అండ్ టీవీ అవుట్‌డోర్ లైట్‌మెన్ యూనియన్ ఎన్నికలు ఆదివారం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-2లోని ఇందిరానగర్ యూనియన్ కార్యాలయంలో జరిగాయి. మొత్తం 1781 ఓట్లకు గాను 1287 ఓట్లు పోలయ్యాయి. యూనియన్ అధ్యక్షుడిగా సీసీ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా ఎ.నారాయణగౌడ్, ట్రెజరర్‌గా ఈశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించారు. ప్రెసిడెంట్‌గా గెలిచిన శ్రీనుకు 756 ఓట్లు, నారాయణగౌడ్‌కు 1014 ఓట్లు, ఈశ్వర్‌రెడ్డికి 643 ఓట్లు వచ్చాయి.

దళితుల అభ్యున్నతికి కృషి చేయాలి

లిబర్టీ: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి చొప్పరి బాలకృష్ణ కలిశారు. ఆదివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత బహుజనులు ఇంకా అట్టడుగున ఉన్నారని వారి అభివృద్ధి సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టాలని దళిత బంధు పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని బాలకృష్ణ స్పీకర్‌కు విన్నవించారు. దళితులు ఆర్థిక ప్రగతి కోసం అభ్యున్నతి కోసం కేటాయించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఆ వర్గాల అభ్యున్నతి కోసం ఖర్చు చేయాలని నిధులను దారి మళ్లించకుండా ప్రభుత్వానికి విన్నవించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

మహిళల అభ్యున్నతితోనే దేశ ప్రగతి



మహిళా సైకాలజిస్టులను సన్మానిస్తున్న దృశ్యం

పంజగుట్ట: దేశ ప్రగతి మహిళల అభ్యున్నతిపై ఆధారపడి ఉంటుందని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సైకాలజీ ప్రొఫెసర్ పద్మజ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సైకాలజీ సంఘం ఏపీఏ, ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సైకాలజిస్టులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పద్మజ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో ముందజలో ఉన్నారని, దేశాభివృద్ధికి అదే చిహ్నం అన్నారు. ప్రముఖ సైక్రియాలజిస్టు డాక్టర్ పూర్ణిమ నాగరాజు మాట్లాడుతూ... మహిళల్లో మానసిక బలం ఎక్కువగా ఉందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి మాట్లాడుతూ... ఏపీఏ ఇండియా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను సన్మానించుకోవడం సంతోషకరమన్నారు. డాక్టర్ వీరేందర్, శివరాం ప్రసాద్, కృష్ణ భరత్, జి.రాజేశ్వర్ రావు, మోహన్ పాల్గొన్నారు.

'కేశవ్ మెమోరియల్'కు మూడు ఐఎస్ఓ సర్టిఫికెట్లు



సర్టిఫికెట్లను అందజేస్తున్న హెచ్‌వైఎం ఇంటర్‌నేషనల్ సంస్థ ప్రతినిధులు

హిమాయత్‌నగర్: హెచ్‌వైఎం ఇంటర్‌నేషనల్ సంస్థ కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కామర్స్,సైన్సెస్ కాలేజీకు మూడు ఐఎస్ఓ సర్టిఫికెట్లను ప్రదానం చేసింది. నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ అనుమతులు, ఎనర్జీ మేనేజ్‌మెంట్, జెండర్ సెన్సిటైసేషన్ అనే అంశాల మూడు రోజులుగా జరిగిన అధ్యయన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవ్ మెమోరియల్ డిగ్రీ, పీజీ కళాశాల పరిమితులను, ప్రమాణాలను నిలపెట్టుకున్నందుకు గాను హెచ్‌వైఎం సంస్థ అధినేత శివయ్య కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థల ప్రెసిడెంట్ జస్టిస్ నరసింహారెడ్డికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జస్టిస్ నరసింహారెడ్డి మాట్లాడుతూ... తమ కళాశాలల ద్వారా మరిన్ని నూతన కోర్సులు ఈ విద్యా సంవత్సరం నుండి పీజీ స్థాయిలో, సైన్స్ విభాగంలో యూజీ స్థాయిలో వివిధ వృత్తి నైపుణ్యత గత కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేశవ్ విద్యాసంస్థలు సెక్రటరీ అన్నదానం సుబ్రమణ్యం, జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, ట్రెజరర్ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ నాగేశ్వర రావు, ప్రిన్సిపాల్ శాంతి పాల్గొన్నారు.

పేదలకు సేవ చేస్తే జీవితం ధన్యం

లిబర్టీ: సమాజ హితం కోసం పని చేస్తూ పేదలకు చేయూతనిస్తున్న భారతీయ ధార్మిక సేవా సమితి జాతీయ అధ్యక్షుడు కె.వి.ఎన్.శర్మను పలువురు ప్రముఖులు సత్కరించారు. ఆదివారం కేవీఎన్ శర్మ చేస్తున్న సేవలు గుర్తింపునకుగాను శాసన మండలి మాజీ సభ్యుడు పద్మారావు ఓలేటి పర్వాతీశం తదితరులు జ్ఞాపిక, ప్రశంస పత్రాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ... సమాజ సేవ చేస్తూ పేదల ఆకలి కేకలు తీర్చడంలో శర్మ ముందు వరుసలో ఉన్నారన్నారు. పేదలకు చేయూతనిస్తే జీవితం ధన్యం అవుతుందన్నారు. కేవీఎన్ శర్మ మాట్లాడుతూ... పేదలకు నిరంతరం దుస్తులు, ఆహార వస్తువులు, బియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఊపిరి ఉన్నంత వరకు సేవలు అందిస్తానని స్పష్టం చేశారు.

'తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్' అధ్యక్షుడిగా బాజీ



నూతన కార్యవర్గం

బంజారాహిల్స్: తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్ అండ్ సినీ స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ కార్యవర్గ ఎన్నికలు ఆదివారం బంజారాహిల్స్ రోడ్డు నంబర్-2లోని ఇందిరానగర్ యూనియన్ కార్యాలయంలో జరిగాయి. మొత్తం 281 ఓట్లకు గాను 273 ఓట్లు పోలయ్యాయి. యూనియన్ అధ్యక్షుడిగా పీఎస్ బాజీ, సెక్రటరీగా అలెగ్జాండర్, ట్రెజరర్‌గా ఆర్.రమేశ్‌రాజా విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ.. ఎన్నికల్లో తామిచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు.





మేదరమెట్ల సమీపంలో జరిగిన సిద్ధం సభకు తరలివచ్చిన అశేష జనసందోహంలో ఓ భాగం. ప్రసంగిస్తున్న వైఎస్ జగన్

14న వైఎస్సార్‌సీపీలో చేరుతున్నా

- పార్టీ విజయానికి సంపూర్ణ మద్దతు అందిస్తా
- మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వెల్లడి



కిర్లంపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఈ నెల 14న వైఎస్సార్‌సీపీలో చేరుతున్నానని కాపు రిజర్వేషన్ ఉద్యమ పోరాట సమితి నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రకటించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని తన నివాసంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్ ఎంపీ పి.మిథున్‌రెడ్డి, కాకినాడ ఎంపీ వంగా గీత, కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కురసాల కన్నబాబు ఇటీవల తన నివాసానికి వచ్చి పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. సీఎం జగన్ పిలుపు మేరకు పార్టీలో చేరి తన మద్దతు అందించాలని నిర్ణయించానన్నారు. తనకు కానీ, తన కుమారుడు గిరిబాబుకు కానీ ఎటువంటి పదవులూ ఆశించకుండానే వైఎస్సార్‌సీపీలో చేరుతున్నామని, పార్టీ విజయం సాధించిన తరువాత వారు ఏ పదవి ఇచ్చినా తీసుకోవడానికి సుముఖంగా ఉన్నానని ముద్రగడ చెప్పారు. ఈ నెల 14న ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య కిర్లంపూడి నుంచి బయలుదేరి సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరతానని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ముద్రగడ చెప్పారు. ఆయన వెంట ముద్రగడ గిరిబాబు, గౌతు స్వామి ఉన్నారు.

శ్రీవారి సేవలో సుప్రీం, హైకోర్టుల న్యాయమూర్తులు



శ్రీవారి ఆలయం వద్ద సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గోవాయ్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరేంద్ర

తిరుమల: తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గోవాయ్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరేంద్ర ఆదివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు.

సౌదీ అరేబియాలో కనబడిన నెలవంక

- అరబ్ దేశాల్లో నేటి నుంచి రంజాన్ నెల షురూ
- భారత్‌లో ప్రారంభంపై నేడు నెలవంక నిర్ధారణ కమిటీ నిర్ణయం

సాక్షి, హైదరాబాద్‌: సౌదీ అరేబియాలో ఆదివారం సాయంత్రం నెలవంక కనబడటంతో అరబ్ దేశాల్లో సోమవారం నుంచి రంజాన్ నెల ప్రారంభమైనట్టు అక్కడి ప్రభుత్వం, నెలవంక నిర్ధారణ కమిటీ ప్రకటించింది. దీంతో సోమవారం నుంచి అరబ్ దేశాల్లో ఉపవాస దీక్షలు అక్కడి ప్రజలు పాటించనున్నారు. ఇక మన దేశంలో సెంట్రల్ రోహత్తే హిలాల్ కమిటీతో పాటు రాష్ట్ర లా నెలవంక నిర్ధారణ కమిటీలు సోమవారం నాడు నెలవంక నిర్ధారణ చేయనున్నాయి. నెలవంక కనబడితే మంగళవారం నుంచి రంజాన్ నెల భారతదేశంలో ప్రారంభమవుతుంది. సోమవారం సాయంత్రం నెలవంక చూసిన అనంతరం భారతదేశ వ్యాప్తంగా రంజాన్ నెల ప్రారంభమైనట్టు ప్రకటిస్తారు.

ఆదివారం అమావాస్య కావడంతో..

సాధారణంగా సౌదీ అరేబియాలో రంజాన్ నెల ప్రారంభమైన మరుసటి రోజు నుంచి భారతదేశ వ్యాప్తంగా రంజాన్ నెల ప్రారంభమవుతుంది. ముస్లింలు ఉపవాస దీక్షలు ప్రారంభిస్తారు. భారత్‌లో ఆదివారం అమావాస్య కావడంతో నెలవంక నిర్ధారణ కమిటీలు నెలవంక చూసేందుకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. సోమవారం నెలవంక చూసేందుకు ఢిల్లీలోని జామామసీద్‌తో పాటు నగరంలోని నెలవంక నిర్ధారణ కమిటీ కూడా ఏర్పాట్లు చేస్తోంది. వారి నిర్ణయానంతరమే రంజాన్ నెల ప్రారంభంతో పాటు ఉపవాస దీక్షల ప్రారంభం కూడా షురూ అవుతుంది.

ఓటును సంధించండి

పేదవాడి భవిష్యత్ మార్చడం కోసమే మీ బిడ్డకు అధికారం కావాలని అడుగుతున్నా. అధికారం అంటే వ్యామోహం లేదు. అధికారం పోతుందన్న భయం ఎప్పుడూ ఉండదు. మీ బిడ్డ పేరు ప్రతి చరిత్ర పుస్తకంలో ఉండిపోవాలన్నదే కోరిక. ప్రతి పేద వాడి ముఖంలో చిరునవ్వులు చూడటం కోసం, చనిపోయిన తర్వాత కూడా మీ బిడ్డ ఎప్పుడూ పేదవాడి గుండెల్లో బతికుండటం కోసం మీ బిడ్డకు అధికారం కావాలి. దాని కోసమే మీ బిడ్డ అధికారం అడుగుతున్నాడు. మంచి చేయడం కోసం మంచి మనసుతో మీ బిడ్డ సంకల్పిస్తున్నాడు.

బిందువూ బిందువూ సింధువైనట్లు నా మీద, మన పార్టీ మీద నమ్మకంతో చేయి చేయి కలిపి ప్రభంజనంలా తరలి వచ్చిన మీ అందరితో ఈ మేదరమెట్లలో ఓ జన సముద్రం కనిపిస్తోంది. ఇంటింటి అభివృద్ధిని, సామాజిక వర్గాల సంక్షేమాన్ని, పేదలందరి ఆత్మగౌరవాన్ని మొత్తంగా రాష్ట్ర ప్రగతిని ఇలాగే కాపాడుకుని మరో ఐదేళ్లు ఈ ప్రయాణాన్ని కొనసాగించేందుకు మద్దతు పలికేందుకు వచ్చిన ఈ ప్రజా సైన్యానికి, ఇక్కడున్న ప్రతి గుండె చప్పుడుకూ మీ జగన్, మీ అన్న, మీ తమ్ముడు, మీ బిడ్డ సెల్యూట్ చేస్తున్నాడు. సిద్ధం అంటే ఓ ప్రజా సముద్రం. ఇప్పటికే ఉత్తరాంధ్ర సిద్ధం. ఉత్తర కోస్తా సిద్ధం. రాయలసీమ సిద్ధం. ఈరోజు దక్షిణ కోస్తా కూడా సిద్ధం.

మన పార్టీ, మన ప్రభుత్వం నిండుగా విరగకాసిన మామిడి చెట్టులా ఉంటే, చంద్రబాబు పార్టీ అందర్నీ మోసం చేసి.. వెన్నుపోట్లు పొడిచి, గత పాపాలకు ఫలితం అనుభవిస్తూ తెగులు పట్టిన చెట్టులా ఉంది. మన ఎమ్మెల్యేలు, నాయకులు ప్రతి నియోజకవర్గంలో గడపగడపకూ ప్రజల వద్దకు వెళ్లి చేసిన మంచిని చెబుతూ తిరుగుతుంటే చంద్రబాబు మాత్రం రామోజీ గడప, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ గడప, టీవీ5 గడప, ఢిల్లీలో ఇతర పార్టీల గడపలు.. ఇలా ఓ అరడజను గడపలు.. ఐదేళ్లుగా తన మనుషులను పంపి, తాను తిరుగుతున్నాడు. ఇదీ చంద్రబాబు మార్క్ రాజకీయం. మీ జగన్ మార్క్ రాజకీయంలో విలువలున్నాయి. విశ్వసనీయత అన్న పదానికి అర్థం ఉంది. నిబద్ధత ఉంది. సిద్ధాంత బలం ఉంది. ఇంటింటికీ మంచి చేశాము అన్న చరిత్ర ఉంది. అన్నింటికీ మించి ప్రజల మీద, అక్కచెల్లెమ్మల మీద నమ్మకం ఉంది. ప్రతి ఇంట్లో చిక్కటి చిరునవ్వులు కనిపించే పరిస్థితులున్నాయి.

మన ఫ్యాన్ గిర్రున తిరిగేందుకు కావాల్సిన కరెంటు ఇతర పార్టీల నుంచి, ఇతరులతో పెట్టుకున్న పొత్తుల నుంచి రాదు. నేరుగా ప్రజలు ఆశీర్వదిస్తే వస్తుంది. వారి గుండెల్లో ప్రేమ నుంచి వస్తుంది. మన ఫ్యాన్‌కు కరెంటు మనందరి ప్రభుత్వం ఇంటింటికీ చేసిన మంచి నుంచి వస్తుంది. మనం అందించిన నవరత్నాల నుంచి వస్తుంది. లంచాలు లేని, వివక్ష లేని పాలన నుంచి వస్తుంది. మాట తప్పకుండా మేనిఫెస్టోను ఓ బైబిల్, ఖురాన్ భగవద్గీతగా భావించి 99 శాతం హామీలు అమలు చేసిన నిజాయితీ నుంచి మన ఫ్యాన్‌కు కరెంటు వస్తుంది.

జమ్మిచెట్టుపై దాచిన ఈ అస్త్రాన్ని బయటకు తీయండి

- పేదల అభ్యున్నతికి అడ్డుపడుతున్న పెత్తందారులపై ప్రయోగించండి
- మేదరమెట్ల సిద్ధం సభలో సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, గుంటూరు: జమ్మి చెట్టుపై దాచిన ఓటు అనే అస్త్రాన్ని బయటకు తీసి పేదల అభ్యున్నతికి అడ్డుపడుతున్న పెత్తందారులపై సంధించాల్సిన సమయం ఆసన్నమైందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ధర్మ, అధర్మాల మధ్య.. విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరగబోయే ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని అన్యాయంగా విడగొట్టిన పార్టీలు, రాష్ట్ర ద్రోహుల పార్టీలు, ప్రజల చేతుల్లో చిత్తుగా ఓడిపోయిన పార్టీలు, వ్యక్తులే మనకు పోటీ అని.. రాష్ట్రంలో ఇంటింటికీ మంచి చేసిన మనం.. 5 కోట్ల మంది ప్రజల అండదండలతో 'సిద్ధం' అంటున్నామని చెప్పారు. తనకు అధికారం అంటే వ్యామోహం లేదని, పేదల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. బాపట్ల జిల్లా మేదరమెట్ల జాతీయ రహదారి వద్ద ఆదివారం జరిగిన సిద్ధం సభలో గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేస్తూ దిశా నిర్దేశం చేశారు. 'బహుశా మరో నాలుగు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చేస్తుంది. చంద్రబాబు పార్టీ, చంద్రబాబు జేబులో ఉన్న మరో పార్టీ, వీరంతా మన మీద, మన పేదల భవిష్యత్ మీద దాడి చేయడానికి రెడీగా ఉన్నారు. ఈ పార్టీల్లో సైన్యాధిపతులే తప్ప ఏ పార్టీలో కూడా సైన్యం లేదు. ఇందులో కొన్ని పార్టీలకు గత ఎన్నికల్లో నోటాకు వచ్చినన్ని ఓట్లు కూడా రాలేదు. వారి వెనుక ప్రజలు లేరు.. చేసిన మంచి చెప్పుకునే పరిస్థితి లేదు కాబట్టి అరడజను పార్టీలతో, అరడజను ఎల్లో మీడియా సంస్థలతో పొత్తులతో, ఎత్తులతో, జిత్తులతో ఎక్కే గుమ్మం, దిగే గుమ్మంగా వారు రాజకీయం నడుపుతున్నారు. నాకు చంద్రబాబుకు ఉన్నట్టుగా పది మంది నటించే పొలిటికల్ స్టార్లు లేరు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 లేవు. అబద్ధాలకు రంగులు పూసే ఎల్లో మీడియా లేదు. రకరకాల పార్టీలతో పొత్తులు లేవు. ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తున్న నాకు ఉన్నదల్లా నక్షత్రాలు ఎన్నున్నాయో అంత మంది పేదింటి స్టార్ క్యాంపెయినర్లు ప్రతి ఇంట్లో ఉన్నార'ని స్పష్టం చేశారు. త్వరలోనే మేనిఫెస్టో విడుదల చేస్తామని, చేయగలిగిందే చెబుతాం.. చెప్పింది చేస్తాం అని తెలిపారు. 'జగన్ మాట ఇచ్చాడంటే చేస్తాడంతే, తగ్గేదేలే.. 2019లో మాట ఇచ్చాను. మీ బిడ్డ వస్తే మంచి రోజులు వస్తాయని చెప్పాను. ఈ మంచి కొనసాగాలంటే మళ్లీ జగనన్నను తెచ్చుకుందామని ప్రతి ఇంట్లో చెప్పండి' అని పిలుపునిచ్చారు. ఈ సభలో సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

ఢిల్లీలో మోకరిల్లిన బాబు

- జాతీయ రాజకీయాలను తానే ఏలానని, స్టీరింగ్ కమిటీ చక్రం తానే తిప్పానని, ప్రధానుల్ని, రాష్ట్రపతుల్ని తానే నిర్ణయించానని ఒకప్పుడు చంద్రబాబు ఊదరగొట్టేవాడు. ఈరోజు ఏపీలో మనం చేసిన ఇంటింటి అభివృద్ధి, మంచి వల్ల మనకున్న ప్రజా బలం ముందు నిలబడలేక, మనతో నేరుగా తలపడలేక, ఏపీలో తన సైకిల్ చక్రం తిరగడం లేదని ఢిల్లీకి దత్తపుత్రుడితో కలిసి వెళ్లి పడిగాపులుగాసి, ఢిల్లీలో మోకరిల్లుతున్న పరిస్థితులు చూస్తున్నాం. జగన్‌వల్ల ప్రతి ఇంటికి మంచి జరిగి, మేనిఫెస్టోలో చెప్పింది చేయబట్టే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరుగెత్తి ఇన్ని పొత్తుల కోసం పాకులాడుతున్నాడు. ఇంత మందితో పొత్తుల కోసం అగచాట్లు పడుతున్నాడు.
- చంద్రబాబు సైకిల్‌కు ట్యూబుల్లేవు. టైర్లు లేవు. చక్రాలే లేవు. తుప్పు పట్టిన పరిస్థితిలో ఉంది. ఈ సైకిల్‌ను తొక్కటానికి, తోయటానికి చంద్రబాబుకు వేరే పార్టీలు కావాలి. బాబు పేరు చెబితే ఒక్క మంచీ, ఒక్క స్కీము కూడా వినపడదు, కనిపించదు. పొత్తుల్లో భాగంగా ముందుగా ఒక ప్యాకేజీ ఇచ్చి దత్తపుత్రుడిని తెచ్చుకున్నాడు. ఈ ప్యాకేజీ స్టార్ అయితే, సైకిల్ సీటు తనకు కావాలని అడగడు. తన వారికి సీట్లు ఇవ్వకపోయినా అడగనే అడగడు. ఎందుకు తక్కువ సీట్లు ఇస్తున్నావని కూడా అడగడు. తాను తాగుతున్న టీ గ్లాస్ కూడా బాబుకే ఇచ్చేస్తాడు. చంద్రబాబు సిట్ అంటే కూర్చుంటాడు. స్టాండ్ అంటే నిలబడతాడు. ఎక్కడ సైకిల్ దిగమంటే అక్కడ దిగుతాడు. ఎప్పుడు సైకిల్‌ను తోయమంటే అప్పుడు తోస్తాడు. పొత్తుల్లో ఉండమంటే ఉంటాడు. విభేదించినట్లు డ్రామాలాడమంటే రక్తికట్టించేట్లు డ్రామా ఆడతాడు.

మరోసారి అదే డ్రామా.. అవే పొత్తులు

- వెనకటికి చంద్రబాబు లాంటి నాయకుడిని ఎవరో అడిగారట.. అయ్యా.. పరిపాలన చేసేవారు కలకాలం గుర్తుండాలంటే ఎలాంటి పనులు చేయాలి అని అడిగారట. అప్పుడు ఆ బాబు.. ప్రజలకు అన్నం పెడితే అరిగిపోతుంది. చీర కొనిపెడితే చిరిగిపోతుంది. ఇల్లు కట్టిస్తే కూలిపోతుంది. కర్ర కాల్చి వాత పెడితే మాత్రమే ప్రజలకు కలకాలం గుర్తుంటుందని చెప్పాడట. ఎంత మందితో పొత్తులు పెట్టుకున్నా చంద్రబాబు పరిస్థితి సున్నా. ఈ సున్నా ఇంటూ ఎన్ని పార్టీలున్నా దాని విలువ గుండు సున్నానే. ఇప్పుడు చంద్రబాబు ముగ్గురితో కలిసి పొత్తు అంటున్నాడు. ఈ ముగ్గురూ కలిసి 2014లో ఇలాగే పొత్తుగా ఏర్పడి ఒకే స్టేజీ మీద కూర్చుని మీటింగులు పెట్టారు. ఒకే ప్రకటనలో తన ఫొటోతో పాటు దత్తపుత్రుడు, మోదీ ఫొటోలు వేసుకుని సంతకం పెట్టి.. ఇంటింటికీ చంద్రబాబు ఈ కరపత్రం (చూపిస్తూ) పంపించాడు.
- రైతులు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ, మహిళల రక్షణకు ఉమెన్‌ప్రొటెక్షన్ ఫోర్స్, మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు డిపాజిట్, ఇంటింటికీ ఉద్యోగం లేదా అది వచ్చే దాకా నెలనెల రూ.2 వేలు నిరుద్యోగ భృతి, రూ.10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్, చేనేత, పవర్ లూమ్స్ రుణాలు మాఫీ, అర్హులందరికీ మూడు సెంట్ల స్థలం, పక్కా గృహాలు మంజూరు, సింగపూర్‌కు మించి రాష్ట్రం అభివృద్ధి, ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మాణం.. అంటూ హామీలు ఇచ్చాడు. ఇందులో ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. మరోసారి ఇదే డ్రామా, ఇవే పొత్తులు, ఇంతకన్నా ఎక్కువ హామీలు ఇస్తూ మళ్లీ మోసం చేసేందుకు మీ అందరి ముందుకు వస్తున్నాడు.
- చంద్రబాబు చూపిస్తున్న ఈ పొత్తులతో ఎవరికైనా ప్రయోజనం కలిగిందా? అంటే ఎవరికి మంచి చేయకపోగా ప్రజలకు మంచి చేసిన జగన్‌ను టార్గెట్ చేయడం మాత్రమే వీళ్ల ఏకైక ఎజెండాగా కనపడుతోంది. అధికారంతో ప్రజలను దోచుకోవడానికి, దోచుకున్నది పంచుకోవడానికి మాత్రమే చంద్రబాబుకు అధికారం కావాలి. నరకలోకానికి, నారా లోకానికి రమ్మంటే ఎవరూ రారు కాబట్టి ఎంట్రెన్స్‌లో స్వర్గం చూపించి, లోపలికి వెళ్లాక మోసం చేసి నరకం చూపించే మార్కెటింగ్ టెక్నిక్ చంద్రబాబుకు అలవాటు. అందుకే కర్ణాటకలో నుంచి కొన్ని, తెలంగాణ నుంచి కొన్ని హామీలని కలిపి కిచిడీ మేనిఫెస్టో తెచ్చాడు. చంద్రబాబు చేసే వాగ్దానాలకు శకుని చేతిలో పాచికలకు తేడా ఏమైనా ఉందా? చంద్రబాబు కేరక్టర్‌కు భిన్నంగా మనందరి ప్రభుత్వం కరోనా కష్ట సమయంలో కూడా ఏమాత్రం సాకులు చూపకుండా పేదలందరికీ మేనిఫెస్టోలో చెప్పిన మాట ప్రకారం సంక్షేమ పథకాలన్నీ ఇంటింటికీ అందించాం.

ఓటు విలువ ఇంటింటా వివరించాలి

- ఇవాళ నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు. నా అక్కచెల్లెమ్మల కుటుంబాలకు అక్షరాలా రూ.2.65 లక్షల కోట్లు నేరుగా వెళ్లింది. నాన్ డీబీటీ పద్ధతిలో ఇళ్ల స్థలాలు, ఇతరత్రా లబ్ధితో మనం చేసిన ఖర్చు రూ.1.10 లక్షల కోట్లు. మొత్తంగా రూ.3.75 లక్షల కోట్లు ఖర్చు చేశాం. అంటే ఏటా రూ.75 వేల కోట్లు. ఇలా ఇంటింటి అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఈర్ష్యతో రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని ఇదే ఈనాడు, ఇదే చంద్రబాబు ఎన్నో సందర్భాల్లో వాదించారు. ఇప్పుడు అదే నోటితో.. చెప్పేవన్నీ అబద్ధాలే కదా.. హద్దులెందుకు అని చంద్రబాబు ఆరు వాగ్దానాలు అంటూ వదిలారు. వీటిపై ఏటా మనం ఖర్చు చేస్తున్న దానికి రెట్టింపు అవుతుంది. అప్పుడు రాష్ట్రం ఏమవుతుందో మరి? దీని గురించి అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించాం. బాబు మేనిఫెస్టోను నమ్మడం అంటే బంగారు కడియం ఇస్తానన్న పులిని నమ్మినట్లుగా ప్రజలందరూ మోసపోతారు.
- ఈ 58 నెలల్లో ప్రజల కోసం 130 సార్లు మీ బిడ్డ బటన్ నొక్కాడు. దేశ చరిత్రలో ఇది ఒక రికార్డు. ఈ ప్రయోజనాలు అందుకున్న ప్రతి ఒక్క కుటుంబం మనకు స్టార్ క్యాంపెయినర్‌గా బయటకు రావాలి. వంద మందికి చెప్పి ఓటు వేయించాలి. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, వలంటీర్ల పాత్ర ఎంతో కీలకం. ఈ ఎన్నికల్లో వేసే ఓటు వచ్చే ఐదేళ్లు వారి భవిష్యత్‌ను ఎలా మారుస్తుందో వివరించాలి.

మళ్లీ జగనన్నను తెచ్చుకుందాం

- మళ్లీ జగనన్ననే తెచ్చుకుందామని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పండి. బాబు అనే మాయలేడి వలలో పడొద్దని చెప్పండి. అన్న పొత్తుల్ని నమ్ముకోలేదు, అన్న మనల్నే నమ్ముకున్నాడు, ఆ దేవుడిని నమ్ముకున్నాడు.. అన్న ఒంటరిగానే సింహంలా మనందరికీ తోడుగా నిలబడ్డాడు.. అని ప్రతి ఇంటింటికీ వెళ్లి చెప్పండి. మళ్లీ మన అన్నను గెలిపించేందుకు చేయి చేయి కలిపి.. మనమంతా ఒక్కటవుదాం అని చెప్పండి. ఇంటింటికే పింఛన్, ఇళ్ల నిర్మాణం, అమ్మ ఒడి, చేయూత, రైతు భరోసా, విద్యాదీవెన, వసతి దీవెన కొనసాగాలంటే అన్న వస్తేనే జరుగుతుందని చెప్పండి. గవర్నమెంట్ బడి, గవర్నమెంట్ ఆస్పత్రి బాగు పడుతుందని, నవరత్నాల్లోని అన్ని పథకాలు కొనసాగుతాయని చెప్పండి.

ఇదీ నా కల, లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్‌లో మనం ప్రారంభించిన పరిపాలన ఓ స్వర్ణయుగానికి దారి తీస్తోంది. 90 శాతం ప్రజలు తెల్లకార్డుల మీద జీవించే పరిస్థితి నుంచి ప్రతి కుటుంబం పేదరికం సంకెళ్లను తెంచుకుని అడుగులు ముందుకు వేసే పరిస్థితి రావాలన్నది నా కల. అలా చేయాలన్నది నా లక్ష్యం. ప్రతి ఇంటి నుంచి క్వాలిటీ చదువులు, గొప్ప చదువులు, అంతర్జాతీయ స్థాయి చదువులు చదివేలా పేద పిల్లలకు అవకాశం కల్పించడం, తద్వారా వారి బతుకులు మార్చాలన్నది నా కల, నా లక్ష్యం. ప్రతి అక్కచెల్లెమ్మ తన కాళ్ల మీద తాను నిలబడేట్టుగా చేయాలన్నది నా కల, నా లక్ష్యం. ఏ ఒక్క రైతన్న వ్యవసాయం వల్ల నష్టపోయానని చెప్పే పరిస్థితి రాకుండా మార్చాలన్నది నా కల, నా లక్ష్యం.
- ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఏ పేద కూడా పేదరికం వల్ల ఎదగలేకపోయాడన్న పరిస్థితిని మార్చాలన్నది మీ బిడ్డ కల. మీ బిడ్డ సంకల్పం. మీ బిడ్డ లక్ష్యం. వైద్యం కోసం ఏ ఒక్కరూ మరణించే పరిస్థితి, అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదనేది నా కల. ఆ దిశగా అడుగులు వేయడం నా లక్ష్యం. వీటన్నింటినీ నెరవేర్చే దిశగా అడుగులు వేయడానికి మాత్రమే మీ బిడ్డకు అధికారం కావాలి.
- చదువుల పరంగా, వ్యవసాయం పరంగా, వైద్యం పరంగా మార్పులు తీసుకొచ్చాం. అక్కచెల్లెమ్మల సాధికారత విషయంలో ఎప్పుడూ చూడని రీతిలో అడుగులు వేశాం. సామాజిక న్యాయానికి అర్థం చెప్పాం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల పరంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల పరంగా ఏపీని నంబర్ వన్ దిశగా అడుగులు వేయిస్తున్నాం. ఈ ప్రయాణం మధ్యలో ఉంది. ఈ ప్రయాణం ముందుకు పోవాలి. పేదవాడి భవిష్యత్ మారాలన్నదే నా కల. ఇదే లక్ష్యం.

సీఎం వైఎస్ జగన్ సెల్‌ఫోన్ లైటు వెలిగించి ఎన్నికలకు సిద్ధమా.. అని చెప్పగా.. సిద్ధం...సిద్ధం.. అని తమ సెల్‌ఫోన్లలో లైట్లు వెలిగించి నినదిస్తున్న జనం



రాజకీయ కుంభమేళా!

సార్వత్రిక ఎన్నికలకు ముందే కనిపిస్తున్న వైఎస్సార్‌సీపీ సునామీ



జాతీయ రహదారిపై జనసంద్రం

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, బాపట్ల: దక్షిణ కోస్తా ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేస్తూ బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని మేదరమెట్ల వద్ద ఆదివారం నిర్వహించిన 'సిద్ధం' సభ కుంభమేళాను తలపించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందే వైఎస్సార్‌సీపీ సునామీకి తాజా సభ మరో తార్కాణమని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. మేదరమెట్ల–రేణంగివరం మధ్య కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారికి పక్కనే వందలాది ఎకరాల సువిశాల మైదానంలో నిర్వహించిన సిద్ధం సభకు ఉదయం 9.30 గంటల నుంచే కార్యకర్తలు, నేతలు, అభిమానుల ప్రవాహం మొదలైంది. మధ్యాహ్నం 2.45 గంటలకు సభా ప్రాంగణం మొత్తం ఇసుకేస్తే రాలనంతగా జనంతో కిక్కిరిసిపోయింది. ఆ తర్వాత సభకు వస్తున్న వారంతా జాతీయ రహదారిపై(అత్యవసర సమయాల్లో యుద్ధ విమానాలు దిగడానికి వీలుగా పది లేన్లతో నాలుగు కి.మీ.పొడవున అభివృద్ధి చేశారు) నిలబడిపోయారు. సభకు తరలివస్తున్న లక్షలాది మంది ప్రజలు వాహనాల్లోనే ఉండిపోయారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. మేదరమెట్ల–రేణంగివరం మధ్య 18 కి.మీ. పొడవున ఆరు వరుసల రహదారిపై వేలాది వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మేదరమెట్ల నుంచి అద్దంకి వైపు వెళ్లే నార్కెట్‌పల్లి జాతీయ రహదారిపై ఏడు కి.మీ. పొడవున వాహనాలు స్తంభించిపోయాయి. సీఎం జగన్ ప్రసంగం పూర్తయిన తర్వాత కూడా సభకు జనప్రవాహం కొనసాగడం గమనార్హం.

శ్రేణుల్లో సరి కొత్త ఉత్సాహం..

బీజేపీతో టీడీపీ–జనసేన పొత్తు కుదిరాక వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ఈ సభకు జనం పోటెత్తడంతో పార్టీ శ్రేణుల్లో సరి కొత్త ఉత్సాహాన్ని నింపింది. వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి ఉత్తరాంధ్రలో జనవరి 27న నిర్వహించిన భీమిలి సభ, ఉత్తర కోస్తాలో ఫిబ్రవరి 3న జరిగిన దెందులూరు సభ, రాయలసీమలో ఫిబ్రవరి 18న నిర్వహించిన రాప్తాడు సిద్ధం సభలు ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. వాటికి మించి మేదరమెట్ల సభ సూపర్ హిట్ కావడం సీఎం జగన్ నాయకత్వంపై కార్యకర్తల్లో ఉన్న విశ్వాసానికి అద్దం పడుతోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికల సన్నాహక సభలు ఈ స్థాయిలో గ్రాండ్ సక్సెస్ కావడంతో టీడీపీ–జనసేన–బీజేపీ నేతలు వణికిపోతున్నారు.

మారుమోగిన 'సిద్ధం'..

రాష్ట్రంలో 58 నెలల పాలనలో సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా ప్రజలకు చేసిన మంచిని వివరించడంతోపాటు చంద్రబాబు–పవన్ కళ్యాణ్‌పై పదునైన విమర్శలతో విరుచుకుపడుతూ సీఎం జగన్ చేసిన ప్రసంగానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. 2014 ఎన్నికల్లోనూ ఆ మూడు పార్టీలు జట్టు కట్టాయని గుర్తుచేస్తూ రుణమాఫీ పేరుతో రైతులకు, మహిళలకు చంద్రబాబు చేసిన మోసాలను సీఎం జగన్ ఎండగట్టారు. ఇంటికో ఉద్యోగం లేదా నెలకు రూ.2 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తానంటూ యువతను చంద్రబాబు వంచించిన వైనాన్ని ప్రస్తావించారు. ఇప్పుడు అదే కూటమి మరోసారి జత కట్టిందని, చంద్రబాబు హామీలకు శకుని చేతిలో పాచికలకు తేడా లేదంటూ విమర్శించడంతో జనం హర్షధ్వానాలు చేశారు. మాట నిలబెట్టుకుంటూ ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేశామని, డీబీటీతో రూ.2.65 లక్షల కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశామని.. పేదలు బాగుపడటం చూసి చంద్రబాబు కుళ్లుకుంటున్నారని సీఎం జగన్ విమర్శించినప్పుడు జనం నుంచి అనుహ్య స్పందన లభించింది. మరో చారిత్రక విజయానికి, మహా సంగ్రామానికి సిద్ధమా? అని సీఎం జగన్ ప్రశ్నించగా లక్షలాది మంది పిడికిళ్లు బిగించి సిద్ధమంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.



ఏది గొప్పది... స్వర్గమా! కాశీనా!!!

ముత్తుస్వామి దీక్షితార్ గొప్ప వాగ్గేయకారులు. పుస్తకం పట్టి శాస్త్రాధ్యయనం చేయక పోయినా గంగానదీ తీరాన గురు శుశ్రూష చేస్తూ చాలా ధర్మ సూక్ష్మాలను తెలుసుకున్నారు. తదనంతర కాలంలో ఆయన గంగాదేవి గొప్పదనాన్ని కీర్తిస్తూ చేసిన కీర్తనలో ఆయన విషయగాఢత మనకు బోధపడుతుంది. ''...అక్రూర పూజితే అఖిల జనానందే/సకలతీర్థమూలే...'' అన్నారు.

అన్ని తీర్థాలూ గంగానదిలోనే ఉన్నాయన్నారు. ఎందుకలా...!!! తీర్థయాత్ర చేసివచ్చాం అంటారు గానీ భగవత్ దర్శన యాత్ర చేసివచ్చాం అనరు. తీర్థయాత్ర అంటే.. మజ్జనం అంటే.. స్నానం. తీర్థంలో స్నానం చేస్తారు. వేదాలకు భాష్యం చెబుతూ పెద్దలు ఒక మాటన్నారు. అంగీరసాది మహర్షులు ఊర్ధ్వలోకాలకు వెడుతూ... వెళ్ళే ముందు తమ తమ నియమాలను, తపోదీక్షను, తపఃఫలితాన్ని నీటిలో కొన్నిచోట్ల నిక్షేపించి వెళ్ళారు. అవి ఎక్కడ నిక్షేపింపబడ్డాయో అవి తీర్థములు. అటువంటి తీర్థాల్లోకెల్లా గొప్ప తీర్థమేది... అంటే మణికర్ణిక. అది ఎక్కడుంది... గంగానదిలో!

మణికర్ణికా వైభవం అంతా ఇంతా కాదు. 'మణికర్ణికాష్టకమ్' అని శంకరాచార్యులవారు ఒక అష్టకం చేశారు. ఆయన ఒక నదిని గురించి చెప్పడమే చాలా గొప్ప. సాధారణంగా ఆయన క్షేత్ర ప్రసక్తి తీసుకురారు. అటువంటిది గంగాష్టకమ్, నర్మదాష్టకమ్, యమునాష్టకమ్ చేశారు. ఒక్క మణికర్ణిక మీద ఒక అష్టకమ్ చేశారు.

తీర్థం ఎంత గొప్పదో చెప్పడానికి ఆయన ఒక శ్లోకంలో అద్భుతమైన వర్ణన చేశారు. ''కాశీ ధన్యతమా విముక్తనగరీ సాలంకృతా గంగయా/ తత్రేయం మణికర్ణికా సుఖకరీ ముక్తిర్హి తత్కింకరీ / స్వర్లోకస్తులితః సహైవ విబుధైః కాశ్యా సమం బ్రహ్మణా/ కాశీ క్షోణితలే స్థితా గురుతరా స్వర్గో లఘుత్వం గతః''. కాశీ చాలా చాలా గొప్ప నగరం. అసలు కాశీ ఒకసారి వెడితే చాలు.. అనుకుంటాం. కాశీ అంటేనే ప్రకాశం. కాశీ విముక్త నగరి. అంత గొప్పది కాశీ .... ఆ కాశీకి మళ్ళీ అలంకారం గంగానది. తత్రేయం మణికర్ణికా. అక్కడ మణికర్ణికా తీర్థం కూడా ఉంది. దీనికున్న గొప్పదనం ఏమిటంటే – ''మధ్యాహ్నే మణికర్ణికా స్నపనజం పుణ్యం న వక్తుం క్షమః/ స్వీయైరబ్ధ శతైశ్చతుర్ముఖ ధరో వేదార్థ దీక్షాగురుః/యోగాభ్యాసబలేన చంద్రశిఖరస్తత్పుణ్య పారంగత/స్త్వత్తీరే ప్రకరోతి సుప్తపురుషం నారాయణం వా శివమ్''... మధ్యాహ్నం 12 గంటలవేళ మణికర్ణికాతీర్థంలో స్నానం చేస్తున్న వారి కోసం శివకేశవ రూపాల్లో పరబ్రహ్మం పోట్లాడుకుంటుందట... నే తీసుకువెడతా అంటే నే తీసుకువెడతా అని.. 'నీయందు ఎవరయినా స్నానం చేస్తే వారికి మోక్షం ఇస్తాను' అని ముక్తిదేవత ఒక సేవకురాలిలాగా చేతులు కట్టుకుని నిలబడి ఉంటుందట.


బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

ఇంతమంది దేవతలతో కూడుకున్న స్వర్గలోకం గొప్పదా? కాశీపట్టణం గొప్పదా? అని ఒకప్పుడు బ్రహ్మగారికి సందేహం వచ్చిందట. పెద్ద త్రాసు సృష్టించి ఒక పళ్ళెంలో స్వర్గలోకాన్ని మరో పళ్ళెంలో కాశీ పట్టణాన్ని, గంగానదిని, మణికర్ణికా తీర్థాన్ని ఉంచాడట...'' కాశీ క్షోణితలే స్థితా గురుతరా స్వర్గో లఘుత్వం గతః'' కాశీ బరువుకు అది ఉంచిన పళ్ళెం కిందికి దిగితే.. స్వర్గలోకం ఉన్న పళ్ళెం పైకి తేలిపోయిందట. అటువంటి కాశీ పట్టణం ఉన్న ఈ దేశం గొప్పది, ఇక్కడ పుట్టడం కూడా గొప్ప అదృష్టం కదూ!

మంచిమాట

తమ దగ్గర ఉన్నదే...

మనసంతా అసూయతో నిండి ఉన్నవారు ఎవరిలోను గొప్పతనాన్ని అంగీకరించ లేరు. ఎవరి గురించి అయినా గొప్పవారు అని అనగానే వెంటనే ఏదో ఒక లోపం వారిలో వెతికి, ఆ ఒక్క దాని వల్ల వారు పనికిరాని వారు అని నిర్ధారించేస్తారు. మానవమాత్రులకి ఏదో ఒక చిన్న లోపం, దోషం కాకపోవచ్చు, ఉండే ఉంటుంది. సద్గుణాలని ఎన్ని ఉన్నా పక్కకి పెట్టి, ఆ చిన్న బలహీనతనే పతాక శీర్షికగా చేస్తారు.



''అయ్యా! మీనుండి సహాయం పొందిన వారే మిమ్మలని గురించి చాలా చెడుగా మాట్లాడుతున్నారు. మీరు వారి గురించి ఒక్క మాట కూడా మాట్లాడరేమి?'' అని ప్రశ్నించిన వారికి ఒక మహానుభావుడు ఇట్లా సమాధానం చెప్పారు. ''ఎవరైనా తమ దగ్గర ఉన్న దానిని మాత్రమే ఇవ్వగలరు కదా! నా దగ్గర ఉన్న దానిని నేను పంచుతున్నాను. వారి దగ్గర ఉన్న దానిని వారు వెలిగక్కుతున్నారు.''

నిజమే కదా! తమ వద్ద లేని దానిని ఎవరైనా ఎట్లా ఇవ్వగలరు? గుండెల నిండా ప్రేమ, సానుభూతి, ఆప్యాయత, దయ మొదలైనవి ఉన్న వారు వాటినే వ్యక్తీకరించ గలుగుతారు. ద్వేషం, పగ, అసూయ ఉన్న వారు వాటినే ప్రకటించగలుగుతారు. మాటలలో వ్యక్తమయ్యే భావాలే మనిషి మనస్తత్వాన్ని, వ్యక్తిత్వాన్ని తెలియ చేస్తాయి.

ఈ రోజు మనతో ఎవరి గురించి అయినా చెడుగా చెపుతున్నారు అంటే, రేపు మన గురించి ఎంతమందితో ఏం చెపుతారో! ఇది గుర్తించి మన జాగ్రత్తలో మనం ఉండాలి. ఇట్లా చెప్పేవారికి కాస్త సృజనాత్మకత కూడా ఉంటుంది. ఎదుటివారు నమ్మే విధంగా చక్కని కల్పనలు చేయగలరు. బట్టతలకి మోకాలికి ముడి పెట్టగలరు.

వాస్తవాన్ని గ్రహించటానికి అటువంటివారి మాటలని వడగట్టవలసి ఉంటుంది. వాటికి వెంటనే ప్రతిస్పందించకుండా ఉండాలి. వీలైనంత దూరంగా ఉండటం మంచిది.

ఒక పాత్రలో దేనినైనా నింపుతూ ఉంటే నిండగానే అది పొంగి పొరలుతూ ఉంటుంది. అదేవిధంగా గుండె అనే పాత్రలో ఏది నిండితే అదే వెలుపలికి ఉబికి వస్తుంది. దానిని తట్టుకోగలగటం కష్టమైన పనే అని చెప్పవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో ప్రేమని కూడా తట్టుకోటం కష్టం. అవతలి వారిని ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. పాయసంలో పడ్డ ఈగ లాగా గిజగిజ లాడవలసి వస్తుంది. కొంచెం ఇబ్బందిగా మొహమాటంగా అనిపించినా ప్రమోదమే కాని, ప్రమాదం ఏమీ ఉండదు. అదే ద్వేషమైతే చెప్పనవసరం లేదు. వాతావరణాన్ని కలుషితం చేయటమే కాదు, కొన్నిమారులు ప్రమాదాలు కూడా తెచ్చి పెడుతుంది. ఇటువంటి వారు సమాజంలో కోకొల్లలుగా కనపడుతూనే ఉంటారు. ఎందుకు ఎదుటి వారి మీద విషం కక్కుతారో తెలియదు. ఎవరు బాగున్నా వీరికి నిద్రపట్టదు. ఏదో ఒక వంకర మాట అనవలసినదే. ఒకప్పుడు మాటలకే పరిమితం అయిన ఈ వ్యవహారం తరువాత అచ్చులో కనపడేది. ఇప్పుడు ఎలెక్ట్రానిక్ మీడియా వేదిక అయింది. ఇక వాట్సప్, ట్విటర్ వంటి వాటిలో విచ్చలవిడిగా విషబీజాలు వెదజల్లటం చూస్తున్నాం. అసలు బాధాకరమైన విషయం ఏమంటే వీటికే ఆదరణ ఎక్కువగా ఉంటోంది. దీనికి కారణం ఆకర్షణ ఒక్కటే కాదు, ఎందుకు ఆ విధంగా చెప్పారో తెలుసుకుందామనే కుతూహలం కూడా అని కొంతమంది విశ్లేషణ. స్పష్టంగా తెలుస్తూనే ఉందిగా – వారి మనస్సులన్నీ ప్రతికూల భావనలతో నిండి ఉన్నాయని!

ఎవరికైనా ఇవ్వాలనుకుంటే, తన దగ్గర ఏదో ఒకటి ఉండాలి కదా! ఉద్దేశం ఉంటే సరి పోదు. శక్తి ఉండాలి, సంపద కూడా ఉండాలి. అది కూడా ఎంత ఇచ్చినా తనకి తక్కువ కాదు అన్నంత నిండుగా ఉంటేనే సాధ్యం. అది ధనం కావచ్చు, విద్య కావచ్చు, వస్తుసంపద కావచ్చు, ప్రేమాభిమానాలు కావచ్చు. మంచివే పెంచుకుందాం. పంచుకుందాం.

– డా. ఎన్. అనంత లక్ష్మి

బౌద్ధవాణి

ఆ సుఖం... నిజమైన సుఖం కాదు!

అది 'కురువుల' పట్టణం. దాని సమీపంలో యమునా నది. చల్లని నీడనిచ్చే మామిడి చెట్ల వనం. అందులో అగ్ని భరద్వాజుని ఆశ్రమం. ఆ సమయంలో బుద్ధుడు ఆ ఆశ్రమంలో ఉంటున్నాడు. అగ్ని భరద్వాజుడు బుద్ధునికి తగిన ఆశ్రమాన్ని ఏర్పాటు చేశాడు. ఒకరోజు బుద్ధుడు ఆ పట్టణంలోకి వెళ్ళి భిక్ష స్వీకరించి వచ్చి, ఈ వనంలో ఒక పెద్ద మామిడి చెట్టు కింద కూర్చొని ఉన్నాడు. సమయం మధ్యాహ్నం దాటింది.

అగ్ని భరద్వాజుని దగ్గరకు మాగందియుడు అనే తాపసి వచ్చాడు. పరస్పర కుశల ప్రశ్నల తర్వాత వారిద్దరూ కలిసి మామిడి తోటలో బుద్ధుడున్న చోటుకు వెళ్లారు. అప్పటికే మాగందియుని విషయం బుద్ధునికి తెలుసు. వారు వచ్చాక కొంత సంభాషణ కామసుఖాల మీద జరిగింది.

''మాగందియా! కామసుఖాలకంటే సుఖాన్నిచ్చే గొప్ప సుఖం వేరే ఉంది.'' అన్నాడు బుద్ధుడు. వారిద్దరూ శ్రద్ధగా వినడం మొదలుపెట్టారు.

''నేను యువరాజుగా ఉన్నప్పుడు నాకోసం మూడు ప్రత్యేక భవంతులు నిర్మించారు. వేసవిలో, వర్షాకాలంలో, హేమంత కాలాల్లో నివసించడానికి అనువైన భవనాలు అవి. ఆయా కాలాల్లో హాయిని చేకూర్చే భవనాలు. దివ్య సుఖాన్నిచ్చే భవనాలు నేను ఆ నాలుగు నెలూ ఆ భవనాలు దిగి వచ్చేవాడినే కాదు. చివరికి ఈ కామ సుఖాల బేలతనాన్ని తెలుసుకున్నాను. నాలో కామతృష్ణ తొలగిపోయింది. పిపాస నశించింది. రాగం వదిలి పోయింది. అప్పుడు కూడా ఆనందించాను. కామం, తృష్ణ, పిపాసలు ఇవ్వలేని ఆనందాన్ని కూడా పొందాను. ఆనందం, దుఃఖం భవనాల్లో లేవు. మన మనస్సులోనే ఉంటాయి.'' అని వారివైపు చూశాడు బుద్ధుడు. శ్రద్ధగా వింటూ కనిపించారు.



''మాగందియా! రాగం ద్వేషం, పిపాస ఉన్న మనస్సునే ప్రక్షాళన చేయాలి. కుష్ఠు వ్యాధి శరీరం, వేడి గ్రహించి హాయి పొందినట్లు రాగద్వేషాలతో ఉన్న మనస్సు కూడా వాటిని పొందినప్పుడు హాయి పొందుతుంది. రాజ భవనాల్లో నేను పొందిన హాయి అలాంటిదే! కుష్ఠు వ్యాధి తగ్గిన శరీరం వేడికి హాయి పొందదు. దానికి వేడితో పనిలేదు. అలాగే రాగరహిత హృదయానికి భవనాలు సుఖాలు అవసరం లేదు. ఆరోగ్యమైన శరీరానికి మంటల వేడి అవసరం లేనట్లే... ఆరోగ్యమైన మనస్సుకి కోర్కెలు అవసరం లేదు.


మాగందియా! ఈ కామభోగలాలసలు గతంలోనూ, భవిష్యత్‌లోనూ మనల్ని వెంటాడుతూనే ఉంటాయి. దుఃఖాన్ని కలిగిస్తూనే ఉంటాయి. ఇంద్రియాల్ని లోబరుచుకుంటూనే ఉంటాయి. వీటికి లోబడి పొందే సుఖం, కుష్ఠువారు వేడివల్ల పొందే సుఖం లాంటిది. ఆ సుఖం సుఖం కాదు. దుఃఖమే!'' అన్నాడు.

''భగవాన్! చల్లని మీ మాటల ద్వారా ఏది నిజమైన సుఖమో, ఏది సత్యమైన దుఃఖరహిత మార్గమో... తెలుసుకోగలిగాను. నన్ను కూడా ఇకనుంచి మీ అనుయాయిగా స్వీకరించండి'' అంటూ ప్రణమిల్లాడు మాగందియుడు.

– డా. బొర్రా గోవర్ధన్

సినిమా

హైదరాబాద్‌లో పాకిస్తాన్ జైలు!


● నాగచైతన్య

హైదరాబాద్‌లో పాకిస్తాన్ జైలు ఏంటి? అనే సందేహం తలెత్తడం ఖాయం. ఇంతకీ విషయం ఏంటంటే.. నాగచైతన్య హీరోగా నటిస్తున్న 'తండేల్' సినిమా కోసం హైదరాబాద్‌లో పాకిస్తాన్ జైలు సెట్ వేశారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ ఆ జైలు సెట్‌లోనే జరుగుతోంది. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్‌పై బన్నీ వాసు ఈ సినిమా నిర్మిస్తున్నారు. చేపల వేటలో భాగంగా పొరపాటున పాకిస్తాన్ సముద్రంలోకి వెళ్లి పట్టుబడిన కొందరు మత్స్యకారుల వాస్తవ ఘటనలతో 'తండేల్' రూపొందుతోంది. పాకిస్తాన్ జైల్లో శిక్ష అనుభవించిన వారిలో ఓ వ్యక్తి పాత్రలో నాగచైతన్య నటిస్తున్నారు. ఈ మూవీ కోసం హైదరాబాద్‌లో పాకిస్తాన్ జైలు సెట్ వేశారు. ప్రస్తుతం ఈ సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. హీరో, హీరోయిన్, ఇతర ముఖ్య తారాగణంపై సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. అలాగే పాకిస్తాన్ జైలు నుంచి విడుదలై భారతదేశానికి వచ్చిన మత్స్యకారులు ఒక రైల్వే స్టేషన్‌లో దిగే సన్నివేశాలను కూడా చిత్రీకరిస్తున్నారట మేకర్స్. హైదరాబాద్‌లోని రైల్వేస్టేషన్‌లో ఈ సీన్స్ తెరకెక్కిస్తున్నారని సమాచారం.

డబుల్ ధమాకా?

హీరోయిన్ త్రిష తెలుగు ప్రేక్షకులకు డబుల్ ధమాకా ఇవ్వనున్నారా? అంటే అవుననే అంటున్నాయి ఫిల్మ్‌నగర్ వర్గాలు. చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర'. 2006లో విడుదలైన 'స్టాలిన్' సినిమా తర్వాత రెండోసారి 'విశ్వంభర' కోసం జోడీ కట్టారు చిరంజీవి–త్రిష. కొన్నేళ్ల తర్వాత చిరంజీవి నటిస్తున్న పూర్తి స్థాయి సోషియో ఫ్యాంటసీ కాన్సెప్ట్ చిత్రమిది. ఇందులోని గ్రాఫిక్స్ ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయని టాక్. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయంపై విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ మూవీలో త్రిష ద్విపాత్రాభినయం చేయనున్నారని టాక్. ఆమె పాత్రకు కథలో చాలా ప్రాధాన్యం ఉందట.. అందుకే డబుల్ రోల్ చేస్తున్నారని భోగట్టా. ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. యూవీ క్రియేషన్స్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ సినిమా 2025 సంక్రాంతికి విడుదల కానున్న విషయం తెలిసిందే.


● త్రిష

వెయ్యి కోట్లతో మైఖేల్

– భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న తొలి బయోపిక్

పాప్ కింగ్ మైఖేల్ జాక్సన్ బయోపిక్ నిర్మాణంలో ఉన్న సంగతి తెలిసిందే. 'మైఖేల్' టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మైఖేల్ జాక్సన్ సోదరుడు జెర్మైన్ జాక్సన్ తనయుడు జాఫర్ జాక్సన్ నటిస్తున్నారు. ''జాఫర్ అచ్చం మైఖేల్ జాక్సన్‌లానే ఉన్నాడు. జాఫర్ నడక.. డ్యాన్స్... ఇలా అన్నీ మైఖేల్‌లానే ఉంటాయి. అందుకే మైఖేల్ పాత్రకు జాఫర్ తప్ప వేరే ఎవరూ నప్పరు'' అని ఈ చిత్రదర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా, నిర్మాత గ్రాహం కింగ్ అన్నారు. ఇప్పటికే విడుదలైన జాఫర్ లుక్ చూసి, 'మైఖేల్ తిరిగి వచ్చాడా అన్నట్లు ఉంది' అని అభిమానులు సైతం పేర్కొన్నారు. కాగా, మైఖేల్ జీవితంలో ఉన్న వివాదాల్లో చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్నది ఒకటి. అయితే మైఖేల్ అమాయకుడని, చిన్నారులను వేధించలేదనే కోణంలో 'మైఖేల్' చిత్రాన్ని ఆంటోయిన్ తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఇప్పటి వరకూ హాలీవుడ్‌లో రూపొందిన బయోపిక్స్‌లో 'మైఖేల్' అత్యంత భారీ బడ్జెట్ బయోపిక్ అంటోంది హాలీవుడ్ ఫిల్మ్ సర్కిల్. రూ. వెయ్యి కోట్లకు పైగా బడ్జెట్ అని సమాచారం. వచ్చే ఏడాది ఏప్రిల్ 18న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలనుకుంటున్నారు. భారీ అంచనాల నడుమ విడుదల కానున్న 'మైఖేల్' చిత్రం పెట్టిన పెట్టుబడికి రెండింతలు... అంటే రూ. రెండువేల కోట్లు వసూలు చేస్తుందనే అంచనాలున్నాయి. ఇక 2009 జూన్ 25న మైఖేల్ కన్ను మూసిన విషయం తెలిసిందే.


● జాఫర్ జాక్సన్

ఆ తర్వాతే నాన్న దర్శకత్వంలో నటిస్తా!

– ఆకాశ్ పూరి



''మా నాన్న (దర్శకుడు పూరి జగన్నాథ్) దర్శకత్వంలో ఇప్పట్లో నటించకూడదనుకున్నాను. నాకు నేనుగా హీరోగా పేరు తెచ్చుకున్న తర్వాతే నాన్న డైరెక్షన్‌లో మూవీ చేస్తాను. నేను నటించే సినిమాల కథలను నాన్న వింటారు. అమ్మానాన్నల సపోర్ట్ నాకు పూర్తిగా ఉంది'' అని హీరో ఆకాశ్ పూరి అన్నారు. ఆయన తొలిసారి ఓ క్లాత్ బ్రాండింగ్‌కు అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆకాశ్ పూరి మాట్లాడుతూ– ''నా గత సినిమా 'చోర్‌బజార్' అంతగా ప్రేక్షకాదరణ పొందలేదు. అందుకే ఈసారి జాగ్రత్తగా కథ ఎంచుకుంటున్నాను. ఓ లవ్ స్టోరీతో పాటు యాక్షన్ మూవీ కథలు విన్నాను. అవి ఫైనలైజ్ చేసే పనిలో ఉన్నాం. నేనిప్పటికీ చిన్న పిల్లాడిలా కనిపిస్తానని అంటుంటారు.. హీరోగా సెట్ అయిన తర్వాతే విలన్ క్యారెక్టర్స్ చేయడం గురించి ఆలోచిస్తా. ప్రస్తుతం మా నాన్న దర్శకత్వంలో రామ్‌గారు నటిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' మూవీ చాలా బాగా వస్తోంది'' అన్నారు.

నవ్వుతూనే ఉంటారు

''కామారెడ్డిలో ఉండే హీరోకి ఓ సమస్య వస్తుంది. దాని పరిష్కారానికి తను ఏం చేశాడు? ఎందుకు హైదరాబాద్ వచ్చాడు? అన్నది 'వెయ్ దరువెయ్' కథాంశం. కొన్ని నిజ జీవిత ఘటనలతో ఈ సినిమాను తెరకెక్కించాం. పూర్తి స్థాయి వినోదాత్మకంగా రూపొందించాం. రెండున్నర గంటల పాటు ప్రేక్షకులు నవ్వుతూనే ఉంటారు'' అని డైరెక్టర్ నవీన్ రెడ్డి అన్నారు. సాయిరామ్ శంకర్ హీరోగా, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'వెయ్ దరువెయ్'. లక్ష్మీ నారాయణ పొత్తూరు సమర్పణలో దేవరాజు పొత్తూరు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 15న విడుదలవుతోంది. చిత్రదర్శకుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ– ''సతీష్ వేగేశ్నగారి దగ్గర దర్శకత్వ శాఖలో చేశాను. 'వెయ్ దరువెయ్'తో దర్శకుడిగా మారాను. ఈ కథ వినగానే దేవరాజుగారికి నచ్చటంతో సినిమా చేయటానికి అంగీకరించారు. సాయిరామ్ శంకర్‌తో పాటు యూనిట్ అంతా బాగా సహకరించారు. భీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు'' అన్నారు.


● నవీన్ రెడ్డి

రాణి రుక్మిణీ దేవి

శ్రీవిష్ణు హీరోగా రూపొందుతోన్న తాజా చిత్రం 'శ్వాగ్'. హసిత్ గోలి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రీతూ వర్మ హీరోయిన్. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. కాగా ఆదివారం (మార్చి 10) రీతూ వర్మ బర్త్ డే. ఈ సందర్భంగా యూనిట్ శుభాకాంక్షలు తెలిపి, 'శ్వాగ్'లో ఆమె చేస్తున్న రాణి రుక్మిణీ దేవి లుక్‌ని రిలీజ్ చేసింది. ''పూర్తి స్థాయి వినోదాత్మకంగా రూపొందుతున్న చిత్రం 'శ్వాగ్'. ఇందులో వింజమర వంశంలోని మహారాణి రుక్మిణీ దేవి పాత్రలో రీతూ వర్మ నటిస్తున్నారు. ఇప్పటికే మా మూవీ టైటిల్, కాన్సెప్ట్ వీడియోకి అద్భుతమైన స్పందన వచ్చింది'' అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: వివేక్ సాగర్, కెమెరా: వేదరామన్ శంకరన్, సహ నిర్మాత: వివేక్ కూఛిబొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతీ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనునాగ వీర.


● రీతూ వర్మ

కథే హీరోగా మారింది

– నందినీ రెడ్డి

''ప్రస్తుతం సినిమా కంటెంట్ మారుతోంది. కథే హీరోగా మారింది. 'లైన్ మ్యాన్'ని వాస్తవ ఘటనలతో చిత్రీకరించారు. ఇలాంటి సినిమా తీసిన యూనిట్‌కి అభినందనలు. ఈ మూవీ హిట్ కావాలి'' అన్నారు డైరెక్టర్ నందినీ రెడ్డి. త్రిగుణ్ హీరోగా వి. రఘుశాస్త్రి దర్శకత్వం వహించిన చిత్రం 'లైన్ మ్యాన్'. పర్పుల్ రాక్ ఎంటర్‌టైనర్స్‌పై రూపొందిన ఈ చిత్రం ఈ నెల 15న తెలుగు, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకకి హీరో శివ కందుకూరి ముఖ్య అతిథిగా విచ్చేసి, బిగ్ టికెట్ లాంచ్ చేసి, సినిమా హిట్టవ్వాలని ఆకాంక్షించారు. త్రిగుణ్ మాట్లాడుతూ– ''మహిళలు లైన్ ఉమెన్‌గా రావడం చూసి 'లైన్ మ్యాన్' చేయాలనుకున్నాను'' అన్నారు. ''లైన్ మెన్‌ల జీవితం కష్టంగా ఉంటుంది. వారి జీవితాన్ని తెరపైకి తీసుకొస్తున్న యూనిట్‌కి థాంక్స్'' అన్నారు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు: ప్రచూర .పి, కాద్రి మణికాంత్, జ్యోతి రఘుశాస్త్రి, భళా స్టూడియో, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: గణేష్ పాపన్న, కెమెరా: శాంతి సాగర్ హెచ్‌జీ, సంగీతం: మణికాంత్.


● నందినీ రెడ్డి, త్రిగుణ్

హే.. హలో..

''అంతా నూతన నటీనటులతో, సాంకేతిక నిపుణులతో రూపొందిన 'పతంగ్' ఘనవిజయం సాధించాలి. జోస్ జిమ్మి సంగీతం చాలా వినసొంపుగా ఉంది'' అని ప్రముఖ పాటల రచయిత, ఆస్కార్ అవార్డ్ విన్నర్ చంద్రబోస్ అన్నారు. పతంగుల పోటీతో రూపొందిన కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకత్వంలో విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి నిర్మించారు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్, వంశీ పూజిత్ ముఖ్య తారలుగా నటించారు. ప్రముఖ గాయకుడు ఎస్పీ చరణ్ ఓ కీలక పాత్ర చేశారు. వేసవిలో ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ చిత్రంలోని 'హే హలో.. నమస్తే...' అంటూ సాగే పాట లిరికల్ వీడియో సాంగ్‌ని రచయిత చంద్రబోస్, దర్శకుడు కేవీ అనుదీప్ విడుదల చేశారు. ''సాఫ్ట్‌వేర్ ఫీల్డ్‌లో వున్న నేను నాని మీద నమ్మకంతో నిర్మాతగా మారాను'' అన్నార సంపత్ మక. ''ఈ చిత్రంతో జోస్ జిమ్మిని ఓ దశాబ్దం గుర్తుపెట్టుకుంటారు'' అని నాని అన్నారు.


● వంశీ పూజిత్, ప్రీతి, అనుదీప్, చంద్రబోస్, ప్రణవ్

స్పోర్ట్స్



పోరాడి ఓడిన శ్రీజ

సింగపూర్ స్మాష్ వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) టోర్నీలో తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. ప్రపంచ మూడో ర్యాంకర్ వాంగ్ మాన్యు (చైనా)తో ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 50వ ర్యాంకర్ శ్రీజ 6–11, 11–9, 5–11, 11–8, 8–11తో పోరాడి ఓడిపోయింది. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో సుతీర్థ ముఖర్జీ 4–11, 11–7, 9–11, 11–9, 10–12తో జియోజిన్ యాంగ్ (చైనా) చేతిలో ఓటమి చవిచూసింది. పురుషుల సింగిల్స్‌లో శరత్ కమల్ క్వాలిఫయింగ్‌లో విజేతగా నిలిచి మెయిన్ 'డ్రా'కు అర్హత పొందాడు.

జొకోవిచ్ శుభారంభం



ఐదేళ్ల తర్వాత ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నీలో బరిలోకి దిగిన సెర్బియా టెన్నిస్ స్టార్ జొకోవిచ్ శుభారంభం చేశాడు. తొలి రౌండ్‌లో 'బై' పొంది నేరుగా రెండో రౌండ్ మ్యాచ్ ఆడిన జొకోవిచ్ 6–2, 5–7, 6–3తో ప్రపంచ 69వ ర్యాంకర్ అలెగ్జాండర్ వుకిచ్ (ఆస్ట్రేలియా)పై గెలిచాడు. 'మాస్టర్స్ సిరీస్' ఈవెంట్స్‌లో జొకోవిచ్‌కిది 400వ విజయం కావడం విశేషం. కేవలం రాఫెల్ నాదల్ (స్పెయిన్) మాత్రమే మాస్టర్స్ టోర్నీల్లో 400కంటే ఎక్కువ మ్యాచ్‌ల్లో గెలుపొందాడు.



మళ్లీ టెస్టుల్లో నంబర్‌వన్‌గా...

అన్ని ఫార్మాట్‌లలో టీమిండియానే 'టాప్'

దుబాయ్: సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను 4–1తో కైవసం చేసుకున్న భారత్ తాజాగా సంప్రదాయ ఫార్మాట్‌లోనూ అగ్రస్థానానికి చేరుకుంది. దీంతో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అన్ని ఫార్మాట్‌ల ర్యాంకింగ్స్‌లోనూ భారత్ నంబర్‌వన్‌గా నిలిచింది. గతేడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు అగ్రస్థానంలో నిలిచిన భారత్... దక్షిణాఫ్రికా పర్యటనలో ఓటమితో రెండో స్థానానికి పడిపోయింది. మళ్లీ రోజుల వ్యవధిలోనే నంబర్‌వన్ ర్యాంకు దక్కించుకుంది. ఇదివరకే భారత్ అటు వన్డే, ఇటు టి20 ఫార్మాట్‌లలో టాప్ ర్యాంకులో కొనసాగుతోంది. నాలుగో టెస్టు విజయంతోనే టీమిండియా ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్‌లోనూ మొదటి ర్యాంక్‌కు ఎగబాకింది. తద్వారా క్రికెట్‌లో అన్నింటా భారత జట్టు టాపర్ అయ్యింది. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్ 122 రేటింగ్ పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా (117), ఇంగ్లండ్ (111) వరుసగా రెండు, మూడో ర్యాంకుల్లో ఉన్నాయి. వన్డేల్లో భారత్ (121), ఆస్ట్రేలియా (118), దక్షిణాఫ్రికా (110) టాప్-3 ర్యాంకుల్లో నిలిచాయి. టి20ల్లో టీమిండియా (266), ఇంగ్లండ్ (256), ఆస్ట్రేలియా (255) వరుసగా 1, 2, 3 స్థానాల్లో ఉన్నాయి.

విజేత వెర్‌స్టాపెన్



జిద్దా: ఫార్ములా వన్ తాజా సీజన్‌లో తన జోరు కొనసాగిస్తూ రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ వరుసగా రెండో రేసులోనూ టైటిల్ సాధించాడు. సౌదీ అరేబియా గ్రాండ్‌ప్రిలో నిర్ణీత 50 ల్యాప్‌లను వెర్‌స్టాపెన్ అందరికంటే వేగంగా 1 గంట 20 నిమిషాల 43.273 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. 'పోల్ పొజిషన్'తో రేసును ఆరంభించిన వెర్‌స్టాపెన్ చివరిదాకా తన ఆధిక్యాన్ని కాపాడుకొని తన కెరీర్‌లో 56వ విజయాన్ని నమోదు చేసుకున్నాడు. సీజన్ తొలి రేసు బహ్రెయిన్ గ్రాండ్‌ప్రిలోనూ వెర్‌స్టాపెన్ నెగ్గాడు. సీజన్‌లోని తదుపరి రేసు ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రి ఈనెల 24న జరుగుతుంది.

ప్లేఆఫ్స్‌కు ఢిల్లీ



- జెమీమా, క్యాప్సీ మెరుపులు
- పరుగు తేడాతో బెంగళూరు ఓటమి
- రిచా ఘోష్ అర్ధ సెంచరీ వృథా

న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో గత ఏడాది రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ ఈ ఏడాదీ ప్లేఆఫ్స్ దశకు అర్హత సాధించింది. ఆదివారం ఆఖరి బంతిదాకా సాగిన పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ పరుగు తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుపై గెలుపొందింది. ఈ సీజన్‌లో ఢిల్లీకిది ఐదో విజయం. మొదట ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. పవర్‌ప్లేలో ఓపెనర్లు మెగ్ లానింగ్ (26 బంతుల్లో 29; 5 ఫోర్లు), షఫాలీ వర్మ (18 బంతుల్లో 23; 3 ఫోర్లు, 1 సిక్స్) 54 పరుగులతో శుభారంభమిచ్చారు. తర్వాత 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జెమీమా రోడ్రిగ్స్ (36 బంతుల్లో 58; 8 ఫోర్లు, 1 సిక్స్), అలైస్ క్యాప్సీ (32 బంతుల్లో 48; 8 ఫోర్లు) క్రీజులో ఉన్నంతసేపు స్కోరు బోర్డును ఉరుకులు పెట్టించారు. మూడో వికెట్‌కు ఇద్దరు కలిసి 61 బంతుల్లోనే 97 పరుగులు జోడించారు. జెమీమా 26 బంతుల్లో అర్ధసెంచరీ సాధించింది. స్పిన్నర్ శ్రేయాంక 4 వికెట్లు తీసింది. అనంతరం బెంగళూరు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసి ఓడింది. ఓపెనర్, కెప్టెన్ స్మృతి మంధాన (5) విఫలమైనా... టాపార్డర్‌లో సోఫీ మోలినెక్స్ (30 బంతుల్లో 33; 5 ఫోర్లు), ఎలీస్ పెరీ (32 బంతుల్లో 49; 7 ఫోర్లు, 1 సిక్స్) బెంగళూరును నడిపించారు. ఓవర్ వ్యవధిలో ఇద్దరు పెవిలియన్ చేరారు. ఈ దశలో రిచా ఘోష్ (29 బంతుల్లో 51; 4 ఫోర్లు, 3 సిక్సర్లు), సోఫీ డివైన్ (16 బంతుల్లో 26; 1 ఫోర్, 2 సిక్స్‌లు) మ్యాచ్‌పై ఆశలు రేపారు. చివరి ఓవర్లో బెంగళూరు విజయానికి 17 పరుగులు కావాల్సి ఉండగా, రిచా రెండు భారీ సిక్స్‌లు బాదింది. ఒక బంతి 2 పరుగుల విజయ సమీకరణం వద్ద రిచా రనౌట్ కావడంతో పరుగు తేడాతో ఢిల్లీ గట్టెక్కింది. నేడు గుజరాత్ జెయింట్స్‌తో యూపీ వారియర్స్ తలపడుతుంది. 10 పాయింట్లతో ముంబై ఇండియన్స్, ఢిల్లీ ఇప్పటికే 'ప్లే ఆఫ్స్' చేరగా... ఆరు పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న యూపీ ప్లే ఆఫ్స్ దశకు అర్హత పొందే అవకాశాలు సజీవంగా ఉండాలంటే తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గుజరాత్‌పై తప్పనిసరిగా గెలవాలి.

సాత్విక్–చిరాగ్ జోడీదే టైటిల్



- ఫ్రెంచ్ ఓపెన్‌లో రెండోసారి విజేతగా నిలిచిన భారత ద్వయం
- ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా డబుల్స్ టైటిల్ హస్తగతం

పారిస్: ఆద్యంతం ఆధిపత్యం చలాయిస్తూ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) జోడీ ఈ ఏడాది తమ ఖాతాలో తొలి టైటిల్‌ను జమ చేసుకుంది. ఆదివారం ముగిసిన ఫ్రెంచ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–750 టోర్నీలో సాత్విక్–చిరాగ్ ద్వయం చాంపియన్‌గా నిలిచింది. కేవలం 37 నిమిషాల్లో ముగిసిన పురుషుల డబుల్స్ ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్ జంట సాత్విక్–చిరాగ్ 21–11, 21–17తో లీ జె హుయ్–పో సువాన్ యాంగ్ (చైనీస్ తైపీ) జోడీని ఓడించింది. టైటిల్ గెలిచే క్రమంలో భారత జోడీ తమ ప్రత్యర్థులకు ఒక్కగేమ్ కూడా కోల్పోకపోవడం విశేషం. విజేతగా నిలిచిన సాత్విక్–చిరాగ్ శెట్టిలకు 62,900 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 52 లక్షలు), 11,000 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహారాష్ట్ర ప్లేయర్ చిరాగ్ శెట్టి 2022లోనూ ఫ్రెంచ్ ఓపెన్‌లో టైటిల్ గెలిచారు. ఈ ఏడాది సాత్విక్–చిరాగ్ మలేసియా మాస్టర్స్ టోర్నీ, ఇండియా ఓపెన్ టోర్నీలలో ఫైనల్ చేరి రన్నరప్ ట్రోఫీలతో సరిపెట్టుకున్నారు. మూడో టోర్నీలో మాత్రం ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా విజేతగా నిలిచారు.

శనివారం అర్ధరాత్రి దాటాక ముగిసిన సెమీఫైనల్లో ప్రపంచ చాంపియన్స్ కాంగ్ మిన్ హుక్–సియో సెంగ్ జే (దక్షిణ కొరియా) జోడీని 21–13, 21–16తో చిత్తు చేసిన సాత్విక్–చిరాగ్... ఫైనల్లోనూ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. సుదీర్ఘ ర్యాలీలు సాగకుండా కళ్లు చెదిరే స్మాష్‌లతో పాయింట్లను తొందరగా ముగించారు. తొలి గేమ్‌లో తొలి ఏడు నిమిషాల్లోనే సాత్విక్–చిరాగ్ 11–4తో ఆధిక్యంలోకి వెళ్లారు. ఆ తర్వాత అదే జోరును కొనసాగిస్తూ మరో నాలుగు నిమిషాల్లో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. రెండో గేమ్‌లో చైనీస్ తైపీ జోడీ నుంచి కాస్త ప్రతిఘటన ఎదురైనా కీలకదశలో భారత ద్వయం పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకుంది.

బజరంగ్, రవి దహియాలకు షాక్

ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ నుంచి అవుట్





సోనెపట్ (హరియాణా): టోక్యో ఒలింపిక్స్‌లో రజతం నెగ్గిన రవి దహియా... కాంస్య పతకం నెగ్గిన బజరంగ్ పూనియాలకు షాక్! పారిస్ ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నీల్లో బరిలోకి దిగే భారత జట్టును ఎంపిక చేసేందుకు నిర్వహించిన సెలెక్షన్ ట్రయల్స్‌లో బజరంగ్ (65 కేజీలు), రవి (57 కేజీలు) అనూహ్యంగా ఓడిపోయారు. ఆదివారం నిర్వహించిన ట్రయల్స్‌లో సెమీఫైనల్లో బజరంగ్ 1–9తో రోహిత్ చేతిలో ఓడాడు. ఫైనల్లో రోహిత్‌పై సుజీత్ కల్కాల్ గెలుపొంది ఆసియా, వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగిన 57 కేజీల విభాగంలో తొలి బౌట్‌లో రవి దహియా 13–14తో అమన్ సెహ్రావత్ చేతిలో... రెండో బౌట్‌లో 8–10తో ఉదిత్ చేతిలో ఓడిపోయాడు. ఇతర ఒలింపిక్ వెయిట్ కేటగిరీల్లో జైదీప్ (74 కేజీలు), దీపక్ పూనియా (86 కేజీలు), దీపక్ నెహ్రా (97 కేజీలు), సుమిత్ మలిక్ (125 కేజీలు) విజేతలుగా నిలిచి భారత జట్టుకు ఎంపికయ్యారు. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీ ఏప్రిల్ 19 నుంచి 21 వరకు కిర్గిస్తాన్‌లో... వరల్డ్ క్వాలిఫయింగ్ టోర్నీ మే 9 నుంచి 12 వరకు ఇస్తాంబుల్‌లో జరుగుతాయి.

ముంబై 224 ఆలౌట్

రాణించిన శార్దుల్ ఠాకూర్



ముంబై: విదర్భ జట్టుతో ఆదివారం మొదలైన రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీ ఫైనల్లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 64.3 ఓవర్లలో 224 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు పృథ్వీ షా (46; 5 ఫోర్లు), భూపేన్ లాల్వాని (37; 4 ఫోర్లు) తొలి వికెట్‌కు 81 పరుగులు జోడించారు. భూపేన్ అవుటయ్యాక ముంబై పతనం మొదలైంది. ముంబై 111/6తో ఇబ్బందుల్లో పడిన దశలో శార్దుల్ ఠాకూర్ (69 బంతుల్లో 75; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) విదర్భ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 37 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన శార్దుల్ చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. విదర్భ బౌలర్లలో హర్ష్ దూబే, యశ్ ఠాకూర్ 3 వికెట్ల చొప్పున తీయగా... ఉమేశ్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 31 పరుగులు చేసింది.

శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సీ జట్టుకు మరో విజయం



లాల్‌రొమావియా

లుధియానా: ఐ–లీగ్ జాతీయ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి డెక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) ఖాతాలో 11వ విజయం చేరింది. ఢిల్లీ ఎఫ్‌సీతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో శ్రీనిధి డెక్కన్ జట్టు 1–0 గోల్ తేడాతో గెలుపొందింది. ఆట 22వ నిమిషంలో రిల్వాన్ పాస్‌ను హెడర్ షాట్‌తో లాల్‌రొమావియా బంతిని గోల్‌పోస్ట్‌లోనికి పంపించాడు. దాంతో శ్రీనిధి డెక్కన్ జట్టు 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత శ్రీనిధి జట్టు ఈ ఆధిక్యాన్ని చివరి నిమిషందాకా కాపాడుకుంది. మొత్తం 13 జట్లు పోటీపడుతున్న ఈ లీగ్‌లో ప్రస్తుతం శ్రీనిధి జట్టు 36 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈనెల 17న జరిగే తదుపరి మ్యాచ్‌లో గోకులం కేరళ ఎఫ్‌సీతో శ్రీనిధి జట్టు తలపడుతుంది.

ఆసీస్ లక్ష్యం 279: ప్రస్తుతం 77/4

క్రైస్ట్‌చర్చ్: రెండో టెస్టులో న్యూజిలాండ్ నిర్దేశించిన 279 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 77 పరుగులు చేసింది. విజయానికి ఆసీస్ మరో 202 పరుగుల దూరంలో ఉంది. కివీస్ బౌలర్లలో హెన్రీ, సియర్స్ 2 వికెట్ల చొప్పున పడగొట్టారు. మరో 6 వికెట్లు తీస్తే కివీస్‌కు విజయం దక్కుతుంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 134/2తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన న్యూజిలాండ్ 372 పరుగులకు ఆలౌటైంది.

భవిత

విద్య, ఉద్యోగ సమాచారం

ఏపీఆర్‌జేసీ సెట్-2024

గుంటూరులోని ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్(ఇంగ్లిష్ మాధ్యమం) మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏపీఆర్‌జేసీ సెట్-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 10(బాలురు, బాలికలు) గురుకుల జూనియర్ కళాశాలలు ఉన్నాయి.

» **మొత్తం సీట్ల సంఖ్య:** 1149.
» **గ్రూపులు:** ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, ఈఈటీ, సీజీటీ.
» **అర్హత:** 2023–24 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షలో ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కులు, రిజర్వేషన్, స్పెషల్ కేటగిరీ, స్థానికత ఆధారంగా సీట్లను కేటాయిస్తారు.
» **పరీక్ష విధానం:** ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో మొత్తం 150 మార్కులకు ఉంటుంది. విద్యార్థులు ఎంపిక చేసుకునే గ్రూప్ ఆధారంగా సంబంధిత సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష సమయం 2.30 గంటలు. ప్రశ్నపత్రం తెలుగు/ఇంగ్లిష్, ఉర్దూ/ఇంగ్లిష్ మాధ్యమాల్లో ఉంటుంది. పదో తరగతి స్థాయిలో ప్రశ్నలు అడుగుతారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 31.03.2024
» **ప్రవేశ పరీక్షతేది:** 25.04.2024.
» **వెబ్‌సైట్:** https://aprs.apcfss.in/

ఐకార్-ఏఎస్ఆర్‌బీ, న్యూఢిల్లీలో 21 అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు

న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఏఎస్ఆర్‌బీ).. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ఐసీఏఆర్)లో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 21
» **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ లేదా డిగ్రీ స్థాయిలో ఇంగ్లిష్, హిందీ సబ్జెక్ట్‌లు చదివి ఉండాలి.
» **పని అనుభవం:** కేంద్ర/రాష్ట్ర గుర్తింపు సంస్థ విద్యా సంస్థల్లో హిందీ,ఇంగ్లిష్‌లో మూడేళ్లు బోధించిన అనుభవం ఉండాలి. లేదా గుర్తింపు పొందిన సంస్థల్లో హిందీ నుంచి ఇంగ్లిష్ అనువాదం చేసిన అనుభవం ఉండాలి.
» **వయసు:** 35ఏళ్లు మించకూడదు. ఎస్సీ,ఎస్టీలకు ఐదేళ్లు,ఓబీసీలకు మూడేళ్ల సడలింపు ఉంటుంది.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష,ఇంటర్వ్యూ ద్వారా.
» **పరీక్ష విధానం:** ఆబ్జెక్టివ్-కమ్-డిస్క్రిప్టివ్ పరీక్ష. మొత్తం 200 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష వ్యవధి 3 గంటలు. ఇంటర్వ్యూ 30 మార్కులకు ఉంటుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 03.04.2024.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 02.05.2024
» **ఆబ్జెక్టివ్ కమ్ డిస్క్రిప్టివ్ పరీక్ష తేది:** 01.09.2024
» **వెబ్‌సైట్:** http://www.asrb.org.in

కేంద్ర సాయుధ దళాల్లో 4,187 ఎస్ఐ పోస్టులు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ).. ఢిల్లీ పోలీస్-సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్(సీఏపీఎఫ్ఎస్)లో.. సబ్-ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ) నియామక పరీక్ష-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ పరీక్ష ద్వారా ఢిల్లీ పోలీసు విభాగంతోపాటు కేంద్ర సాయుధ బలగాలైన (సీఏపీఎఫ్)-బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీలో సబ్-ఇన్‌స్పెక్టర్ పోస్టులను భర్తీ చేస్తారు.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 4,187
» **పోస్టుల వివరాలు:** ఢిల్లీలో సబ్-ఇన్‌స్పెక్టర్ పోస్టులు(పురుషులు)-125, సబ్ -ఇన్‌స్పెక్టర్ పోస్టులు(మహిళలు)-61, సీఏపీఎఫ్ఎస్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌లు-4001.
» **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమాన అర్హత ఉండాలి. నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
» **వయసు:** 01.08.2024 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు లభిస్తుంది.
» **వేతనం:** రూ.35,400 నుంచి రూ.1,12,400.
» **ఎంపిక విధానం:** సీబీటీ రాతపరీక్ష, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్(పీఎస్‌టీ)/ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్(పీఈటీ), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 28.03.2024
» **కంప్యూటర్ ఆధారిత పరీక్ష తేదీలు:** 09.05.2024, 10.05.2024, 13.05.2024.
» **వెబ్‌సైట్:** https://ssc.nic.in

తెలంగాణ టీఆర్‌టీ-డీఎస్సీ-2024

తెలంగాణ రాష్ట్రంలోని స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. గత ఏడాది డీఎస్సీకి దరఖాస్తు చేసిన వారు మళ్లీ చేయనవసరం లేదు

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 11,062.
» **పోస్టుల వివరాలు:** స్కూల్ అసిస్టెంట్‌లు(ఎస్ఏ)-2,629,ఎస్‌జీటీ-6,508,ఎల్‌పీ-727,పీఈటీ-182,ఎస్ఏ(స్పెషల్)-220,ఎస్జీటీ(స్పెషల్)-796

అర్హతలు

» సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులకు డీఎడ్ పూర్తిచేసిన వారే అర్హులు. బీఈడీ వారు అర్హులు కాదు. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) పోస్టులకు బీఈడీ పూర్తిచేసిన వారు అర్హులు. నాలుగేళ్ల బీఈడీ పూర్తిచేసిన వారు కూడా అర్హులే. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసేవారు ఇంటర్‌లో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. దీనితో పాటు యూజీ డీపీఈడీ కోర్సు పూర్తిచేసి ఉండాలి. డిగ్రీ పూర్తిచేసిన వారు బీపీఈడీ కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి. బీఈడీ,డీఎడ్ చివరి సంవత్సరం చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
» తెలంగాణ, ఏపీ టెట్ లేదా సెంట్రల్ టెట్(సీటెట్)లో క్వాలిఫై అయి ఉండాలి.
» **వయసు:** 01.07.2023 నాటికి 18 నుంచి 46 ఏళ్లలోపు ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లు, మాజీ సైనికులకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌లకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష(టీఆర్‌టీ)కు 80%, టెట్‌లో పొందిన మార్కులకు 20% వెయిటేజీ ఉంటుంది. దీని ద్వారా అభ్యర్థులను ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **దరఖాస్తులకు చివరితేది:** 02.04.2024.
» **పరీక్ష తేదీలు:** త్వరలో ప్రకటిస్తారు.
» **వెబ్‌సైట్:** https://schooledu.telangana.gov.in

సింగరేణిలో 272 ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్).. ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 272

పోస్టుల వివరాలు

» **ఎగ్జిక్యూటివ్ పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రైనీ(మైనింగ్),ఈ2గ్రేడ్-139, మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఎఫ్ అండ్ ఎ), ఈ2 గ్రేడ్-22, మేనేజ్‌మెంట్ ట్రైనీ(పర్సనల్),ఈ2 గ్రేడ్-22, మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఐఈ), ఈ2 గ్రేడ్-10, మేనేజ్‌మెంట్ ఎస్టేట్స్ ఆఫీసర్, ఈ1 గ్రేడ్-10, మేనేజ్‌మెంట్ ట్రైనీ(హైడ్రో-జియాలజిస్ట్), ఈ2 గ్రేడ్-02, మేనేజ్‌మెంట్ ట్రైనీ(సివిల్), ఈ2 గ్రేడ్-18, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, ఈ1 గ్రేడ్-03, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, ఈ3 గ్రేడ్-30.
» **నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు:** సబ్-ఓవర్సీర్ ట్రైనీ(సివిల్), టీ-ఎస్ గ్రేడ్‌సి-16.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ /బీటెక్ /బీఎస్సీ (ఇంజనీరింగ్), సీఏ/ఐసీడబ్ల్యూఏ/సీఎంఏ, డిగ్రీ, పీజీ డిప్లొమా, ఎంబీఏ, ఎంఎస్సీ, ఎంబీబీఎస్, డిప్లొమా ఉత్తీర్ణులవ్వాలి. **వయసు:** గరిష్టంగా 30 ఏళ్లు మించకూడదు. జీడీఎంవో పోస్టులకు 45 ఏళ్లు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్ల వయసు సడలింపు ఉంటుంది.
» **ఎంపిక విధానం:** రిక్రూట్‌మెంట్ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్), సర్టిఫికేట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 18.03.2024
» **వెబ్‌సైట్:** https://scclmines.com/scclnew/index.asp

పదితోనే కేంద్ర కొలువు

» 2049 పోస్ట్‌ల భర్తీకి ఎస్ఎస్‌సీ నోటిఫికేషన్
» టెన్త్, ఇంటర్, డిగ్రీ అర్హతగా ఉద్యోగాలు
» రాత పరీక్ష, స్కిల్ టెస్ట్‌ల ఆధారంగా ఎంపిక

స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ).. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో వివిధ ఉద్యోగాల భర్తీకి ఎంపిక ప్రక్రియ చేపట్టే నియామక సంస్థ! ఎస్ఎస్‌సీ తాజాగా కేంద్రంలోని (పలు శాఖలు, విభాగాల పరిధిలో.. మొత్తం 2049 గ్రూప్-సి, గ్రూప్-డి పోస్ట్‌ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది! ఆయా పోస్ట్‌లను అనుసరించి పదో తరగతి మొదలు బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణుల వరకు.. పోటీ పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో.. ఎస్ఎస్‌సీ నోటిఫికేషన్ వివరాలు, ఎంపిక ప్రక్రియ, పరీక్ష విధానం, సిలబస్ విశ్లేషణ, ప్రిపరేషన్ తదితర సమాచారం..



మొత్తం పోస్టులు 2,049

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నియామక సంస్థ.. ఎస్ఎస్‌సీ తాజా నోటిఫికేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని మొత్తం 2,049 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. రీజియన్ల వారీగానూ ఖాళీలను పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఉండే సదరన్ రీజియన్‌లో 90 పోస్టులు ఉన్నాయి.

అర్హతలు

- పోస్ట్‌ల స్థాయిని బట్టి 2024,మార్చి 18 నాటికి పదో తరగతి, ఇంటర్మీడియెట్, బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. 2024, జూన్ 13 నాటికి ఆయా అర్హతలు పొందే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయసు:** పోస్టును అనుసరించి జూన్ 1, 2024 నాటికి కనీస వయసు 18 ఏళ్లు, గరిష్ట వయసు 30 ఏళ్లు ఉండాలి. రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ట వయో పరిమితిలో సడలింపు లభిస్తుంది.

రెండు దశల ఎంపిక ప్రక్రియ

ఎస్ఎస్‌సీ పోస్టుల భర్తీకి రెండు దశలుగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది. తొలిదశలో ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్ష నిర్వహిస్తారు. అందులో పొందిన మార్కులు, నిర్దిష్ట కటాఫ్ నిబంధనలను అనుసరించి.. మెరిట్ జాబితా రూపొందిస్తారు. ఈ మెరిట్ జాబితాలో నిలిచిన వారికి తదుపరి దశలో టైపింగ్, డేటాఎంట్రీ, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ విభాగాల్లో స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు.

200 మార్కులకు రాత పరీక్ష

తొలి దశలో రాత పరీక్ష నాలుగు విభాగాల్లో 200 మార్కులకు నిర్వహిస్తారు. ఇందులో జనరల్ ఇంటెలిజెన్స్ 25 ప్రశ్నలు–50 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ 25 ప్రశ్నలు–50 మార్కులు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 25 ప్రశ్నలు–50 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 25 ప్రశ్నలు–50 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. పరీక్షకు కేటాయించిన సమయం ఒక గంట. ప్రతి తప్పు సమాధానానికి 1/2 మార్కు నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

అర్హతను బట్టి.. క్లిష్టత స్థాయి

రాత పరీక్షలో పేర్కొన్న విభాగాలు, అంశాలు అన్ని పోస్ట్‌లలోనూ ఉమ్మడిగా ఉన్నప్పటికీ.. అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న పోస్ట్‌కు పేర్కొన్న అర్హత స్థాయిని బట్టి ప్రశ్నల క్లిష్టత స్థాయి ఉంటుంది. పదో తరగతి అర్హత పోస్ట్‌లకు, ఇంటర్ అర్హత పోస్ట్‌లకు, డిగ్రీ అర్హత పోస్ట్‌లకు వేర్వేరు ప్రశ్నలు ఎదురవుతాయి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 2024, మార్చి18
- **దరఖాస్తుల సవరణకు అవకాశం:** మార్చి 22 – మార్చి 24
- **పరీక్ష తేదీలు:** 2024 మే 6–8 తేదీల్లో జరుగనున్నాయి.
- **వెబ్‌సైట్:** https://ssc.nic.in

రాత పరీక్షలో రాణించేలా

ఎంపిక ప్రక్రియలో కీలకమైన రాత పరీక్షలో విజయానికి.. అభ్యర్థులు ముందుగా ఆయా పోస్ట్‌లకు నిర్దేశించిన సిలబస్‌ను సమగ్రంగా అవగాహన చేసుకోవాలి. దాని ఆధారంగా ప్రిపరేషన్‌కు ఉపక్రమించాలి.

జనరల్ ఇంటెలిజెన్స్

ఈ విభాగంలో గుర్తులు,ప్రాబ్లమ్ సాల్వింగ్,రిలేషన్‌షిప్, క్లాసిఫికేషన్, నంబర్ సిరీస్, సిమాటిక్ అనాలజీ, ఫిగరల్ అనాలజీ, వెన్ డయాగ్రమ్స్, డ్రాయింగ్ ఇన్ఫరెన్సెస్ తదితర అంశాలపై దృష్టి పెట్టాలి.

జనరల్ అవేర్‌నెస్

దీనికి సంబంధించి జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ టాపిక్స్‌పై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలి. అదే విధంగా హిస్టరీ, జాగ్రఫీ, ఎకానమీ, పాలిటీ, సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి ముఖ్యాంశాలపై దృష్టి పెట్టాలి.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

ఈ విభాగంలో రాణించేందుకు అర్థమెటిక్‌తో పాటు ప్యూర్ మ్యాథ్స్ అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలి. నంబర్ సిస్టమ్స్, డెసిమల్స్, ఫ్రాక్షన్స్, పర్సంటేజెస్, రేషియోస్, అల్జీబ్రా, ట్రిగ్నోమెట్రీ, లీనియర్ ఈక్వేషన్స్, టాంజెంట్స్ వంటి ప్యూర్ మ్యాథ్స్ అంశాలను ప్రాక్టీస్ చేయాలి.

ఇంగ్లిష్ లాంగ్వేజ్

ఈ విభాగంలో రాణించేందుకు వ్యాకరణంపై పట్టు సాధించాలి. పార్ట్స్ ఆఫ్ స్పీచ్ మొదలు ప్యాసేజ్ కాంప్రహెన్షన్ వరకూ.. అన్ని రకాల గ్రామర్ అంశాలను చదవాలి. ముఖ్యంగా యాక్టివ్ అండ్ పాసివ్ వాయిస్, డైరెక్ట్ అండ్ ఇన్‌డైరెక్ట్ స్పీచ్, సినానిమ్స్, యాంటానిమ్స్, వన్ వర్డ్ సబ్‌స్టిట్యూషన్‌లపై పట్టు సాధించాలి.

రివిజన్, మాక్ టెస్ట్‌లు

అభ్యర్థులు ప్రిపరేషన్‌లో నిరంతరం రివిజన్ కొనసాగించే వ్యూహం అనుసరించాలి. అదే విధంగా ఒక టాపిక్ లేదా యూనిట్ పూర్తయ్యాక నమూనా పరీక్షలు రాయాలి. అదే విధంగా అన్ని విభాగాలకు సంబంధించి మాక్ టెస్ట్‌లకు హాజరవ్వాలి. అర్థమెటిక్‌పై పూర్తి స్థాయిలో పట్టు సాధించాలి. ఇందుకోసం పదో తరగతి స్థాయిలోని గణిత పుస్తకాలతో తమ ప్రిపరేషన్ ప్రారంభించాలి. వాటి ద్వారా ముందుగా కాన్సెప్ట్‌లపై అవగాహన ఏర్పరచుకుని.. అప్లికేషన్ దృక్పథంతో ప్రాక్టీస్ చేయడం ద్వారా ఆయా అంశాలపై పట్టు లభిస్తుంది.

సీహెచ్ఎస్ఎల్, సీజీఎల్ పేపర్స్ ప్రాక్టీస్

అభ్యర్థులు గత అయిదేళ్లకు సంబంధించిన సీహెచ్ఎస్ఎల్, సీజీఎల్ పేపర్లను ప్రాక్టీస్ చేయడం వల్ల వేగం పెరుగుతుంది. అంతేకాకుండా ఎస్ఎస్‌సీ పరీక్షల్లో అడిగే ప్రశ్నల శైలిపై అవగాహన ఏర్పడుతుంది. తద్వారా పరీక్షకు పూర్తిస్థాయి సన్నద్ధత లభిస్తుంది. దీంతోపాటు పోస్ట్‌లకు దరఖాస్తు సమయంలోనే స్కిల్ టెస్ట్‌పై స్పష్టత ఏర్పరచుకుని వాటికి సంబంధించి కూడా సన్నద్ధత పొందడం మేలు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు (గురువారం ముగింపు)

సెన్సెక్స్ ▲	33	74,119
నిఫ్టీ ▲	20	22,494

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (శుక్రవారం ముగింపు)

నాస్‌డాక్	16,085	▽	188
డోజోన్స్	38,723	▽	69
ఎఫ్‌టీఎస్ఈ 100	7,660	▽	33
డాక్స్	17,811	▽	4
షాంఘై	3,046	▽	19
నికాయ్	39,699	▲	101

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	82.44	82.42
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	104.30	106.85
€	యూరో	ఎస్‌బీఐ	89.21	91.56
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	55.14	56.39
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	55.49	53.57
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	59.87	64.10
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.17	22.74
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.65	23.43
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.37	12.37

షరతులు నచ్చితేనే రుణం..

ఎన్నో అవసరాలకు రుణాలు తీసుకోవడం నేడు సర్వ సాధారణంగా మారింది. డిజిటైజేషన్ కారణంగా కోరుకున్నంత రుణం నిమిషాల వ్యవధిలోనే బ్యాంక్ ఖాతాకు జమ అవుతోంది. అవసరంలో ఉన్న వారు రుణం వస్తే చాలన్నట్టు, మిగిలిన ముఖ్యమైన విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. దీనివల్ల తర్వాతి కాలంలో పడే భారాన్ని చూసి ఆందోళన చెందే పరిస్థితి. షరతులు, నియమ, నిబంధనలు, ఫీజుల గురించి తెలుసుకోకుండానే రుణ ఒప్పందంపై నిస్సంకోచంగా సంతకాలు చేయకూడదు. రుణానికి సంబంధించి కీ ఫ్యాక్ట్ స్టేట్‌మెంట్ (కేఎఫ్ఎస్/ముఖ్య విషయాల సమాహారం)ను తప్పకుండా చదవాలి. దాన్ని అర్థం చేసుకున్న తర్వాతే బ్యాంక్ లేదా ఎన్‌బీఎఫ్‌సీతో అంగీకారానికి రావాలి. కేఎఫ్ఎస్‌ను రుణ గ్రహీతలకు తప్పకుండా అందజేయాలంటూ ఆర్‌బీఐ తన నియంత్రణ పరిధిలోని అన్ని ఆర్థిక సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. ఒక విధంగా రుణ గ్రహీతకు రుణంపై కళ్లు తెరిపించేదే కేఎఫ్ఎస్.

- రుణానికి సంబంధించి అన్ని వివరాలు
- అన్ని రకాల చార్జీల సమాచారం
- రిటైల్, ఎంఎస్ఎంఈ రుణాలకు కేఎఫ్ఎస్ తప్పనిసరి
- బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు తప్పకుండా ఇవ్వాల్సిందే
- ఇందుకు సంబంధించి ఆర్‌బీఐ ఆదేశాలు


కేఎఫ్ఎస్‌తో రుణ గ్రహీత నిర్ణయం సులభంగా మారుతుంది. ఒక బ్యాంక్ ఇస్తున్న రుణ ఆఫర్‌తో పోలిస్తే మరో బ్యాంక్ లేదా ఎన్‌బీఎఫ్‌సీ రుణ ఆఫర్‌లో ఏది మెరుగైనదో తెల్సుకోవచ్చు. కేఎఫ్ఎస్ అందించకపోయినా, ఒకవేళ కేఎఫ్ఎస్‌లో వైరుధ్యాలు ఉన్నా వాటిని రుణదాత దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఫిర్యాదును 30 రోజుల్లో పరిష్కరించకపోతే, పరిష్కారం సహేతుకంగా లేకపోతే ఆర్‌బీఐ బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించొచ్చు. ఒకవేళ డిజిటల్ రుణం అయితే దానికి కూలింగ్ ఆఫ్ పీరియడ్ అని ఉంటుంది. ఆ కాలంలో రుణ గ్రహీత తనకు మంజూరైన రుణాన్ని వెనక్కి తిప్పికొట్టొచ్చు. దీనికి ఎలాంటి పెనాల్టీలు పడవని గార్గ్ వివరించారు.



ఇవి తెలుసుకున్న తర్వాతే..

■ చెల్లింపుల సామర్థ్యం: ఎంత రుణం కావాలన్న స్పష్టత ఒక్కటీ ఉంటే సరిపోదు. తీసుకునే ఆ రుణానికి నెలవారీ ఎంత మేర చెల్లించగలరు? అన్నది చాలా కీలకమైన అంశం అవుతుంది. దీని ఆధారంగానే కాల వ్యవధిని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. తక్కువ కాలవ్యవధిని ఎంపిక చేసుకుంటే ఈఎంఐ ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలం ఎంపిక చేసుకుంటే ఈఎంఐ తగ్గుతుంది. దీనివల్ల చెల్లించాల్సిన వడ్డీ మొత్తం కూడా పెరుగుతుంది. బ్యాంకుల మధ్య వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజు తదితర చార్జీలను పోల్చుకున్న తర్వాతే ఏ బ్యాంక్ నుంచి తీసుకోవాలన్నది నిర్ణయించుకోవాలి. ఎందుకంటే 0.5% వ్యత్యాసమున్నా 4-5 ఏళ్ల చెల్లింపుల్లో చెప్పుకోతగ్గంత తేడా వస్తుంది. తమ ఆదాయంలో అన్ని రుణాలకు చేసే చెల్లింపులు 40% మించకుండా చూసుకోవాలి.

■ ముందస్తు చెల్లింపులు: రుణాన్ని నిర్ణీత కాలానికి ముందే లేదంటే నెలవారీ వీలున్నప్పుడల్లా అదనపు చెల్లింపులు చేసుకుంటూ వెళితే త్వరగా తీరిపోతుంది. దీనివల్ల వడ్డీ రూపంలో చెప్పుకోతగ్గంత ఆదా చేసుకోవచ్చు. కాకపోతే చాలా సంస్థలు ముందస్తు రుణ చెల్లింపులపై 2-4 శాతం చార్జీ విధిస్తుంటాయి. ఈ తరహా చార్జీ అమలు చేయని సంస్థ నుంచి తీసుకోవడం అనుకూలం.



■ ఆదాయంలో అప్పుల రేషియో: బ్యాంక్‌లు రుణం ఇచ్చే ముందు రుణ గ్రహీత క్రెడిట్ స్కోరు, ఆదాయంలో అప్పుల రేషియోని చూస్తాయి. ఆదాయంలో అప్పులకు చేసే చెల్లింపులు 43 శాతం మించి ఉంటే అప్పుడు చెల్లింపుల్లో రిస్క్ ఉన్నట్టు అవి భావించొచ్చు. దాంతో రుణ దరఖాస్తు తిరస్కరణ లేదంటే అధిక వడ్డీ రేటును విధించొచ్చు.

■ క్రెడిట్ స్కోర్: 750 అంతకంటే ఎక్కువ స్కోరు ఉంటే దాన్ని ఉత్తమమైనదిగా పరిగణిస్తాయి బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు. అంతేకాదు రుణం సులభంగా, వేగంగా లభిస్తుంది. డిమాండ్ చేసి వడ్డీ రేటులో కొంత తగ్గింపు ప్రయోజనాన్ని సైతం పొందొచ్చు.

కేఎఫ్ఎస్ అంటే..?

2023 నవంబర్ 15న ఆర్‌బీఐ కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన 'ఈకామ్', 'ఇన్‌స్టా ఈఎంఐ కార్డ్' రుణ ఉత్పత్తులను తక్షణం నిలిపివేయాలని కోరింది. కీ ఫ్యాక్ట్ స్టేట్‌మెంట్ (కేఎఫ్ఎస్)ను రుణ గ్రహీతలకు బజాజ్ ఫైనాన్స్ అందించకపోవడంతో ఆర్‌బీఐ ఈ చర్యలకు దిగింది. కేఎఫ్ఎస్ అన్నది ఒక డాక్యుమెంట్ (పత్రం). ఇందులో రుణానికి సంబంధించి కీలక సమాచారం అంతా ఉంటుంది. నిజానికి రుణ ఒప్పందంలో (లోన్ అగ్రిమెంట్) అన్ని వివరాలు ఉన్నప్పటికీ, అందులోని పదజాలం అర్థం చేసుకోవడం అందరికీ సులభం కాదు. కీలక వివరాలన్నింటినీ సులభంగా అర్థమయ్యేలా కేఎఫ్ఎస్ చెబుతుంది. అందుకే దీన్ని కీలక సమాచార పత్రంగా చెబుతారు. రుణంపై వడ్డీ రేటు ఎంత, షరతులు, ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటేషన్ చార్జీలు, నిర్ణీత కాలం కంటే ముందే సంబంధింత రుణాన్ని తీర్చివేస్తే విధించే చార్జీలు, రుణ వాయిదా చెల్లింపుల్లో ఆలస్యం అయితే పడే పెనాల్టీ చార్జీలు.. ఇలా రుణానికి సంబంధించి సమగ్ర వివరాలు అందులో వెల్లడించడం బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల బాధ్యత. సమస్యల పరిష్కార యంత్రాంగాన్ని కూడా అందులో తెలియజేయాలి. కేఎఫ్ఎస్ పారదర్శకతను తీసుకొస్తుంది. కీలక వివరాలన్నీ ఉండడంతో, రుణ గ్రహీత అన్నీ తెలుసుకుని సరైన నిర్ణయం తీసుకునేందుకు వీలు కలుగుతుంది. అందుకే దీన్ని రుణదాతలు అందరికీ అందించాలంటూ ఆర్‌బీఐ ఆదేశాలు తీసుకొచ్చింది. ''కేఎఫ్ఎస్ అంటే రుణానికి సంబంధించి అస్థిపంజరం వంటిది. రుణం తీసుకునే వ్యక్తి అన్ని కీళ్లను తెలుసుకోవాలి, వంపులు, కదలికలను తెలుసుకోవాలి''అని సింఘానియా అండ్ కో పార్ట్‌నర్ రాజీవ్ శర్మ వివరించారు. డిజిటల్ రుణాలకు సంబంధించి కేఎఫ్ఎస్ మరింత కీలకం. ఎందుకంటే రుణ ప్రక్రియలో ఒకటికి మించిన పార్టీలు భాగస్వాములై ఉంటాయి.

ఏమి చూడాలి..?

రుణ కాల వ్యవధి, రుణానికి సంబంధించి నెలవారీ చెల్లించాల్సిన మొత్తం (ఈఎంఐ) గురించి కేఎఫ్ఎస్‌లో స్పష్టంగా ఉంటుంది. రుణానికి అనుబంధంగా ఇన్సూరెన్స్ ప్లాన్ తీసుకోవాలని బ్యాంక్ లేదా ఎన్‌బీఎఫ్‌సీ కోరుతోందా? అన్నది కేఎఫ్ఎస్‌లో పరిశీలించుకోవాలని బ్యాంక్ బజార్ సీఈవో ఆదిల్ శెట్టి సూచించారు. ముఖ్యంగా రుణానికి సంబంధించి చెబుతున్న వడ్డీ రేటు వార్షికమేనా? అన్నది చూడాలి. రుణం చెల్లించకపోతే ఎదురయ్యే పరిణామాలు గురించి, అన్ని రకాల చార్జీల గురించి తెలుసుకోవాలి. రుణ గ్రహీత కోరితే బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు కేఎఫ్ఎస్ కాపీ, రుణ డాక్యుమెంట్లను ఈమెయిల్‌కు పంపిస్తాయని పరిజిత్ గార్గ్ చెబుతున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా రుణం తీసుకుంటున్నట్టు అయితే, రుణ వివరాల పేజీ నుంచే దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని శర్మ సూచించారు. నెట్‌బ్యాంకింగ్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆదిల్ శెట్టి తెలిపారు.

పారదర్శకత కోసం..

''చారిత్రకంగా చూస్తే రుణ వ్యయాల విషయంలో పారదర్శకత ఉండేది కాదు. వడ్డీ రేటునే ప్రముఖంగా ప్రకటనల్లో పేర్కొనడం కనిపించేది. తక్కువ వడ్డీ రేటుకు వస్తుందని రుణం తీసుకున్న తర్వాతే.. వివిధ రకాల ఫీజుల భారం తెలిసొచ్చేది. పారదర్శకత లేకపోవడం వల్ల వారు వివిధ రుణ ఉత్పత్తులను పోల్చుకుని, వాస్తవ రుణ వ్యయాల గురించి అర్థం చేసుకోలేకపోయేవారు'' అని మై మనీమంత్ర ఎండీ రాజ్ ఖోస్లా పేర్కొన్నారు. అన్ని రకాల చార్జీల గురించి కేఎఫ్ఎస్‌లో పేర్కొనడం పారదర్శకత, వినియోగదారు అనుకూల రుణ వాతావరణానికి దారితీస్తుందన్నారు. ''ఇప్పటికైతే రుణాలపై వడ్డీ రేటు, ఇతర ఫీజులు, చార్జీలు, ప్రాసెసింగ్ ఫీజులు, డాక్యుమెంటేషన్ చార్జీలు తదితరమైనవి ఉండేవి. కేఎఫ్ఎస్‌ను అన్ని రకాల రిటైల్, ఎంఎస్ఎంఈ రుణాలకు విస్తరించాం. రుణాల పంపిణీలో పారదర్శకత పెంపు, కస్టమర్లు తగిన నిర్ణయం తీసుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది''అని ఆర్‌బీఐ ఎంపీసీ సమీక్ష అనంతరం ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ చెప్పారు.

వడ్డీ రేటు వేరు, ఏపీఆర్ వేరు

ఈ రెండింటి మధ్య ఉన్న బేధాన్ని రుణ గ్రహీతలు అర్థం చేసుకోవాలి. యాన్యువల్ పర్సంటేజ్ రేట్ (ఏపీఆర్) అంటే అన్ని చార్జీలు కలిపినది. ఉదాహరణకు రూ.లక్ష రుణాన్ని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) నుంచి 36 నెలల కాలానికి 18 శాతం రేటుపై తీసుకున్నారని అనుకుందాం. అంటే నెలవారీ ఈఎంఐ రూ.1,500 అనుకుంటాం. కానీ కాదు. ఈ రుణం ఏపీఆర్ 20.16 శాతం అవుతుంది. అంటే చెల్లించాల్సిన ఈఎంఐ రూ.1,680 అవుతుంది. ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్, ఆరంభంలో విధించే పలు చార్జీలు అన్నీ కలసి ఈ స్థాయికి చేరింది. రుణంపై నికర వడ్డీ రేటుకు అన్ని రకాల చార్జీలు కలిపి ఏపీఆర్ ఎంత అన్నది కేఎఫ్ఎస్‌లో పేర్కొనాలన్నది ఆర్‌బీఐ ఆదేశం. అయితే, రుణ వాయిదా ఆలస్యంగా చెల్లిస్తే విధించే ఆలస్యపు రుసుము, కంటింజెంట్ చార్జీలు ఇందులో భాగంగా ఉండవని బ్యాంక్ బజార్ ఆదిల్ శెట్టి తెలిపారు. ఈఎంఐ బౌన్స్ చార్జీలు, రుణాన్ని ముందస్తుగా చెల్లించేట్టు అయితే విధించే చార్జీలు కూడా ఏపీఆర్‌లో కలసి ఉండవు.

మెరుగైన అవగాహన

''కస్టమర్లలో అవగాహన పెంచేందుకు ఇదొక అవకాశం. రుణానికి సంబంధించి అన్ని ముఖ్యమైన వివరాలను తెలియజేయడం వల్ల రుణగ్రహీత అనుభవం మెరుగ్గా ఉంటుంది. ఎంఎస్ఎంఈ రుణ గ్రహీతలు మెరుగైన నిర్ణయం తీసుకునేందుకు వీలుంటుంది' 'అని గోద్రేజ్ క్యాపిటల్ ఎండీ, సీఈవో మనీష్ షా తెలిపారు. వ్యక్తిగత రుణాలు, సూక్ష్మ రుణాలు, డిజిటల్ రుణాలకే లోగడ కేఎఫ్ఎస్ తప్పనిసరి. ఇకపై అన్ని రిటైల్ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలకు ఇది ఇవ్వాల్సి ఉంటుంది. ''రుణాలపై అసలు వ్యయాలు ఎంత మేర ఉన్నాయనేది రుణ గ్రహీతలకు దీనివల్ల తెలుస్తుంది. చెప్పకుండా విధించే చార్జీలకు కళ్లెం వేస్తుంది. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయం రుణ గ్రహీతల్లో రుణ ఎకోసిస్టమ్ పట్ల విశ్వాసాన్ని పెంచుతుంది.''అని ఫైనాన్సింగ్ ప్లాట్‌ఫామ్ 'వెలాసిటీ' వ్యవస్థాపకుడు, సీఈవో అభిరూప్ మేధేకర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా కేఎఫ్ఎస్ రిటైల్ రుణ గ్రహీతలకు మేలు చేస్తుంది. కార్పొరేట్ సంస్థలకు కేఎఫ్ఎస్‌తో ప్రత్యేకంగా అవసరం ఉండదు. ఎందుకంటే ఆయా సంస్థల వద్ద ఆర్థిక, న్యాయ నిపుణులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. కనుక బ్యాంకుల ఒప్పంద పత్రాలను అవి సమగ్రంగా సమీక్షించుకోగలవు. కానీ, చిన్న సంస్థలు, వ్యక్తులకు ఇది కష్టమైన పనే అవుతుంది. వ్యక్తులు అయితే బ్యాంక్ మార్కెటింగ్ సిబ్బంది చెప్పిందే నమ్మాల్సిన పరిస్థితి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే కేఎఫ్ఎస్‌ను వ్యక్తులు, ఎంఎస్ఎంఈ రుణాలకు ఆర్‌బీఐ తప్పనిసరి చేసింది.



యాక్సిస్ క్రిసిల్ డెట్ ఇండెక్స్ ఫండ్

యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ కొత్తగా యాక్సిస్ క్రిసిల్ ఐబీఎక్స్ ఎస్‌డీఎల్ జూన్ 2034 డెట్ ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఇందులో కనీసం రూ. 5,000 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. మార్చి 12తో ఈ ఎన్ఎఫ్‌వో ముగుస్తుంది. ఈ ఆఫర్ ద్వారా సమీకరించిన నిధులను నిర్దేశిత ఇండెక్స్ సెక్యూరిటీల్లో మాత్రమే ఇన్వెస్ట్ చేస్తారు. ప్రస్తుత ఈల్డ్ కర్వ్ .. మధ్య, దీర్ఘకాలిక పెట్టుబడులపై మెరుగైన రాబడులు అందుకునేందుకు అనువుగా ఉందని సంస్థ తెలిపింది. ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ పోర్ట్‌ఫోలియోను పటిష్టపర్చుకోవాలని భావిస్తున్న ఇన్వెస్టర్లకు ఇది అనుకూలమైన ఫండ్ కాగలదని తెలిపింది.



కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

11-3-2024	
విశాఖ	475-00
చిత్తూరు	503-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	433-00
విజయవాడ	433-00
రిటైల్ ధర (డజను)	72.00
10-3-2024 ఫామ్ ధర...	
హైదరాబాద్	410-00
వరంగల్	412-00
రిటైల్ ధర	4.70

హీరో మోటోకార్ప్ | మోతీలాల్ ఓస్వాల్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 4,650 **టార్గెట్:** రూ. 5,560

ఎందుకంటే: ద్విచక్ర వాహన దిగ్గజం హీరో మోటోకార్ప్ ఈ ఆర్థిక సంవత్సరం(2023-24) మూడో త్రైమాసికం(క్యూ3)లో అంచనాలకు అనుగుణమైన నిర్వహణ పనితీరును ప్రదర్శించింది. వచ్చే ఏడాది(2024-25) ద్విచక్ర వాహన పరిశ్రమ రెండంకెల వృద్ధిని అందుకోగలదని కంపెనీ అంచనా వేస్తోంది. కొత్త మోడళ్లను ప్రవేశపెట్టడం ద్వారా పరిశ్రమను మించిన పురోగతిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వెరసి ఇప్పటినుంచీ మార్జిన్లలో మెరుగుదల(అప్‌ట్రెండ్)ను ఆశిస్తోంది. ఇందుకు ముడివ్యయాలు తగ్గడం, విభిన్న మోడళ్ల విడుదల దోహదం చేయగలదని విశ్వసిస్తోంది. మొత్తంగా ద్విచక్ర వాహన పరిశ్రమ ఆదాయాల్లో రెండంకెల వృద్ధి నమోదుకాగలదని భావిస్తోంది. కంపెనీపరంగా ఆధునిక మోడళ్ల వాహనాల విడుదల ద్వారా పరిశ్రమను మించిన అమ్మకాలను నమోదు చేయాలని ఆశిస్తోంది. దీంతో మార్కెట్ వాటాను పెంచుకోవాలనే ప్రణాళికల్లో ఉంది. వచ్చే ఏడాదిలోనూ 125 సీసీ, ఆపై సామర్థ్యంగల ద్విచక్ర వాహనాలకు డిమాండ్ నెలకొంటుందని అంచనాతో అడుగులు వేస్తోంది. ఈ ఏడాది క్యూ3(అక్టోబర్-డిసెంబర్)లో సంప్రదాయ ఇంటర్నల్ కంబాస్టన్ ఇంజిన్(ఐసీఈ) విభాగం మార్జిన్లు 16 శాతంగా నమోదయ్యాయి. క్యూ3 మార్జిన్లపై ఎలక్ట్రిక్ వాహన(ఈవీ) అమ్మకాలు 2 శాతంమేర ప్రభావం చూపాయి. ఇందుకు పండుగల సీజన్ సహకరించింది. పూర్తి ఏడాదికి 1-1.5% ప్రభావం ఉండవచ్చు. ముడివ్యయాలు నిలకడను చూపితే ఇకపై మార్జిన్లు బలపడతాయని కంపెనీ యాజమాన్యం భావిస్తోంది.



డేటామాటిక్స్ గ్లోబల్ | చాయిస్ బ్రోకింగ్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 576 **టార్గెట్:** రూ. 760

ఎందుకంటే: ఈ ఆర్థిక సంవత్సరం(2023-24) మూడో త్రైమాసికం(క్యూ3)లో డేటామాటిక్స్ గ్లోబల్ సర్వీసెస్ ఆదాయం మందగించింది. అంచనాలకంటే స్వల్పంగా తగ్గి రూ. 369 కోట్లకు పరిమితమైంది. వార్షికంగా 1 శాతం, త్రైమాసికవారీగా 2 శాతం క్షీణించింది. ప్రధానంగా పశ్చిమ మార్కెట్ల నుంచి భారీ ఐటీ కాంట్రాక్టులపై నిర్ణయాలపట్ల కాలయాపన జరగడం ప్రభావం చూపింది. అయితే వివిధ విభాగాల నుంచి ఆదాయం సమకూరడం సానుకూల అంశంకాగా.. డిజిటల్ కార్యకలాపాల విభాగం వార్షికంగా దాదాపు 5 శాతం పురోగతిని అందుకుంది. క్యూ3(అక్టోబర్-డిసెంబర్)లో పన్నుకుముందు లాభం వార్షికంగా 13 శాతం క్షీణించి రూ. 44 కోట్లకు పరిమితమైంది. దీంతో కన్సాలిడేటెడ్ నికర లాభం 10 శాతం తక్కువగా రూ. 41 కోట్లకు చేరింది. ఈ కాలంలో 12 మంది కొత్త క్లయింట్లను జత చేసుకుంది. 24.5 కోట్ల డాలర్ల విలువైన పైప్‌లైన్(కాంట్రాక్టులు) ప్రకటించింది. అనిశ్చిత వాతావారణం, ఐచ్చిక వ్యయాలు నీరసించడం ప్రతికూల అంశాలు కాగా.. ఏఐ ఫస్ట్, ఆర్గనైజేషనల్ పునర్వ్యవస్థీకరణలను వృద్ధి చోదకాలుగా కంపెనీ గుర్తించి ప్రాధాన్యతను ఇస్తోంది. వెరసి ఈ ఏడాది ఆదాయంలో 4.5-5 శాతం వృద్ధిని ఆశిస్తోంది. చక్రీయ పరిస్థితులరీత్యా క్యూ4(జనవరి-మార్చి)లో పటిష్ట పనితీరును అంచనా వేస్తోంది. 11-12 శాతం పురోగతిని అందుకోనుంది. రానున్న మూడేళ్ల కాలం (2023-26)లో వార్షికంగా ఆదాయంలో 14.4 శాతం, నిర్వహన లాభంలో 19.5 శాతం, నికర లాభాల్లో 19.2 శాతం వృద్ధిని అందుకోగలదని అంచనా వేస్తున్నాం.



గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు, సూచనలు, వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

అత్యవసర నిధికి మార్గం ఏది?

Q & A



ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్


నేను ఆదాయపన్ను 30 శాతం శ్లాబు పరిధిలోకి వస్తాను. దీంతో అత్యవసర నిధిని ఎక్కడ ఇన్వెస్ట్ చేసుకోవాలి?

– శివ్ గణేశన్

మీ అత్యవసర నిధిలో కొంత భాగాన్ని డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. రాబడులకు మార్గం అవుతుంది. అత్యవసర నిధి ఎప్పుడూ మూడు భాగాలుగా వర్గీకరించుకుని ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మొదటి భాగాన్ని నగదు రూపంలోనే ఉంచుకోవాలి. రెండో భాగాన్ని బ్యాంకు ఖాతా లేదంటే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో ఇన్వెస్ట్ చేసుకోవాలి. మూడో భాగాన్ని లిక్విడ్ ఫండ్ లేదా అల్ట్రా షార్ట్ డ్యురేషన్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేసుకోవాలి. దీనివల్ల రాబడులు సానుకూలంగా ఉంటాయి. డెట్ ఫండ్స్‌లో పెట్టుబడులను వెనక్కి తీసుకున్నప్పుడే రాబడులపై పన్ను వర్తిస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ అయితే ఏటేటా వడ్డీ ఆదాయం పన్ను చెల్లింపుదారు ఆదాయానికి కలుస్తుంది. వారి శ్లాబు రేటు ప్రకారం పన్ను ఆధారపడి ఉంటుంది. అధిక పన్ను శ్లాబు పరిధిలోకి వచ్చే వారు ఫిక్స్‌డ్ డిపాజిట్ నుంచి వచ్చే వడ్డీ ఆదాయంపైనా 30 శాతం పన్ను చెల్లించాల్సి వస్తుంది. అలాగే, మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులను విక్రయించినప్పుడు కూడా నమోదయ్యే లాభంపై ఇంతే మేర పన్ను చెల్లించాల్సి వస్తుంది. అయితే, ఎఫ్‌డీలతో పోలిస్తే డెట్ ఫండ్స్ కాస్త మెరుగైన రాబడులను ఇస్తాయి. కానీ, డెట్ ఫండ్స్‌లో రాబడులకు హామీ ఉండదు. ఫిక్స్‌డ్ డిపాజిట్స్ మాదిరి పెట్టుబడులకు రక్షణ హామీ కూడా ఉండదు. అయినా కానీ, లిక్విడ్ ఫండ్స్, అల్ట్రా షార్ట్ డ్యురేషన్ ఫండ్స్ తక్కువ రిస్క్ విభాగంలోకి వస్తాయి. నాణ్యమైన డెట్ పేపర్లలో ఇన్వెస్ట్ చేసిన పథకాన్నే ఎంపిక చేసుకోవాలి. లేదంటే రిస్క్ తీసుకున్నట్టు అవుతుంది.

ఆకర్షణీయంగా లార్జ్ క్యాప్స్

పీజీఐఎం ఇండియా ఎంఎఫ్ సీఐవో వినయ్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: లార్జ్ క్యాప్ స్టాక్స్ సముచిత వేల్యుయేషన్లలోనే ట్రేడవుతున్నందున అవి ఆకర్షణీయంగా ఉన్నాయని పీజీఐఎం ఇండియా మ్యుచువల్ ఫండ్ సీఐవో వినయ్ పహాడియా తెలిపారు. స్మాల్, మీడియం క్యాప్ షేర్లు ప్రీమియం వేల్యుయేషన్లతో ట్రేడవుతున్నప్పటికీ ప్రస్తుతం మార్కెట్ రెండంచెలుగా ఉందని చెప్పారు. నాణ్యమైన, అధిక వృద్ధికి ఆస్కారం గల కొన్ని సంస్థలు సముచితమైన, ఆకర్షణీయమైన వేల్యుయేషన్స్‌లో ఉన్నాయని.. అదే సమయంలో తక్కువ వృద్ధి రేటు గల మరికొన్ని కంపెనీలు అధిక వేల్యుయేషన్లలో ట్రేడవుతున్నాయని వినయ్ చెప్పారు. నాణ్యంగా లేని మిడ్, స్మాల్ కంపెనీలకు దూరంగా ఉండాలని సూచించారు. మధ్యకాలికం నుంచి దీర్ఘకాలిక కోణంలో మెరుగైన, అధిక వృద్ధి రేటు గల కంపెనీల షేరు ధర, ఆయా సంస్థల ఆదాయాల వృద్ధికి అనుగుణంగా మంచి పనితీరే కనపర్చాయని చెప్పారు. అయితే, ఏడాది నుంచి 3 ఏళ్ల వ్యవధిలో మాత్రం అవి అంతగా రాణించలేదన్నారు. ఈ నేపథ్యంలో మూడు నుంచి అయిదేళ్ల వ్యవధి కోసం సముచిత వేల్యుయేషన్లలో లభిస్తున్న కంపెనీల్లో లార్జ్, మిడ్ క్యాప్ ఫండ్స్ ద్వారా పెట్టుబడులు పెడితే పోర్ట్‌ఫోలియో డైవర్సిఫికేషన్ ప్రయోజనాలు పొందేందుకు ఆస్కారం ఉంటుందని చెప్పారు.

ఫైనాన్షియల్స్, హెల్త్‌కేర్..

రంగాలవారీగా చూస్తే ప్రస్తుతం ఫైనాన్షియల్స్, హెల్త్‌కేర్, వినియోగదారుల విచక్షణ మేరకు కొనుగోలు చేసే ఉత్పత్తుల సంస్థలు మొదలైన వాటిల్లో పెట్టుబడులకు అవకాశాలు కనిపిస్తున్నాయని వినయ్ చెప్పారు. యుటిలిటీలు, ఎనర్జీ, మెటీరియల్స్ వంటి రంగాల్లో అవకాశాలు తక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆదాయం .. వృద్ధి అవకాశాలు తక్కువగా ఉన్నవి, ఆయా రంగాల్లో అకస్మాత్తుగా చోటు చేసుకునే మార్పుల ప్రభావాలకు లోనయ్యేవి, భారీగా రుణ భారం ఉన్నవి, గవర్నెన్స్ ట్రాక్ రికార్డు సరిగ్గా లేనివి మొదలైన స్టాక్స్‌కి దూరంగా ఉండటం మంచిదని వినయ్ సూచించారు. మధ్యకాలికంగా చూస్తే ద్రవ్యోల్బణం అధిక స్థాయిలోనే ఉండొచ్చని వినయ్ చెప్పారు. సమీప భవిష్యత్తులో ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తే సంపద వృద్ధి కోసం ఈక్విటీలు, నాణ్యమైన కంపెనీల్లో పెట్టుబడులు ఉపయోగకరంగా ఉండగలవని పేర్కొన్నారు.

బిచ్చగాడు!

అతనో నటుడు.. చిన్నచిన్న వేషాలు వేస్తుంటే వచ్చే డబ్బుతో ఇల్లు గడవట్లేదు. ఎలాగా అని ఆలో చించి ఓ కొత్త వేషం వేశాడు. అది సినిమాల్లోనో, సీరి యళ్లలోనో కాదు.. బయట జనం మధ్యలో నటించడం మొదలుపెట్టాడు. ఈ వేషం సూపర్ సక్సెస్ అయింది. నెలకు ఎనిమిది లక్షల రూపాయలకుపైనే సంపాదించి పెట్టేస్తోంది. అది కూడా ఆదాయ పన్ను వంటివేమీ కట్టాల్సిన అవసరం లేని సంపాదన. మరి ఆ వేషమేంటో తెలుసా..? 'బిచ్చగాడు'. చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌కు చెందిన లు జింగాంగ్ కథ ఇది. అతను సుమారు పన్నెండేళ్ల కింద ఓ రోజు 'నటన' మొదలుపెట్టాడు. అక్కడ ఎప్పుడూ కిటకిటలాడుతూ ఉండే పర్యాటక ప్రదేశం 'కిన్మింగ్ షాంగే గార్డెన్'ను ఎంచుకున్నాడు. ముఖానికి కాస్త మసి, చిరుగులు- అతుకులతో ఉన్న బట్టలు వేసుకుని.. ఓ చేతి లో కర్ర, మరో చేతిలో చిప్ప పట్టుకుని.. చూడగానే జాలి కలి గేలా అమాయ కపు మొహం వేసుకుని అడుక్కోవడం మొదలుపెట్టాడు. మనోడి నటనా కౌశలానికి



పర్యాట కులు పడిపోయి దండిగానే డబ్బులు వేయడం మొదలుపెట్టారు. అలా నెలకు రూ.8లక్షలకుపైనే సంపాది స్తున్నాడట. జింగాంగ్ అడుక్కోవడం మొద లుపెట్టిన కొత్తలో అతడి కుటుంబ సభ్యులు ఛీకొట్టి వదిలేసి పోయారట. కానీ బాగా డబ్బులు వెనకేశాక.. మళ్లీ అంతా తిరిగొచ్చేశారట. అంతా 'నటన'!?

ఒకేసారి 1,008 విగ్రహాల ప్రతిష్ఠాపన

- జహీరాబాద్ నాగదేవత ఆలయంలో నేటి నుంచి 13 వరకు మహోత్సవాలు
- ఇదో రికార్డని చెబుతున్న ఆలయ కమిటీ సభ్యులు

జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని నాగదేవత ఆలయంలో 1,008 నాగదేవత విగ్రహాల ప్రతిష్ఠాపనకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు జరిగే నాగదేవత నూతన ఆలయ మహోత్సవాల్లో భాగంగా వీటిని ప్రతిష్ఠించనున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అష్టోత్తర సహస్ర నాగదేవత, మానసాదేవి సమేత మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి, శివనాగసర్ప విగ్రహాల ప్రతిష్ఠ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇన్ని విగ్రహాలను ఒకే సారి ప్రతిష్ఠించడం ఒక రికార్డు అని, ఈ విషయం గిన్నిస్ బుక్ రికార్డులోకి ఎక్కే అవకాశముందని చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. రోజుకు మూడు గ్రూపులుగా.. ఒక్కో గ్రూపులో 112 మంది దంపతులు హోమంలో పాల్గొంటారని, అనంతరం నాగదేవత పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు ఈ పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



ఆలయంలో ప్రతిష్ఠించేందుకు సిద్ధంగా ఉంచిన 1,008 నాగదేవత విగ్రహాలు

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.